ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
శనివారం 27.04.2024 | సంపుటి : 10 సంచిక : 288 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

## భాజపా గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది



### సెమీఫైనల్లో బీఆర్ఎస్‌ను ఓడించాం.. ఫైనల్‌లో బీజేపీని ఓడిస్తాం

**అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోంది**

**సంగారెడ్డి కాంగ్రెస్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి):ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ కోసం యువత పోరాటం చేస్తే కేసీఆర్ పదేళ్లతో పాటు పేదల ఉద్యోగాల గురించి పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ సంగారెడ్డి జిల్లాలోని కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ బీజేపీ, బీఆర్ఎస్‌పై విమర్శలు కురిపించారుగత ప్రభుత్వంలో పేదలకు రెండుపడక గదుల ఇళ్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ యువత రాష్ట్రం కోసం పోరాటం చేస్తే పేదల ఉద్యోగాల గురించి కేసీఆర్ పదేళ్ల పాటు పట్టించుకోలేదని మండిపడ్డారు. కుమారుడు, కుమార్తె, అల్లుడు, బంధువులకు మాత్రమే

మిగతా 2లో..



### పాలస్తీనాకు మద్దతుగా..

## వెల్లువెత్తిన ఉప్పెన

**పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్నాయి. గాజా పోరులో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పలు విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులు వారం రోజులుగా ఆందోళనలను కొనసాగిస్తున్నారు. తరగతి గదులను బహిష్కరించి పాలస్తీనాలకు అనుకూలంగా నిరసనలు చేపడుతున్నారు. దీంతో సామూహిక అరెస్టులు, తరగతుల బహిష్కరణతో వర్సిటీలు అట్టుడుకుతున్నాయి. గత వారం రోజుల్లో అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల నుంచి వందలాది మంది విద్యార్థులను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. గత వారం న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో 100 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేసిన తర్వాత నిరసనలు తీవ్రతరమయ్యాయి. దీంతో నిరసనకారులను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలిస్తున్నారు.**

వాషింగ్టన్, ఏప్రిల్ 26 (జనంసాక్షి): గురువారం జార్జియాలోని అట్లాంటాలో గల ఎమోరీ విశ్వవిద్యాలయంలో 20 మంది కమ్యూనిటీ సభ్యులతో సహా 28 మందిని అరెస్ట్ చేశారు. ఇండియానా వర్సిటీలో కనీసం 33 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు రాయిటర్స్ నివేదించింది. కొందరు నిరసనకారులు సిబ్బందిపై బాటిళ్లు విసరడం వంటి చర్యలకు దిగడంతో వారిని అదుపు చేసేందుకు అధికారులు పెప్పర్ బాల్స్‌ను ప్రయోగించాల్సి వచ్చింది. ఇక ఇండియానా వర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన టెంట్లను తొలగించేందుకు ఆందోళనకారులు నిరాకరించారు. టెంట్లు వేయొద్దని ఎన్ని సార్లు వార్నింగ్ ఇచ్చినా ఆ విద్యార్థులు పట్టించుకోలేదని, దాంతో వాళ్లను అరెస్టు చేయాల్సి వచ్చినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. మరోవైపు ఫ్రాన్స్, అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం,

మిగతా 9లో..

## కాంగ్రెస్,బీజేపీపార్టీలది ఓట్ల రాజకీయం

- మమ్మల్ని దెబ్బతీసేందుకు ఆ పార్టీల కుట్ర
- వారి మాయమాటలకు మోసపోవద్దు
- మహబూబ్‌నగర్ రోడ్‌షోలో కేసీఆర్



**మహబూబ్‌నగర్‌బ్యూరో(జనంసాక్షి):**రెండు జాతీయ పార్టీలు ఏకమై ప్రాం తీయ పార్టీ బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందని కేసీ ఆర్ మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ బీజేపోడు వస్తడు. కాంగ్రెసోడు వస్తడు. బీఆర్ఎస్‌కు బీజేపీ బీ-టీమ్ అంటడు. వాడువీనికి.. వీనికి వాడు అంటడు. కానీ, మొన్న భోనగిరిలో ఏం జరిగింది ? భోనగిరి మున్సిపాలిటీలో బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరు కలిసి బీఆర్ఎస్ మున్సిపల్‌ను తీసేసి ఇవాళ కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ వైస్ చైర్మన్ ఇది

మిగతా 9లో..



### ఇక ఏడాదికి రెండుసార్లు పరీక్షల నిర్వహణ

సీబీఎస్ఈ కీలక నిర్ణయం 2లో



### వినియోగదారుల గోప్యత,భద్రతే ముఖ్యం

**అది వీడాలంటే భారత్‌ను వదిలి వెళతాం • వాట్సప్ హెచ్చరిక**

దిల్లీ(జనంసాక్షి): కొత్త ఐటీ నిబంధనలు-2021లోని 4(2) సెక్షన్ చట్టబద్ధతను సవాలు చేస్తూ వాట్సప్, మెటా సంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా

మిగతా 9లో..

WhatsApp

### రాజీనామా లేఖతో వచ్చా..

**రేవంత్.. నువ్వూ కూడా చిత్తశుద్ధి నిరూపించుకో..**

**అమరులవీరుల స్తూపంవద్ద హరీశ్ సవాల్**

హైదరాబాద్(జనంసాక్షి): హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. తన రాజీనామా పత్రాన్ని గన్‌పార్క్‌లోని అమర వీరుల స్తూపం వద్ద మేధావులకు ఇచ్చి మాట్లాడారు.బాండు పేపర్లు, సోనియా గాంధీ పేరిట లేఖ ఇచ్చి

మిగతా 2లో..






## ఆగస్టు 15న రాజీనామాకు సిద్ధంగా ఉండు

**సిద్ధిపేటకు శనివదిలిపోతుంది • హరీశ్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం**
**మోసం చేయాలనుకుంటే..అమరవీరుల స్థూపం యాదికొస్తది • మండిపడ్డ రేవంత్**

హైదరాబాద్(జనంసాక్షి): మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ

మిగతా 2లో..

### లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

**రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం**

**హరీశ్ సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి):పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా

మిగతా 2లో..





### రెండో విడత పోలింగ్ ప్రశాంతం

**త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం**

**మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు**

**ఓటేసిన ప్రముఖులు**

**ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి**

**దిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల సమరంలో రెండో విడత పోలింగ్ ముగిసింది. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది.రెండో విడత ఎన్నికల్లో భాగంగా దేశంలోని 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాల్లో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఛత్తీస్‌గఢ్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో 3 గంటలకే పోలింగ్ ముగించారు. సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు

మిగతా 2లో..

## వేదికలపై మోదీ ఈసారి ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు

ఆయన ఆందోళనలో ఉన్నారు • ఓటమి భయం పెరుగుతోంది

మొత్తం దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు

కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం


కర్నాటక ఎన్నికల ప్రచారంలో పార్టీ అగ్రతనేత రాహుల్ గాంధీ

**బిజాపూర్(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను

మిగతా 2లో..








### మొత్తం వివిప్యాట్ల లెక్కింపు అసాధ్యం

**పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ కష్టం**

**ఈవీఎంలను గుడ్డిగా వ్యతిరేకించరాదు**

**అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి**

**ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి**

**సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు**

**తీర్పు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం: మోడీ**


**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు

మిగతా 2లో..

## భానుడి భగభగలు

**తెలంగాణలో మండుటెండలు • మూడురోజులపాటు వడగాలులు**

**అవసరమైతే తప్ప బయటకు రావొద్దు • వాతావరణశాఖ హెచ్చరిక**



హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో 3 రోజుల పాటు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. పొడి వాతావరణం కారణంగా గత కొన్ని రోజుల కంటే రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ

మిగతా 2లో..

### ఫోన్ ట్యాపింగ్ నిందితులకు నో బెయిల్

**పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు**

**ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు పుకార్లే..**

**ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం**

**ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి**



2లో

### నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఏంచేస్తారు?

**ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఒక నిర్దిష్ట నియోజకవర్గంలో నోటాకు అత్యధికంగా ఓట్లు పోలైతే వాటిని రద్దు చేసి తాజాగా ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏప్రిల్ 26న సుప్రీంకోర్టు

మిగతా 2లో..



## రాజీనామా లేఖతో వచ్చా..

సీఎం మాట తప్పారన్నారు. బాండ్లకు కాలం చెల్లిందని.. ఇప్పుడు దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని తెలిపారు."నా ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరగడమే ముఖ్యం. ఆగస్టు 15 లోపు రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలి. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి గన్‌పార్కు వద్దకు వచ్చాను. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే ఆయన ఇక్కడికి రావాలి. మేధావుల చేతిలో నా రాజీనామా పత్రాన్ని పెడుతున్నా. ఆగస్టు 15 లోపు కాంగ్రెస్ ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, ఆరుగ్యారంటీలు అమలు చేస్తే నా రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు ఇవ్వండి. ఉప ఎన్నికలో కూడా పోటీ చేయను. ఒకవేళ వీటిని అమలు చేయలేకపోతే తన రాజీనామాను గవర్నర్‌కు ఇవ్వడానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా? అమరుల స్తూపం వద్దకు రావడానికి ఆయన ఎందుకు వెనుకాడుతున్నారు. ఆయన రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేస్తున్నట్లే. రాజకీయాల కంటే పేద ప్రయోజనాలే మాకు ముఖ్యం. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ రావాలి. రైతులకు రూ.15 వేల రైతుబంధు, రూ.2 లక్షల రుణమాఫీ, వరికి రూ.500 బోనస్, మహిళలకు రూ.2,500 అందించాలి. డిసెంబర్ 9న తొలి సంతకం ఆరు గ్యారంటీలు, రుణమాఫీపై పెడతామని చెప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఆగస్టు 15న రాజీనామాకు సిద్ధంగా ఉండు

చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు.అరికాళ్లలోకి జారినట్లుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నా. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.హరీశ్‌రావు మోసానికి మనుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారి ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## భార్య ధనంపై భర్తకు హక్కులేదు

**స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తి మాత్రమే: సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భర్తలకు తమ భార్యలు తీసుకువచ్చిన స్త్రీధనంపై నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆపద సమయాల్లో వాటిని ఉపయోగించినప్పటికీ, అది స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుందని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒక మహిళ పోగొట్టుకున్న బంగారానికి బదులుగా రూ.25 లక్షలు చెల్లించాలని ఒక వ్యక్తిని కోర్టు ఆదేశించింది. భర్తలు తమ భార్యలకు 'స్త్రీ ధన్'ని తిరిగి ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను ఎత్తి చూపింది. తన వివాహ సమయంలో తన కుటుంబం 89 సవర్ల బంగారం గిఫ్టుగా ఇచ్చిందని, తన తండ్రి రూ. 2 లక్షల చెక్కుని తన భర్త బహుమతిగా ఇచ్చారని మహిళ పేర్కొంది. అయితే, తన బంగారు ఆభరణాలన్నింటిని తన భర్త స్వాధీనం చేసుకుని, భద్రపరిచే నెపంతో అతని తల్లికి ఇచ్చాడని చెప్పింది. అయితే, తన భర్త, అత్తగారు వారి ఆర్థిక సమస్యలను తీర్చుకోవడానికి తన బంగారాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంది.2011లో కుటుంబ న్యాయస్థానం ఈ కేసును విచారించి మహిళ బంగారు ఆభరణాలను భర్త, అతని తల్లి దుర్వినియోగం చేశారని సదరు మహిళకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అయితే, మహిళ తన వాదనల్ని రుజువు చేయలేదని పేర్కొంటూ కేరళ హైకోర్టు ఈ నిర్ణయాన్ని పాక్షికంగా రద్దు చేసింది. స్త్రీధనం అనేది మహిళ ఆస్తిగా మిగిలిపోతుందని, దానిపై భర్తకు నియంత్రణ ఉండదనే సూత్రాన్ని సమర్థిస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వివాహానికి నమ్మకం, పరస్పర అవగాహన అవసరమని, మొదటి నుంచి స్త్రీ తన భర్తను విశ్వసించలేదని భావించడం అసంభవమని కోర్టు పేర్కొంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం విమర్శించింది. పెళ్లి ఫోటోలను చూస్తే సదరు మహిళ అత్తగారింటికి తగినంత నగలను తీసుకువచ్చినట్లు పేర్కొంది. కాలక్రమేణ జీవన వ్యయం పెరుగుదలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, 2009లో రూ. 8.90 లక్షల విలువైన 89 సవర్ల బంగారానికి బదులుగా మహిళకు రూ. 25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

## నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఏం చేస్తారు?

భారత ఎన్నికల కమిషన్ కు నోటీసు జారీ చేసింది. రచయిత, ప్రేరణాత్మక వక్త శివ్ ఖేరా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంటూ నిబంధనలను రూపొందించాలని కోరింది. నోటా "కల్పిత అభ్యర్థి"గా నిర్ధారించి, సముచితంగా ప్రచారాన్ని నిర్ధారించడానికి నిబంధనలను రూపొందించాలని పిల్ కోరింది. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ, సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడం, ఇతర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎటువంటి ఎన్నికలు లేకుండానే బీజేపీ అభ్యర్థి విజేతగా ప్రకటించిన సందర్భాన్ని ఉదహరించారు. సూరత్‌లో వేరే అభ్యర్థి లేనందున.. అందరూ ఒకే అభ్యర్థి కోసం ఎన్నికలకు వెళ్లవలసి వచ్చిందని పిటిషనర్ అన్నారు. ఒకే అభ్యర్థి ఉన్నప్పటికీ, ఓటరుకు నోటా ఆప్షన్ ఉంది కాబట్టి ఎన్నికలు జరగాలని పిటిషనర్ అన్నారు. "ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లో నోటా ఎంపిక అనేది మన ఎన్నికల వ్యవస్థలో ఓటరుకు ఉన్న తిరస్కరించే హక్కు ప్రస్తుత కాలంలో పౌరులు తిరస్కరించే హక్కుగా నోటాను పరిగణిస్తారు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మంచి అభ్యర్థులను నిలబెట్టేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడానికి నోటా ఆలోచన, ఉద్దేశమని పిటిషనర్ పేర్కొన్నారు. ఒక నియోజకవర్గంలో దాదాపు అన్ని అభ్యర్థుల క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్న సందర్భాలు చూస్తూనే ఉన్నాము.. అప్పుడు ఓటరు చేతిలో నోటా ఒక శక్తివంతమైన ఆయుధమని పిటిషన్ లో తెలిపారు. ఎన్నికల సంఘం నోటాను చెల్లుబాటయ్యే అభ్యర్థిగా పరిగణించడంలో విఫలమైందని.. ప్రజాస్వామ్య పాలనలో నోటా చాలా అవసరమని.. వాస్తవానికి నోటా చెల్లుబాటయ్యే ఎంపిక అని ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిల్‌పై నోటీసు జారీ చేస్తూ, "ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కూడా. దీనిపై ఎన్నికల సంఘం ఏమి చెబుతుందో చూద్దాం" అని పేర్కొంది.

## రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

ద్రమాలు ఆడారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వప్నగా అమరవీరుల స్తూపం దగ్గరికి వచ్చారని ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని పేర్కొన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వ్యాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడం అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# భాజపా గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది

కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్? ప్రభుత్వం రాగానే ఎల్బీ స్టేడియంలో 25 వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ, అమిత్?షా తలుచుకున్నారని సీఎం రేవంత్? వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేసి దేశాన్ని కార్పొరేట్ వ్యాపారుల చేతిలో పెట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం లో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉం డాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆ ర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం? ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

## భానుడి భగభగలు

కేంద్రం తెలిపింది.పగటి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడంతో ఉదయం 11 గంటల నుంచి 3గంటల వరకు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని వాతావరణశాఖ తెలిపింది. ఎల్లుండి (ఆదివారం) రాష్ట్రంలో అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గతేడాది కంటే ఈసారి ఎండలు మండిపోతున్నాయి.. బయటకు రావాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలలు వీస్తాయని చెప్పింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

## ఇక ఏడాదికి 'రెండు సార్లు' పరీక్షలు..

**- సీబీఎస్ఈ కీలక నిర్ణయం**

**దిల్లీ(జనంసాక్షి):** సీబీఎస్ఈటెన్త్, ఇంటర్ పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని సీబీఎస్ఈని కోరినట్లు తెలుస్తోంది.అయితే, ఈ పరీక్షల్లో సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలను నిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో వచ్చే నెలలోనే సంప్రదింపులు జరపనున్నారు. అండర్ గ్రాడ్యుయేషన్ అడ్మిషన్ల షెడ్యూల్‌పై ఎలాంటి ప్రభావం లేకుండా రెండోసారి బోర్డు పరీక్షలు నిర్వహించేలా అకడమిక్ క్యాలెండర్‌ను సిద్ధం చేసేందుకు విధివిధానాలు రూపొందించే పనిలో సీబీఎస్ఈ అధికారులు నిమగ్నమైనట్లు సమాచారం.కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నూతన విద్యా విధానానికి అనుగుణంగా సీబీఎస్ఈ పరీక్షల్లో మార్పులు చేయాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ ముసాయిదా కమిటీ సూచించింది. ఇస్రో మాజీ ఛైర్మన్ కె.కస్తూరిరంగన్ సారథ్యంలోని ఈ కమిటీ 11, 12వ తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానాన్ని కూడా ప్రతిపాదించింది. ఈ ఫ్రేమ్‌వర్క్‌ను గతేడాది ఆగస్టులో కేంద్ర విద్యామంత్రిత్వశాఖ విడుదల చేసింది.ఈ అంశంపై గతేడాది అక్టోబర్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరుకావడం విద్యార్థులకు తప్పనిసరేం కాదన్నారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశ పరీక్ష జేఈఈ మాదిరిగానే విద్యార్థులు ఏడాదికి రెండుసార్లు (10, 12వ తరగతి) పరీక్షలు రాసే అవకాశం ఉంటుందని, తద్వారా విద్యార్థులు తాము సాధించిన ఉత్తమ స్కోరును ఎంచుకోవచ్చన్నారు. కానీ, ఇది పూర్తిగా ఐచ్ఛికమే తప్ప తప్పనిసరేం కాదని స్పష్టంచేశారు. అయితే, బోర్డు పరీక్షలను సంస్కరించడం ఇదే తొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సీసీఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. 2017లో దీన్ని ఎత్తేసి, మళ్లీ పాత విధానాన్నే అమలుచేశారు. కొవిడ్ సమయంలోనూ 10, 12 తరగ`తుల వార్షిక పరీక్షలను ఏడాదికి రెండు విడతలుగా నిర్వహించి.. తిరిగి పాత పద్ధతినే కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

## ప్రశాంతంగా రెండో విడత పోలింగ్

ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలలో లోపాలు, బోగస్ ఓట్లతో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. మరోవైపు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర, రాజస్థాన్‌లో బన్స్‌వారా, మహారాష్ట్ర, త్రిపురలోని పర్భానిలలో పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఓటర్లు పోలింగ్‌ను బహిష్కరించి నిరసన తెలిపారు.సాయంత్రం 5గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం.. అస్సాంలో 70.66 శాతం పోలింగ్ నమోదు కాగా.. బిహార్‌లో 53.03, ఛత్తీస్‌గఢ్ 72.13, జమ్మూకశ్మీర్ 67.22, కర్ణాటక 63.90, కేరళ 63.97, మధ్యప్రదేశ్ 54.83, మహారాష్ట్ర 53.51, మణిపుర్ 76.06, రాజస్థాన్ 59.19, త్రిపుర 77.53, ఉత్తరప్రదేశ్ 52.74, పశ్చిమబెంగాల్ 71.84 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది. మూడో దశ ఎన్నికలు 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 నియోజకవర్గాల్లో మే 7న జరగనున్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.తమిళనాడు(39), కేరళ(20), రాజస్థాన్ (25), త్రిపుర (2), ఉత్తరాఖండ్ (5), అరుణాచల్‌ప్రదేశ్ (2), మేఘాలయ (2), అండమాన్ నికోబార్ దీవులు (1), మిజోరం (1), నాగాలాండ్ (1), పుదుచ్చేరి (1), సిక్కిం (1), లక్షద్వీప్ (1). తొలి విడతలో 21 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. దాదాపు 65.5 శాతం పోలింగ్ నమోదైంది.ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. కొత్త ఓటర్లతో పాటు కొత్తగా పెళ్లయిన జంటలు సంప్రదాయ వస్త్రధారణతో పలుచోట్ల పోలింగ్ కేంద్రానికి ఉత్సాహంగా వచ్చి ఓటేశారు. రాజకీయ, సినీ ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 41 మంది రోగులు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేశారు. వారు ఓటేసేందుకు ఆస్పత్రి యాజమాన్యంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగం సహకరించింది. అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉంచి గ్రీన్‌కారిడార్లను ఏర్పాటు చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, వైద్యుల అనుమతి పొందాకే రోగులను ఓటు వేయడానికి వెళ్లేందుకు పంపించినట్లు ఆస్పత్రి అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం నమోదైంది.

## మొత్తం వివిప్యాట్ల లెక్కింపు అసాధ్యం

ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

**ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం:మోదీ**

ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు అలా కాదు.

## వేదికలపై మోదీ ఈసారి ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు

మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోదీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోదీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్నిసార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చి లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు.

లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోదీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోదీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు నో బెయిల్

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చేటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావులకు నాంపల్లి కోర్టులో ఇటీవలె బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ బెయిల్ పిటిషన్ పై 24న తేదీని కోర్టులో వాదనలు ముగిశాయి. కాగా, కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. అయితే ఈ కేసులో నిందితుల వాదనతో ఏకీభవించని కోర్టు.. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈకేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని పోలీసులు కోర్టులో వెల్లడించారు. సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయవద్దని పోలీసులు కోర్టును కోరారు. దీంతో ఇరువురి వాదనలు విన్న కోర్టు వారి బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.ప్రస్తుతం కేసు విచారణ కీలక దశలో ఉందని పోలీసులు కోర్టులో వెల్లడించారు. అయితే ఈ కేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కూడా బెయిల్ కోరుతో నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను న్యాయస్థానం ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.కాగా హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### మళ్లీ మాల్దీవుల జలాల్లోకి

# చైనా పరిశోధక నౌక

**భారత్‌తో ఆదేశ విభేదాల వేళ కీలకపరిణామం**



**మాలె(జనంసాక్షి):**భారత్‌తో దౌత్య విభేదాల వేళ మాల్దీవులు చైనాకు దగ్గరవుతోంది. ఇటీవల డ్రాగన్ పరిశోధక నౌక ఒకటి కొన్నిరోజుల పాటు ఈ దీవుల జలాల్లో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఆ నౌక మరోసారి మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన పరిశోధక నౌక 'షియాంగ్ యాంగ్ హాంగ్-03' గురువారం ఉదయం తిలాఫుషీ ఇండస్ట్రియల్ హార్బర్‌లో లంగరేసినట్లు స్థానిక మీడియా కథనాలు తాజాగా వెల్లడించాయి. అయితే, ఈ నౌక ఎందుకు తిరిగొచ్చిందన్న విషయాన్ని ముయిజ్జు సర్కారు వెల్లడించలేదు.దాదాపు 4,500 టన్నుల బరువున్న ఈ పరిశోధక నౌక.. ఈ ఏడాది జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయల్దేరింది. దాదాపు నెల రోజుల పాటు మాల్దీవుల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ సరిహద్దుల్లో తిరిగింది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న తిలాఫుషీ పోర్టుకు చేరుకుని దాదాపు వారం రోజుల తర్వాత అక్కడినుంచి తిరిగెళ్లింది. దాదాపు రెండు నెలల పాటు పలు పోర్టులకు వెళ్లిన ఈ నౌక ఇప్పుడు మళ్లీ మాల్దీవులు తీరానికి చేరుకుంది.అమెరికాలో గాజా అలజడి.. భారత సంతతి విద్యార్థిని అరెస్ట్అంతకుముందు ఈ నౌక మాలె తీరానికి వచ్చిన విషయాన్ని మాల్దీవుల విదేశాంగ శాఖ మంత్రి ధ్రువీకరించారు. సిబ్బంది రొటేషన్ కోసం చైనా ప్రభుత్వం నుంచి దౌత్యపరమైన అభ్యర్థన వచ్చిన మేరకు దాన్ని అనుమతించినట్లు తెలిపారు. అయితే, ఇక్కడ ఉన్నప్పుడు ఆ నౌక ఎలాంటి పరిశోధన కార్యకలాపాలు నిర్వహించదని చెప్పారు.ఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందింది. సముద్రగర్భంలోని పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు జరపడమే దీని ముఖ్య ఉద్దేశమని డ్రాగన్ గతంలో వెల్లడించింది. గతంలో ఇదేతరహా నౌకలు శ్రీలంక తీరంలో కార్యకలాపాలు నిర్వహించాయి. ఇవి జలాల్లో మాత్రమే పరిశోధనలు చేస్తాయని చైనా చెబుతున్నా.. భారత్‌లో కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు, గగనతలంపై నిఘా ఉంచగలవనే ఆరోపణలున్నాయి. మన పోర్టులు, అణు కేంద్రాలపై కూడా ఓ కన్నేయగలవని తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నౌక ఉన్న మాల్దీవుల ప్రాంతం భారత్‌లోని లక్షద్వీప్‌లో గల మినికోయి ద్వీపానికి కేవలం 70 నాటికల్ మైళ్ల దూరంలోనే ఉంది. దీంతో దీని కదలికల్ని భారత నేవీ అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. అయితే, తాజా రాకపై మన నౌకాదళం ఇంకా స్పందించలేదు.

# సిద్ధిపేట ఇలాకాలో 'నీలం' జెండా

- హోరెత్తిన మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం





**సిద్దిపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మొదటిసారిగా సిద్దిపేటకు విచ్చే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చారు. బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి.. కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ, గజ్వేల్ ఇంచార్జి నర్సిరెడ్డి, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డిలతో కలిసి ప్రచారం నిర్వహించారు. నీలం మధు ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రచారం చేపట్టారు. స్థానిక బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ ఓల్డ్ బస్టాండ్, నర్సాపురం క్రాస్ రోడ్, లాల్ కమాన్, గాంధీ విగ్రహం, ఇందిరాగాంధీ విగ్రహం, రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ వరకు ప్రచార ర్యాలీని చేపట్టారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ, గజ్వేల్ ఇన్చార్జి తూముకుంట నర్సిరెడ్డి, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకురాలు తూముకుంట ఆకాంక్ష హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా యువత ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సూచించారు. దేశంలో, రాష్ట్రంలో కొన్ని పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. ఆయా పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో వారికి ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంత్రి సురేఖ, అభ్యర్థి నీలం మధుకు మహిళలు మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు టీ.శ్రీనివాస్ గౌడ్, గంప మహేందర్, కలీమొద్దీన్, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, మార్క సతీష్, అత్తు ఇమామ్, లక్ష్మి, చక్రధర్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, చిట్టి దేవేందర్ రెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్, మీసం నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి బొమ్మల యాదగిరి, దర్పల్లి చంద్రం, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## రన్నింగ్ కామెంటరీ



పార్లమెంటులో ఇస్తే
పన్నెండు సీట్లు
అసెంబ్లీలో వేస్తారట
కేసీఆర్ నాట్లు

పార్లమెంట్, అసెంబ్లీలకు
సంబంధం ఏమిటో?
అంటగట్టి చెప్పడమే
అసలైన కామెడీ!

- పీఎస్ రవీంద్ర

# బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి



**చిట్యాల, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధీర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని పాశిగడ్డ తండలో ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు. పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు నిజాయితీపరుడైన సుధీర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూలంగా ప్రజలు తీవ్ర స్థాయిలో నష్టపోవడంతోపాటు ప్రాంతాలు అభివృద్ధిని కోల్పోతాయని ఆయన తెలిపారు. పదవులు అనుభవించి బీఆర్ఎస్ పార్టీని మోసం చేసిన కడియం శ్రీహరి కూతురు కావ్యను బిజెపి పార్టీ తరఫున పోటీలో ఉన్న ఆరూరి రమేష్‌లను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్, దొడ్డె శంకర్, లెంకల రాజిరెడ్డి నరసింహారావు, రమేష్ గురు కుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయని శ్రీకాంత్ పుల్లూరి నారా యణరావు, రాజ్‌కుమార్, బయగాని గణపతి, బొట్ల రవీందర్, భద్రునాయక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పొత్తుధర్మం ఇదేనా? పొన్నం!



- మంత్రి మాటలకు ఆచరణకు సంబంధం ఉండదు
- హుస్నాబాద్‌లో ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భం లేదు..
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆందే స్వామి

**చిగురుమామిడి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గంలో సిపిఐ ఓట్లను వినియోగించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భాలు లేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి అన్నారు. శుక్రవారం లంబాడిపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టు పార్టీ ఓట్ల తోని గెలిచి అవసరం తీరాక తమ పార్టీ కార్యకర్తలనుగాని, నాయకులనుగాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విధానం ఓడ ఎక్కేదాక ఓడ మల్లప్ప.. ఓడ దిగానక బోడమల్లప్ప అనే సామెత లాగా రాష్ట్ర మంత్రి విధానముందని విమర్శించారు. అభివృద్ధి విషయంలో గానీ కార్యకర్తల సమస్యల విషయంలోగాని ఇప్పటి వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఎక్కడ కూడా తమ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి చర్చించిన సందర్భం లేకపోవడం బాధాకరమన్నారు. ఇండియా కూటమిగా ఏర్పడి కేంద్రంలో అధికారంలో రావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గ వచ్చేసరికి కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను అగౌరవపరిచే విధంగా వ్యవహరించడం, తమకు ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలకు పట్ల సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధానం అవలంబించినట్లయితే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎలా గెలిచేవాడని విమర్శించారు. కేవలం కమ్యూనిస్టులు ఓట్లతోటే ఎమ్మెల్యేగా గెలిచి నేడు మంత్రిగా చలామని అవుతున్న పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టుల విస్మరిస్తే ఎన్నికల్లోనైనా, ఇతర కార్యక్రమాలలోనైన తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయానికి, తమ పార్టీ నిర్ణయానికి తీసుకున్న ఆయా పార్టీల ఉమ్మడి నిర్ణయాలు కట్టుబడిన తమను పట్టించుకోకుండా నియంతలా వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్‌కు హుస్నాబాద్ నియోజకవర్గంలో తగిన బుద్ధి చెప్పడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడా శ్రీధర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో ప్రజలను ఆగం చేయాలని చూస్తాండ్లు!

- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**కమాన్‌పూర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం కమాన్‌పూర్ మండలం రొంపికుంట, నాగారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకువాయిదాలు వేస్తారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి కొట్టాటలు పెట్టిస్తున్నారని, ఇటీవలి కాలంలో అనేక సంఘటలు ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలు, వాళ్ల భర్తలు కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనసున్న మారాజు కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# బండి సంజయ్ కుమార్ నువ్వు లోకలా?నాన్ లోకలా? తేల్చుకో

- బిఆర్ఎస్‌తో కుమ్మక్కై ప్రజల దృష్టి మరల్చడానికి దీక్ష డ్రామాలు చేసిండు
- వెలిచాల జగపతిరావు చేసిన అభివృద్ధి ఇప్పటికి కనిపిస్తుంది
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** ఎంపీ గెలిచిన తరువాత అయిదు సంవత్సరాలు ప్రజలకు కనిపించకుండా పోయిన బండి సంజయ్ కుమార్ లోకలా నాన్ లోకలా తేల్చుకోవాలని సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ దేశంలో ఎంపి ల్యాండ్స్ నిధులు కూడా ఖర్చు చేయని అసమర్థ ఎంపి ఎవరైనా ఉన్నారంటే అతను బండి సంజయ్ కుమారే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశాడనీ గతంలో ఎంపిగా కరీంనగర్ నుండి పోటీ చేశాడని నిరంతరం అందుబాటులో ఉండి పని చేయాలనే చిత్తశుద్ధి తో పోటీ చేస్తున్నాడని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువులకు పంగనామాలు పెట్టిన చరిత్ర ఉన్న సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తెలంగాణ అధ్యక్షుడిగా ఉండి కూడా ఎటువంటి అభివృద్ధి నిధులు తీసుకురాలేనోడు మళ్లీ వచ్చే అయిదేళ్లలో అభివృద్ధి చేస్తానంటే ఎవరు నమ్ముతారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ ఎంపి గా ఉన్నప్పుడు తీసుకువచ్చినవి మచ్చుకు పాస్ పోర్ట్ ఆఫీస్, మాతా శిశు హాస్పిటల్, కేంద్రీయ విద్యాలయాలు ఇలా ఎన్నో ఉన్నాయి మీ హాయంలో వచ్చినవి ఒక్కటన్నా చెప్పగలవా అని నరేందర్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, దండి రవీందర్, బత్తిని చంద్రయ్య, ఎండి చాంద్, షబానా మహమ్మద్, ఊరడి లత, దన్న సింగ్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, తిరుమల, హసీనా, శిల్ప, పెద్దిగారి తిరుపతి, జనగామ సతీష్ రావు, బొబ్బిలి విక్టరీ , మేకల నర్సయ్య , కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య, గొర్రె శివ, షాహిన్షా, గన్ను మహేందర్ రెడ్డి, కంపల్లి కీర్తి కుమార్, యనమల మంజుల, ఆసిఫ్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ఉప్పల్ శ్రీనివాస్ గుప్త

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** కొత్తపేటలోని వాసవి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి డెంటల్ క్లినిక్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలకు సంబందించి ఎటువంటి సమస్యలు చిగుళ్ల వ్యాధి ,దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వీ కుమార్, పరమేష్, వాసవి డెంటల్ కేర్, డాక్టర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# పొన్నం ప్రభాకర్ అడుగుజాడల్లో పని చేస్తా

- అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తా
- వీర సైనికుల్లా పోరాడి బిజెపిని బొంద పెడదాం
- కాంగ్రెస్‌ను గెలిపించుకొని రాహుల్‌ని ప్రధానిని చేసుకుందాం
- కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు



**కోహెడ, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న అడుగు జాడల్లో నడిచి పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ల తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు తీసుకొచ్చారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాక్షస ప్రభుత్వం పై వీర సైనికుల పోరాడి బిఆర్ఎస్ పార్టీని చిత్తు చేశారని, మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి పై పోరాడి బిజెపి ప్రభుత్వాన్ని పాతాలంలోకి తొక్కాలని పిలుపునిచ్చారు. తన తండ్రి జగపతిరావు గుండి గోపాలరావు పేట సర్పంచ్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, తమ గ్రామంలో తమ కుటుంబం వేణుగోపాల స్వామి ఆలయానికి స్థలం ఇచ్చి ఉచితంగా గుడి కట్టించిందని అయినప్పటికీ ఒకసారి కూడా ఆ మాట చెప్పి ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. బిజెపి నేతలు రాముడు ఏదో తమ ఒక్కరికే సొంతమైనట్టు, దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవుణ్ణి అడ్డం పెట్టుకొని ఓట్ల రాజకీయం చేస్తున్న బిజెపిపై రాముడు పగ తీర్చుకుంటాడని ఆయన అన్నారు. రామరాజ్య స్థాపన కోసం పని చేసే కాంగ్రెస్ కు దేవుడితో పాటు ప్రజల దీవెనలు కూడా తోడైందనే నమ్మకం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా కాంగ్రెస్ మూడు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో 5 హామీలను ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లిందని, ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీని కూడా అందించి పరిపూర్ణం చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను కాంగ్రెస్ పార్టీ తరుపున భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మండలములోని పార్టీ ముఖ్య నాయకులు గోరిట్యాల లక్ష్మణ్, సోషల్ మీడియా ఇంచార్జి అబ్దుల్ రఫీ, వివిధ హెూదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పోరాట చరిత్ర

*తెలంగాణ ఉద్యమాలకు పురిటి గడ్డ, భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి రాలేదు నిజాం పరిపాల నుంచి విముక్తి కోసమే హైదరాబాద్ స్వతంత్ర ఉద్యమం జరిగింది. 1947 ఆగస్టు 15 నుంచి 1948 సెప్టెంబర్ 17 వరకు. ఆ తర్వాత 1956 భాషా ప్రాతిపదికన హైదరాబాద్ ఆంధ్ర రాష్ట్రం రెండు కలిపి ఆంధ్రప్రదేశ్ గా అవతరించింది. 1956 నుంచి 1969 వరకు కూడా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ ఉద్యమానికి పునాది పడింది. 1969 నుంచి 2000 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన వివిధ ఉద్యమాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అణిచివేసినప్పటికీ తెలంగాణ కాంక్ష మాత్రమే ప్రజల నుండి వేరు చేయలేకపోయారు. మన రాష్ట్రం మనం సాధించుకోవాలి అంటే తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలి అంటే నిధులు కావాలంటే నిరుద్యోగిత నిర్మూలించాలంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలనే ఉద్దేశం తోటి 2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ ఉద్యమ సూర్యుడు పోరాట యోధులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చారిత్రక రోజుగా గుర్తించబడింది.ఆ రోజున, తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) స్థాపించబడింది.(టిఆర్ఎస్) వ్యవస్థాపకుడు, కె. చంద్రశేఖర్ రావు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేయడానికి ఈ పార్టీని స్థాపించారు.(టిఆర్ఎస్) యొక్క ప్రధాన లక్ష్యాలు:హైదరాబాద్‌ను తెలంగాణ రాష్ట్ర రాజధానిగా చేయడం.తెలంగాణ ప్రజలకు సామాజిక, ఆర్థిక, న్యాయం,ప్రాంతీయ అభివృద్ధి.*



టిఆర్ఎస్ రాష్ట్ర ఏర్పాటు కోసం శాంతియుత, ప్రజాస్వామ్య పోరాటాన్ని ప్రారంభించింది.పార్టీ నిరసనలు, ర్యాలీలు, బంద్‌లు మరియు ఇతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది.టిఆర్ఎస్ తెలంగాణ ప్రజల మద్దతును పొందడంలో విజయవంతమైంది. 2002 టిఆర్ఎస్ నేతృత్వంలో తెలంగాణ విస్తృతస్థాయిలో నిరసనలు ఆందోళనలు ప్రారంభించింది. 2009లో తెలంగాణ ఉద్యమం మరింత తీవ్రతరమైంది అనేక ఘర్షణలు మరియు వంశాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు కోసం ఒత్తిడిని తీసుకొచ్చారు నిరాహార దీక్షలు చేశారు. రాజకీయ ఆర్థిక ఉద్యోగ విద్యార్థి సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటయి. అసెంబ్లీ ముట్టడి ధూంధాం ప్రోగ్రామ్స్ ద్వారా తెలంగాణ యొక్క అస్తిత్వాన్ని చాటి చెప్పారు. 2009వ సంవత్సరంలో టిఆర్ఎస్ 15 శాసనసభ స్థానాలను గెలుచుకుంది రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. 2010 టీఆర్ఎస్ నేతృత్వంలో తెలంగాణలో 100రోజుల సమ్మె జరిగింది. 2011 ఉమ్మడి రాజధాని హైదరాబాద్ పై టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. 1200 మంది విద్యార్థుల త్యాగాల ఫలితంగా. ఆచార్య జయశంకర్ ఆశయ సాధనలో తెలంగాణ ఉద్యమ సూర్యుడు కలవకుంట్ల చంద్రశేఖర రావు పోరాట ఫలితంగా 2013లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్లో చట్టం ఆమోదించబడింది. దీర్ఘకాలిక పోరాటం తర్వాత, భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది.జూన్ 2, 2014న తెలంగాణ 29వ భారత రాష్ట్రంగా అవతరించింది.కె. చంద్రశేఖర్ రావు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ ఉద్యమం యొక్క ప్రాముఖ్యత:తెలంగాణ ఉద్యమం భారతదేశంలో ఒక ముఖ్యమైన ప్రాంతీయ ఉద్యమం.ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డీ కింద రాష్ట్ర ఏర్పాటుకు దారితీసింది, ఇది ఒక ప్రాంతానికి ప్రత్యేక హోదాను అందిస్తుంది.తెలంగాణ ఉద్యమం భారతదేశంలోని ఇతర ప్రాంతీయ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది. రాజకీయాలు: తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్రంలో ప్రధాన రాజకీయ శక్తిగా అవతరించి 2014 2018 ఎన్నికల్లో విజయం సాధించి కలవకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2019లో జరిగిన భారత్ పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తొమ్మిది లోక్సభ స్థానాలు గెలుస్తుంది. దశాబ్ద కాలం పాటు టిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వాలు ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర ఊహించి తెలంగాణ నినాదాన్ని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి విద్యుత్ రవాణా వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి కృషి చేసింది. పేదరిక నిర్మూలన సామాజిక సంక్షేమం మహిళా సాధికారత వంచ రంగాలలో అనేక పథకాలను ప్రారంభించి హైదరాబాద్ ఒక ప్రపంచ వ్యాప్తంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేసింది. ప్రభుత్వం సాగుబడి నీటిపారుదల విద్యుత్ రంగాలపై దృష్టి పెట్టింది కొత్త పరిశ్రమల ప్రోత్సహించడానికి మరియు ఉపాధి అవకాశాన్ని సృష్టించడానికి చర్యలు తీసుకుంది సంక్షేమ పథకాల ద్వారా పేదల మరియు వెనుకబడిన వర్గాల మద్దతు ఇవ్వటానికి ప్రయత్నించింది. రైతు బీమా కల్యాణ లక్ష్మి వంటి పథకాలను ప్రవేశపెట్టింది. పేద ప్రజలకు గృహ సదుపాయాలు డబల్ బెడ్ రూమ్ నిర్మాణ విషయంలో కొంతమేరకు నిర్లక్ష్యం జరిగినప్పటికీ తెలంగాణ పథకాలలో ముఖ్యమైన పథకంగా భావించవచ్చు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సవాళ్లు నిరుద్యోగం పేదరికం మరియు అవినీతి రాష్ట్ర ప్రజలుఎదుర్కొంటున్న ప్రధాన సవాలు. కృష్ణానది నీటిపై పరుగు రాష్ట్రాలకు వివాదం ఇంకా కొనసాగుతూనే ఉండటం మరొక సవాలుగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన సంస్కృతి మరియు వారసత్వానికి గుర్తింపుగా రూపొందిన రాష్ట్రం. బతుకమ్మ సంక్రాంతి మరియు ఉగాది వంటి పంటలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగటం గమనార్హం. తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రత్యేకమైన కలలో నృత్యాలు మరియు వంటకాలు కూడా ఉన్నాయి తెలంగాణ భాష యాసలకు ప్రభుత్వం కూడా గర్వకారణం. 2019 20 మధ్యకాలంలో కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవటంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కీలకపాత్ర వహించి ప్రజలకు కావలసిన ఆరోగ్య సదుపాయాలు కల్పించడంలో విజయం సాధించారు. ఎంతో పోరాట చరిత్ర ఉన్న టిఆర్ఎస్ పార్టీ 2023 ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీగా రూపొందించడం ప్రజల్లో కొంత మేరకు సంతృప్తిని కలిగించాయి. టిఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యత 2023 ఎలక్షన్ లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు అంతగా కలిసి రాలేదు అనటంలో ఎలాంటి సందేహం లేదు. 2024 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం సాధించి ప్రజల ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసింది అంటే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పార్టీ కూడా కీలకపాత్ర వహించింది అన్నట్లు ఎలాంటి సందేహం లేదు. 2020 నాలుగు పార్లమెంట్ ఎలక్షన్స్ కల్వకుంట్ల చంద్రశేఖర్ ఎలకపాత్ర వహిస్తూ తెలంగాణ ప్రజలు సమస్యల పరిష్కారం దిశవైపు పోరాటం మొదలుపెట్టడం ప్రజల్లో మరో చైతన్యాన్ని వారు చేస్తుంది. ఏమైనాప్పటికీ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయం రాజకీయం ఆర్థికంగా చరిత్రపరంగా అస్తిత్వాన్ని చాటిచెట్టులో టిఆర్ఎస్ పార్టీ కీలకపాత్ర వహించింది.

**(ఏప్రిల్ 27 టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# ఓటమి భయం అంచున మోడీ!

*చిన్నప్పుడు వీధుల్లో గోలీల ఆట మనందరికీ గుర్తు ఉండి ఉంటుంది. గోలీల ఆటలో ఓటమి తెలిసి పోతుంది. ఓడే వాడు చివరి అంచున ఉన్నపుడు, గెలిచే వాడి కండ్ల లో ఫ్రస్టేషన్ తోని మట్టి జల్లి ఆట చెడగొట్టే ప్రయత్నం చేస్తాడు. అయినా ఓడిపోతాడు. ప్రస్తుతం మోటుగా చెప్పాలంటే మోడీ ఇలాగే చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో, మొదటి విడత పోలింగ్ అనంతరం పీఎం మోడీ కి నిజం తెలిసి పోయి ఓటమి భయం పట్టుకున్నది. అందుకే ఆయన ఏమి మాట్లాడుతున్నారో, ఆయనకు తెలియడం లేదు.*



హిట్లర్ మాదిరి, మోడీ కూడ జనాన్ని మానసిక బానిసలుగా చేయడం కోసం చెప్పిన అబద్దంనే వంద సార్లు చెబుతూ, నిజం ను పూర్తిగా మర్చి పోయి, అయనకూడ అలాగే మానసిక బానిసగా మారి, అబద్దంనే నిజంగా భావించడం మొదలు పెట్టినట్లు కనిపిస్తున్నది.ఎన్నికల ప్రచారంలో పీఎం హుందాగా వ్యవరించడం లేదని, ఆయన మీద చర్యలు తీసుకోవాలని, ఎలక్షన్ కమిషన్ కు ఇప్పటికే 17,400 పిర్యాదు లు అందాయి అంటున్నారు. పీఎం ప్రేలాపనలు హద్దులు దాటాయి అనేది, పిర్యాదు దారుల ఆరోపణలు, గతంలో ఉన్న పీఎం లు మన్మోహన్ సింగ్, పీవీ నర్సింహారావ్ లాంటి వారి మీద సైతం ఇలాంటి పిర్యాదు లు ఎన్నడూ రాలేదు. ఇప్పుడు పీఎం నరేంద్ర మోడీ మీద ఎందుకు? దానికి ఒక లెక్క ఉంది. నేల మీద, రికార్డుల్లో పీఎం ఉపన్యాసాలు ఉన్నాయి. గతంలో మోడీని దేశంలో మెజారిటీ ఓటర్లు తమని ఉద్దరిస్తారని, నమ్మి 2014 లో ఒకసారి, అధికారం పొడిగింపుగా 2019 లో రెండో సారి అధికారం ఇచ్చారు.

## పది ఏండ్లు మోడీ ఏం చేశారు!

ఈ పది ఏండ్లు పీఎం దేశం లో నిరుద్యోగం ను తగ్గించడం కోసం, అధిక ధరలు తగ్గించడం కోసం, మహిళల రక్షణ కోసం, మహిళల జీవితాల, రైతుల బతుకులు బాగుకోసం, ఉద్యోగుల, కార్మికుల జీవితాల బాగుకోసం చేసింది ఏమిలేదు.నిరుద్యోగం గత 45 ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా పెరిగి పోయింది. రైతు ఆదాయం, కుటుంబాల ఆదాయం తగ్గింది. అప్పులు పెరిగాయి. అప్పులేని సామాన్యుని కుటుంబం లేదంటే అతిషయోక్తి కాదు.కనీసం పేదోడి రవాణా సౌకర్యాల మెరుగుకోసం కొత్త రైళ్లు తీసుకుని రావడం సంగతి పక్కన బెడితే, ఉన్న సామాన్యుడి రైళ్లను రద్దు చేసి,డబ్బున్న పెద్దోళ్లకు ఉపయోగపడే వందే భారత్ లాంటి రైళ్లు తెచ్చారు.పీఎం మోడీ 2019 లో పుల్వమా దాడి లో అమరులైన సైనికుల పేరు మీద ఓట్లు పొంది 303 పార్లమెంట్ స్థానాలు సాధించారు.

## అబద్దం సిగ్గుపడే విధంగా!

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి మ్యాను ఫాస్టో ప్రజలకు అనుకూలంగా, ప్రజల గుండె చప్పుడుగా ఉండడం తో, ఏమి తోచక కాంగ్రెస్ పార్టీ మీద పీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అబద్దమే సిగ్గుపడే విధంగా అబద్దాలు మాట్లాడుతున్నారు. ఫలితంగా దేశంలోని ప్రతీ చోట ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మ్యాను ఫాస్టో మీద చర్చించుకునే, ఫ్యాక్ట్ చెక్ చేసే పరిస్థితి వచ్చింది. అందులో దీని పైన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, ఆర్జెడి నేత తేజస్వి యాదవ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తదితరులు వివరణలు ఇస్తూ పీఎం ను మాటల తో, నిజాలతో చుట్టు ముడుతున్న తీరు అద్భుతమైనది గా, దేశంలో దిమాఖ్ ఉన్న ప్రతీ ఓటరును జాగృతం చేస్తున్నదిగా ఉందంటే అతిషయోక్తి కాదు. పీఎం మోడీ తమ పార్టీ మ్యాను ఫాస్టో లో జన హితం కు సంబందించిన ఒక్క అంశంను కూడ పేర్కొనలేదు. అందుకే ఆయన ఇప్పటిదాకా ఈ పది ఏండ్లలో ఏం చేసింది కూడ చెప్పుకోలేని పరిస్థితి లో, ఏది బడితే అది మాట్లాడుతున్నారు.

## మోడీ ఓటమిని గ్రహించారా?

ఎన్నికల కమిషన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డ కు, అటు కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే కు నోటీసు లు ఇచ్చి వివరణ కోరింది. పీఎం పై పిర్యాదు లు వచ్చినప్పటికి ఆయనకు నోటీసు ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదో జగమెరిగిన సత్యం!80 శాతం జనాభా ఉన్నవారి ఆస్తులు తీసుకుని, మహిళల తాళి బొట్టులు లాక్కుని 20 శాతం జనాభా ఉన్నవారికి ఇస్తారని పీఎం మోడీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడడం, ముస్లింలను పరోక్షంగా దేశంలో జొర్రు బాటు దారులుగా మాట్లాడడం, విషం కక్కడం ఎంతవరకు సమంజసం! ఈ విషయాలు ఏవికూడా కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో లేకున్నా, ఉన్నట్లు అబద్ధం చెప్పడం పీఎం మోడీకే చెల్లింది. అందుకే బుద్ది జీవులు ఇప్పుడు ఆలోచిస్తున్నారు. మోడీ కి, బీజేపీ కి ఇక గడ్డు రోజులే అనక తప్పదు! నేల మీద ఉన్న వాతావరణం ఇదే!ఓటమిని గ్రహించే పీఎం మోడీ అలా ఎన్నికల నిబంధనలను ఉల్లంగించి, నోరు జారి మాట్లాడుతున్నారా?అబ్ కి బార్ మోడీ సర్కార్... తడిపార్!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# ఆపదమొక్కుల రాజకీయ వ్యవస్థ రాజనీతజ్ఞత అవుతుందా!

ఆరోగ్యం , విద్యా విధానాలు వంటి విధానాలను అమలు చేయడంలో ముఖ్యమైన పాత్రలను పోషిస్తున్నందున, సమాజంలో రాజకీయ వ్యవస్థలు కీలకమైనవి. సమాజం సామరస్యంగా , శాంతియుతంగా జీవించేలా చేయడం. విభద్దతలేని మనిషి, నిజాయితీ లేని రచనతో సార్ధకం లేదు .మరింత మెరుగైన సమాజం కావాలంటే పౌర సమాజం, రచయితలు కీలకపాత్ర పోషించాలి.! మనం మొక్కుబడి రాజకీయాలను కాకుండా ప్రజా రాజకీయాలను కోరుకోవడానికి ఇదే ప్రబల కారణం . కానీ ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఓట్ల రాజకీయంలో పడి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఉన్నటువంటి అనేక మార్గాలు, లొసుగులు, తప్పుడు విధానాలకు పాల్పడుతూ ప్రజల ముందు నాయకులు ఒక దశలో బానిసలుగా మారితే ఎన్నికల అనంతరం ప్రజలను ఐదేళ్లపాటు బానిసలుగా మార్చుకునే దుర్నీతి ఈనాడు రాజకీయ చట్రంలో కొనసాగుతున్నది. ఈ క్రమంలో వ్యక్తులు, వ్యవస్థ, పౌర సమాజం భ్రష్టు పట్టిపోయిన కారణంగా సమాజానికి అంతో ఇంతో మార్గ నిర్దేశం చేసే కవులు కళాకారులు మేధావులు కూడా ఆ కలుషిత ప్రవాహములో కొట్టుకుపోక తప్పడం లేదు ఇది మన ముందున్న సంక్లిష్ట సంధిద్ధ సవాలుగా మారిన సమస్య. ఉచితాల పేరుతో ప్రభుత్వాలు అమలు చేస్తుంటే రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలను ప్రకటించి ప్రజలను ప్రలోభ పెడుతున్నప్పటికీ అవి ఉచితాలు కాదని వాటి ముసుగులో అదే ప్రజల నుండి వేల కోట్ల రూపాయలను ఇతర మార్గాలలో రాబట్టుకుంటున్నట్లుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధాన నిర్ణయక సభ్యులు ఒకరు ఈ మధ్యన ప్రకటించడాన్నీ బట్టి గమనిస్తే ఈత ఆకు వేసి తాటాకు లాగుకున్నట్లుగా పాలకులు కూడా వాణిజ్య ధోరణి అవలంబిస్తున్నట్లు మనకు అవగతం అవుతున్నది. ఈ నేపథ్యంలో వ్యక్తిని మార్చడం ఎలా? సాహిత్యాన్ని రచనలను ఈ విషపూరిత సమాజం నుండి కాపాడుకోవడం ఎలా? అనేది బుద్ధి జీవులు, మేధావులను, ఆలోచనపరులు, రచయితలను పట్టిపీడిస్తున్న సమస్య.

రచయిత రచన మనిషి నిబద్ధత :సమాజాన్ని స్పృశించకుండా సమాజానికి భిన్నంగా సాహిత్యం తన ప్రవాహాన్ని కొనసాగించే అవకాశం అసలే లేదు . ఉన్న పరిస్థితులను, రావలసిన మార్పులను, చేరుకోవలసిన గమ్యాన్ని నిర్దేశించుకుని ఆ వైపుగా కఠిన నిర్ణయాల ద్వారా ప్రయాణం చేయవలసిన ఉత్కృష్ట బాధ్యత కవులు కళాకారులు రచయితలు, మేధావుల పైన ఉన్నది .రాజకీయ నాయకులు, పెట్టుబడిదారులు, సంపన్న వర్గాలు, సంపదను పోగు చేసుకునే అక్రమార్కులు , నేరమయ రాజకీయాలకు పాల్పడుతున్న వారికి ఈ బాధ్యత లేదు. ఎందుకంటే గత 77 సంవత్సరాలుగా వాళ్లు ఈ దేశ ప్రజలను పట్టిపీడించడానికి అలవాటు పడినారు కనుక కానీ రచనలు, వ్యక్తి నిబద్ధత ,పౌర సమాజం బాధ్యతల ద్వారా,ఈ దుర్మార్గుల భరతం పట్టాలి! దుష్ట బుద్ధిని మార్చాలి! నేరస్తులను తరిమికొట్టాలి ! నేరమయ రాజకీయాలను పరిశుభ్రం చేయాలి !ఇదంతా నిబద్ధతగల వ్యక్తి, పౌర సమాజం, రచయితల పైన ఆధారపడి ఉన్నది అనడంలో అతిశయోక్తి లే దు. ఇది సామాజిక బాధ్యత కూడా .ఇప్పటికీ ప్రజలు తాత్కాలిక అవసరాల రీత్యా ఆలోచిస్తున్నారు తప్ప శాశ్వత ప్రాతిపదికన క్రియాశీలక పాత్రను పోషించడానికి మానవ మనుగడ ప్రశ్నార్థక కాకుండా చూసుకునే క్రమంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రముఖ అంబేద్క రిస్ట్ రచయిత కత్తి పద్మారావు ఒక దశలో" ఇవ్వాలా దున్నాల్సింది భూములను మాత్రమే కాదు మనుషుల మెదళ్లను కూడా" అనీ హెచ్చరిస్తాడు. నిబద్ధత, అంకితభావము, సమయస్ఫూర్తి, మానవతా విలువలు, సామాజిక చింతన, శ్రమయిక జీవన సౌందర్యాన్ని ఆరాధించే తత్వాన్ని పెంపొందించవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. మార్పును, దేశం అభివృద్ధిని, సామాజిక వికాసాన్ని కోరుకునే ఆలోచనపరులుగా ఎక్కడికక్కడ ఆ పాత్రను మనం పోషించాలి. అవినీతిని తరిమికొట్టాలి అక్రమార్కులను ప్రశ్నించాలి. అందుకు తగిన శక్తియుక్తులను మనం సంపాదించుకోవాలి. వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘ నిర్మాణం తద్వారా పౌర సమాజం చైతన్యవంతం అవుతుంది తన బాధ్యతను గుర్తిస్తుంది. ఇదంతా ఒకవైపు పౌర సమాజానికి శిక్షణ ఇవ్వడం ద్వారా, మరొకవైపు పాఠశాలలు విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాల ద్వారా అవగాహన తర్వతుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఆ వైపుగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయవలసినటువంటి అవసరం ఈనాడు ఎంతో ఉన్నది .ఇక రచన జీవముండి ఎండిన గింజ లాంటిది. ఆ రచనకు ప్రాణాన్ని పోసి సమాజంలోకి ప్రవేశపెట్టి ప్రజల మధ్యన చర్చ జరిగి అధ్యయనము పరిశీలనకు ఆస్కారమిచ్చి అందుకు తగిన అర్హతలను రచన నిండా రచయిత నింపిన నాడు మాత్రమే అది గింజగా మొలకెత్తి వృక్షమై కాయలయి పండ్లై విరాజిల్లుతుంది. ఆ రకంగా ఒక రచన తన ప్రభావాన్ని సమాజం నిండా చూపాల్సినటువంటి అవసరం ఉంటుంది. ఈ దశలో రచయితలు లక్ష్య శుద్ధి, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞాన దృక్పథం, మౌలిక సమస్యల పరిష్కారం పట్ల సంపూర్ణ అవగాహన, కార్య కారణ సంబంధం, హేతుబద్ధత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రచనలు చేసినప్పుడు మాత్రమే ఆ రచన తన ప్రభావాన్ని సమాజం పైన చూపుతుంది." అక్రమార్కులకు ఉరి కొయ్యలాగా, నేరస్తులకు జైలు గోడల్లాగా , బడా పెట్టుబడిదారులకు ఇనుప ఊచల్లాగా కనబడుతుంది." అంతటి శక్తిని సమాజం నిండా నింపగలిగే రచనలు మరింత పెద్ద మొత్తంలో రావాల్సిన అవసరం ఎంతో ఉన్నది అదే సందర్భంలో పాఠకులు అధ్యయనానికి దూరమై కనీసం మేధావుల ప్రసంగాలు కూడా వినడానికి ఓర్పు లేకుండా ఇతరత్రా చిల్లర వేషాలు చిలిపి కార్యక్రమాల బారినపడి యువత నష్టపోతున్న సందర్భంలో యువతను పెడదారి పట్టకుండా మన ఉద్యమం వైపు తీసుకురావాల్సిన బాధ్యత కూడా ఆలోచనపరులదే. .రచయితకు నిబద్ధత, ధైర్యము, ఓదార్పు, పట్టింపు, ప్రజా దృక్పథంతో పాటు వాస్తవాన్ని నిర్మోహమాటంగా చెప్పగలిగే సత్తా ధైర్యం, ఆత్మవిశ్వాసం చాలా అవసరం . "ఒక దశలో రచయిత ఏకాకి కావచ్చు, నిరాదరణకు గురి కావచ్చు, అవమానాలు ఈసడింపులు జరగవచ్చు, కానీ అన్నింటినీ మించి ప్రజా దృక్పథం బలంగా ఉన్నప్పుడు నడుస్తున్న చరిత్రను గత చరిత్ర పునాది మీద నడిపించడానికి భవిష్యత్తు సవాళ్లను అధిగమించడానికి చోదక శక్తిగా ఒక రచయిత నిలబడాల్సిన అవసరం ఉంది". అందుకే గతం భవిష్యత్తు వర్తమానాలపైన సమదృష్టి సమగ్ర దృష్టి ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. అందుకే రచనకు నిజాయితీ ఎంత ముఖ్యమో రచయితకు కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం వాణిజ్య మూసలో నడుస్తున్న సినిమాలు, అవకాశవాదంతో నడుస్తున్న సీరియల్ కొంతమందికి ఉపాధిని కల్పిస్తూ అదే జీవితం అనుకుంటున్నా కళాకారులు రచయితలు సినిమాలు సీరియల్ ద్వారా ఈ వ్యవస్థకు ఎంతో ద్రోహం చేస్తున్నారు. ఈ విషయాన్ని కూడా నిర్మోహమాటంగా చర్చించుకోవాల్సినటువంటి అవసరం ఉంది .తాను తె గకుండా కత్తి తెగదు అనే సామెత మాదిరిగా బలమైన శక్తులుగా జర్నలిస్టులు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, పౌర సమాజం ఆలోచనాపరులు ఉన్నప్పుడు మాత్రమే ఈ వ్యవస్థను మార్చడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. అప్పుడు ఈ దుర్మార్గులు, నేరస్తులు, అవినీతిపరులు, అక్రమార్కులు తోక ముడుచుకుని పారిపోతారు. ఆ చైతన్యం సమాజంలో 5 శాతం కూడా లేని కారణంగా ప్రస్తుతం ఈ దురవస్థ దాపురించినది కొన్ని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంస్థలు, మేధావులు శిక్షలకు బలై ఊచలు లెక్కబెడుతూ విప్లవోద్యమంలో పనిచేసి జీవితాలను బలిపెట్టినప్పటికీ పాలకుల యొక్క నిర్బంధము అణచివేత కారణంగా మన ఉద్యమ శక్తి సన్నగిల్లిపోతున్నది. ఇక్కడే రచయితలు కళాకారులు తిరిగి పుంజుకోవాలి తమ శక్తిని రెట్టింపు చేసుకోవాలి. అక్రమార్కుల పైన పంజా విసరాలి. యువత విద్యార్థి లోకం పైన ఎనలేని బాధ్యతలు ఆశలతో రచయితలు బుద్ధి జీవులు ముందుకెళ్లాలి. ఆ వైపుగా యువతను కదిలించగలిగే సభలు సమావేశాలు సన్నివేశాలు సందర్భాలు ప్రదర్శనలు రచనలు క్షేత్ర పర్యటనలు కొనసాగినప్పుడు మాత్రమే ఈ వ్యవస్థ మరింత ఉన్నతంగా ఉంటుంది, రాజకీయాల స్థానంలో రాజనితిగ్యత ఆవిర్భవిస్తుంది . సమానత్వం అంతరాలు లేని వ్యవస్థ అనే ఇబ్బందికర పరిస్థితుల నుండి సమ సమాజం సాధ్యమవుతుంది కానీ అది బహు దూరమే కావచ్చు. ఆశావాద దృక్పథంతో ఉద్యమకారులుగా పనిచేయవలసినటువంటి అవసరం ఇవాళ సామాజిక కార్యకర్తలు అభ్యుదయ వాదులు సమాజాన్ని పట్టించుకునే ప్రతి ఒక్కరి పైన ఉన్నది. చైతన్యం కట్టలు తెంచుకునేలా కథన రంగంలో కార్యోన్ముఖులు అయ్యేలా యువతను విద్యార్థి లోకాన్ని తరలించుదాం. ఏది ఏమైనా నిబద్ధత నిజాయితీ సర్వత్ర ఉన్నప్పుడు మాత్రమే ఇదంతా అసాధ్యం .

*రాజకీయ వ్యవస్థ అంటే ఏమిటి! వివిధ ప్రభుత్వాలు , రాష్ట్రాలు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రజల రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవహారాలను నిర్వహిస్తాయి. ప్రభుత్వం తన భూభాగాల్లో శాంతిభద్రతలను నిర్వహించడానికి అలా చేస్తుంది. శాంతిభద్రతలు లేకుండా, గందరగోళం, సంఘర్షణ ఉద్భవించే అవకాశం ఉంది, ఇది ఏ ప్రభుత్వానికైనా సమర్థవంతంగా పాలించడం చాలాకష్టం. ప్రభుత్వం సమర్థవంతంగా, సజావుగా నడుస్తుందని నిర్ధారించడానికి రాజకీయ వ్యవస్థలు స్థాపించబడ్డాయి. రాజకీయ వ్యవస్థ నిర్వచనం అనేది ఒక నిర్దిష్ట సమాజంలో వనరుల ఉచిత, న్యాయమైన పంపిణీని నిర్ధారించడానికి రాజకీయంగా స్థాపించబడిన వివిధ సంస్థల సమితి. రాజకీయ నిర్మాణం అంటే ఏమిటి? ఏ ప్రభుత్వమూ ఒంటరిగా వ్యవహరించదు. ప్రభుత్వాలు న్యాయవ్యవస్థ, పార్లమెంటు, ఇతర ముఖ్యమైన అవయవాలు వంటి అనేక సంస్థలను తమ వ్యవహారాలను నిర్వహించడంలో సహాయపడతాయి. ప్రతి సంస్థకు మిగిలిన వాటి కంటే భిన్నమైన పాత్ర ఉంటుంది. రాజకీయ నిర్మాణ నిర్వచనం ఏమిటంటే, ఈ విభిన్న సంస్థల పని సంబంధం , ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి అవి ఎలా కలిసిపోతాయి. ఎవరు నాయకులు, వారి పాత్రలు , క్లిష్టమైన బాధ్యతలను నిర్ణయించడం వంటి నిర్దిష్ట లక్ష్యాలతో రాజకీయ వ్యవస్థలు ఏర్పడతాయి. రాజకీయ వ్యవస్థ ప్రధాన లక్షణాలలో ఒకటి, దాని పౌరులను నియంత్రించడానికి, వారి వ్యవహారాలను నిర్వహించడానికి చట్టబద్ధమైన శక్తిని ఉపయోగించడంలో గుత్తాధిపత్యాన్ని పొందడం. దాని ప్రజలకు ప్రయోజనకరమైన విధానాలను ప్రతిపాదించి అమలు చేసే అధికారం కూడా ఉంది.*



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

# చుక్కాని కరవైన తెలంగాణ పార్టీ!

బీఆర్ఎస్ పార్టీ కష్టాలకు అంతే లేనట్లుంది.ఇటీవల జరిగిన ఫిరాయింపులు అంపశయ్య మీదా ఉన్న తెలంగాణ పార్టీ ప్రతిష్టకు ఇది విఘాతమే.బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితికి కుటుంబ పెత్తనమే కారణమని ఇటీవల వీడిన అనేక మంది విమర్శించడాన్ని తప్పుపట్టలేం.బీఆర్ఎస్ పార్టీ ఓటమికి కేసీఆర్ స్థిర చిత్తం లోపించడం ప్రధాన కారణమంటే అతిశయోక్తి కాదేమో? ప్రశాంత్ కిషోర్‌కే వ్యూహాలు చెప్పే కేసీఆర్ పార్టీ లోటుపాట్లపై శ్రద్ధాసక్తులు పెట్టలేదనే విమర్శ ఉంది. గ్రామస్థాయిలో క్యాడర్ ఉన్నా నాయకత్వలేమిడి కొట్టొచ్చినట్టు కన్పించింది. కొన్ని ఏండ్లుగా గ్రామ,మండల ,జిల్లా ,రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎమ్మెల్యేల పెత్తనం ఆయా నియోజకవర్గాల్లో మితిమీరి పోయింది. మరగుజ్జులాంటి జిల్లా అధ్యక్షులను నియమించి పూర్తీగా బలహీనపడింది. భారత దేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన ఎందరో హేమా హేమీలు పీవీ నర్సింహారావు,రాజీవ్ గాంధీ ,దేవెగౌడ, అటల్ బిహారీ వాజపేయి రాజకీయ జీవితం నాశనం స్వయం కృతాపరాధమే. వ్యూహం పన్నడంలో దిట్టగా పేరొందిన ఒంటరిని చేసాయి.విర్రవీగిన ఉద్ధండులను మట్టి కరిపించారు. విచిత్రమేమిటంటే రాజకీయంగా మళ్ళీ ఎన్నడూ పునరుత్తేజం కాలేకపోయారు.

ఎన్నికలల్లో కేసీఆర్ మళ్లీ రాజకీయంగా మనుగడ సాధిస్తారా? ఒకవేళ ఒకసీటు కూడా సాధించకపోతే ఏమిటనే ప్రశ్న వెంటాడుతుంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎంజాయ్ చేయకుండా రోజు ప్రభుత్వాన్ని ఎండగట్టే చంచలమైన మనస్తత్వాన్ని విడనాడాలి.రెండు శతాబ్దాలక్రితం నెపోలియన్ మీ శత్రువులు తప్పులు చేస్తున్నప్పుడు అంతరాయం కలిగించవద్దని చెప్పిన రాజకీయ సూత్రాన్ని కేసీఆర్ మననం చేసుకోవాలి. ప్రభుత్వం చేస్తున్న తప్పులను క్షణాల్లో వెలికితీయడం వల్ల ప్రజలు తిరస్కరించే అవకాశం ఉండదు.అధికారం పోయి నాలుగు నెలలు కాలేదు ఇన్నాళ్లు మీ చుట్టూ చేరిన భజన బృందం,మీతో లాభపడిన బంగారు తెలంగాణ బ్యాచ్ ఒక్కొక్కరు జారుకుంటున్నారు. ఫిరాయింపులు మీరు చేస్తే ఒకలా.ప్రత్యర్థులు చేస్తే అదోలా ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయినా అక్కసు ఎందుకు ఓటమి ఎప్పుడూ చివరి మజిలీ కాదు కదా? పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగినా మీ మాటల్లో ఎంత విశ్వసనీయత ఉందనేది బేరీజు వేసుకుంటున్నారు. మీరు గోకినా గోకకున్నా ప్రత్యర్థులు పార్లమెంట్ ఎన్నికలు గీటురాయిగా గోకుతూనే ఉన్నారు.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పునరేకీకరణ పేరుతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి అన్ని పార్టీలకు టార్గెట్ అయ్యారు.బీజేపీ రైతు వ్యతిరేక చట్టాలతో కలవరబడి ,బుక్కెడు అన్నం పెట్టె రైతన్నలకు ఏదైనా చేయాలనీ తపనపడి అందుకు పార్టీ సహచరుల అభిప్రాయాలను తీసుకోని 'అబ్ కి బార్ కిసాన్ సర్కార్' నినాదంతో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చాలనే ప్రయత్నం తన ఫెల్యూర్ కు కారణమైంది. జాతీయ రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించాలనే దానికన్నా తనయుడు కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయడానికేనన్న ప్రచారం ఊపందుకుంది. దానిని ఎక్కడ కొట్టిపారేయక పోవడం, ఈ జెండా కు మేమే ఓనర్లం అన్న గద్గద స్వరాన్ని పనికట్టుకొని , ఉద్యమ సమయంలో వెన్నంటి ఉన్న ఈటెల ను సాగనంపడం శాపంగా మారింది. వందల కోట్లు కుమ్మరించిన ఇంటా,బయట చీదరించుకున్నారు. హుజురాబాద్ ఎన్నికల పుణ్యమాని వచ్చిన దళితబంధు రాష్ట్రంలో బొందపెట్టడానికి కారణమైంది. కాంగ్రెసేతర,బీజేపీయేతర పార్టీలకు సమానదూరం భావనను పైకి తెచ్చి, రెండు పడవల మీద కాలుపెట్టి ప్రత్యర్థి కోసం పెట్టిన వలలో తనే చిక్కుకొని విలవిలలాడడం తెలంగాణ సమాజం జీర్ణించుకోవడంలేదు. శతాబ్దం క్రితం జార్జ్ బెర్నార్డ్ షా చెప్పినట్టు రాజకీయాలు వింత భాగస్వాములను తయారు చేస్తాయి. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేనివారు, ప్రశ్నించే గొంతుకలు ఒక్కటేనారూ, కాంగ్రెస్ ను గెలిపించండని చెప్పకపోయినా,కేసీఆర్ తప్పిదాలను ఎత్తిచూపుతూ ముందుకు సాగారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీగా ఇక జాతీయ విన్యాసాలు ఆపేసి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రయాణం కొనసాగించితే తప్ప మనుగడలేదు. ఏ పార్టీకైనా లక్ష్యాలు ఉండాలి. అవి తమ నేల తమ ప్రజల జీవితాలను మెరుగుపరచగలరు కావాలి. తమకు అటువంటి లక్ష్యాలు ఉన్నట్లు అందరు చెప్తారు కానీ వాటి సాధన గురించి అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు మరొక విధంగా మాట్లాడటమే సమస్య అవుతున్నది. ఈ ద్వందనీతి వల్ల ప్రజలకు పార్టీల పట్ల విశ్వాసం పోతుందనేది జగద్విదితం.

**(ఏప్రిల్ 27,తెలంగాణ రాష్ట్ర సమితి అవిర్భావ దినోత్సవ సందర్భంగా)**



**డాక్టర్ సంగని మల్లేశ్వర్**
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

# యువత ఆలోచించండి..కాంగ్రెస్‌తోనే మేలు

## కొల్చారం కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు





**పటాన్ చెరు ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

ఈ పార్లమెంటు ఎన్నికలలో యువత ప్రస్తుత రాజకీయాలపై ఒక్కసారి ఆలోచన చేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి కొల్చారం మండలం కేంద్రంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మహిళ ఇన్చార్జి సుజాత సత్యం, సుహాసినిలతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలోని పార్టీలు కొన్ని యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఓట్ల కోసం లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని అసత్యపు ప్రకటనలు చేసి, ఆయా పార్టీలు పబ్బం గడిపాయని పేర్కొన్నారు. ఏకైకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే యువతకు మేలు జరుగుతుందన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్, బిజెపి అధికారంలో ఉండి, ప్రజలకు ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చిందా ? అని ప్రశ్నించారు. ఆయా పార్టీకి ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పేదల పక్షాన నిలుస్తుందన్నారు. దేశానికి ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ కుటుంబం బడుగు బలహీన వర్గాల బిడ్డ అయిన తనకు ఎంపీ టికెట్ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెదక్ గడ్డం నుంచి గెలిచి ప్రధాని అయిన ఇందిరా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, అలాంటి మెదక్ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపించుకోవాల్సిన ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపీగా గెలిచాక ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా దోహదం చేస్తానని అన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి, పార్లమెంటుకు పంపాలని నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, ముఖ్య నాయకులు ప్రవీణ్ రెడ్డి, పెంటారెడ్డి, రంగంపేట సర్పంచ్ బండి రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్, శేఖర్, కృష్ణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
## డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తార్నాక, మాణికేశ్వర్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపుకై డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అక్కడ కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనుకూలం అవుతుందన్నారు. తద్వారా ఈ ప్రాంతం కేంద్ర నిధులతో అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఓటర్లను అభ్యర్థించారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు అధికారం దక్కితే దేశం అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం మాణికేశ్వర్‌నగర్‌లో శ్రీరామ గండికోట వడ్డెర కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొని స్థానికులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడెం సంతోష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దానం గెలుపును బహుమతిగా అందిస్తాం



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరిని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపును బహుమతిగా అందిస్తామని, కేంద్రంలో సైతం కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేసారు.

## రెన్యూఎక్స్ ట్రేడ్ ఎక్స్‌పో 8వ ఎడిషన్ హైటెక్స్‌లో ప్రారంభం

**ఖైరతాబాద్, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**

పునరు త్పాదక ఇంధనానికి అంకితమైన రెన్యూఎక్స్ తన ఎనిమిదవ ఎడిషన్ ఎక్స్‌పో శుక్రవారం హైటెక్స్‌లో ప్రారంభమైంది. రెండు రోజుల ఈవెంట్ 27 వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తాజా సాంకేతికతలను ప్రదర్శించడానికి, స్థిరమైన ఇంధన పరిష్కారాల భవిష్యత్తును చర్చించడానికి పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు, విధాన రూపక ర్తలను ఈ వేదిక ఒకచోట చేర్చిందన్నారు. విక్రమ్ సోలార్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞానేష్ చౌదరి మాట్లాడుతూ శీతోష్ణస్థితి మార్పు అనేది ప్రపంచంలో నిరంతర సవాలుగా ఉంటున్నందున, స్వచ్ఛమైన, సుస్థిరమైన ఇంధన భవిష్యత్తును అందించడం అనేది ఇకపై ఒక అవకాశం కాదన్నారు. ఈ క్లిష్ట సమయంలో పునరుత్పాదక శక్తి ఆశాకిర ణాన్ని అందిస్తుందన్నారు. ఈ ఏడాది రెన్యూ ఎక్స్ ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడం తమకెంతో ఆనందదాయకం అన్నారు. పునరుత్పా దక శక్తి, సుస్థిర మొబిలిటీలో అధునాతన ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు, పరిశ్రమలోని సంస్థల మధ్య సహకారాలకు ఈ ప్రీమియర్ ఈవెంట్ ఒక వేదికను అందిస్తుందన్నారు. పునరుత్పాదక వనరుల పరివర్తనదాయక శక్తిసామర్థ్యాలను విక్రమ్ సోలార్ దృఢంగా విశ్వసిస్తుందన్నారు. అందుబాటుధరల్లో, యాక్సెస్ చేయగల సోలార్ ఉత్పాదనల్లో అగ్రగా మిగా ఉన్న మా సంస్థ, భారత ప్రభుత్వ వికసిత్ భారత్ ఆశయానికి అనుగుణంగా పచ్చదనంతో కూడిన మరింత సుస్థిరదాయక భవిష్యత్ ను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు.




## కాసాని జ్ఞానేశ్వర్‌కి మద్దతుగా ఇంటింటికి ప్రచారం

**మహేశ్వరం, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ చౌరస్తాలో గల శివాలయం నందు పూజ కార్యక్రమాలు నిర్వహించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కి మద్దతుగా మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహిళా ప్రచార కమిటీ అధ్యక్షులు సునీత బాల్ రాజ్ ఉపాధ్యక్షులు సిద్ధాల లావణ్య, మహిళా కమిటీ ఆధ్వర్యంలో మీర్‌పేట్ ఏరియాలో ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమం భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన మీర్‌పేట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్ ,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మీర్‌పేట్ బిఆర్‌యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, బిఆర్‌యస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు మహిళాఅధ్యక్షులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలి

## మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



**ఎల్బీనగర్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**

కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఈ కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో భారీ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్, మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశ ఖ్యాతి నలుమూలలు పాకిందని ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నాడని అన్నారు, ఆర్టికల్ 370, రామ మందిరం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు కేవలం నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమైందని, అలాంటిది మనం ఇప్పుడు ఈ పార్లమెంట్ ఎలక్షన్లో ఈ ఈటల రాజేందర్‌కి మద్దతుగా నిలబడి నరేంద్ర మోడీ కి బహుమతిని ఇవ్వాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లు వచ్చే ఆస్కారం కూడా లేదని ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అంటున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే దరిదాపుల్లో కూడా లేదని అన్నారు, మహిళలకు 2500 ప్రతి నెల ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, చదువుకున్న ప్రతి ఆడబిడ్డ కళాశాలలకు వెళ్లేందుకు స్కూటీలు ఇస్తామని చెప్పి మోసం చేశారని చెప్పారు, కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన లాభం లేదని అన్నారు. చరిత్ర తెలిసిన వాడిగా తెలంగాణ ఆత్మ గౌరవం తెలిసిన వాడిగా నన్ను సంపూర్ణ విశ్వాసంతోటి ఈరోజు మల్కాజ్ గిరికి ప్రజలు ఎంపిక చేయడం జరిగింది. వందకు వంద శాతం కేంద్రంలో వచ్చేది భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీనని మల్కాజ్ గిరిలో మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని అన్నారు,టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో కేంద్రంలో అధికారంలో వచ్చే ఆస్కారం లేదని ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే గంగలో వేసినట్టేనని అన్నారు, కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ఈ మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజలకు ఏం కావాలో నేరుగా నరేంద్ర మోడీ దగ్గరికి ధైర్యంగా వెళ్లి అడిగే సత్తా నాకే వుందని అన్నారు, ఈ నియోజకవర్గం అభివృద్ధి కొరకు స్వయంగా నరేంద్ర మోడీ నీ అడిగి తీసుకొచ్చే బాధ్యత నాదేనని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తెలంగాణ ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు, ఈరోజు కొత్తపేట డివిజన్ కి విచ్చేసినందుకు స్వాగతం తెలియజేస్తూ, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కొత్తపేట డివిజన్ నుంచి ఈటెల రాజేందర్ కి భారీ ఎత్తున మద్దతు తెలపాలని వారిని గెలిపించే విధంగా మనమందరం కృషి చేయాలని కోరారు. వారిని గెలిపించి కేంద్రంలో భరత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని తెలియజేశారు. ఈటెల రాజేందర్ అన్నాగారు గెలిస్తేనే మల్కాజిగిరి అభివృద్ధి చెందుతుందని కొత్తపేట డివిజన్ నీ కూడా మనం మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు, వచ్చే నెల 13 న ప్రతి ఒక్కరూ బీజేపీ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, బీజేపీ కుటుంబ సభ్యులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.



## 15అగష్టు వరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 26(జనం సాక్షి)**

15అగష్టు వరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం మని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలం మల్కాపూర్ కొత్లాపూర్ గ్రామాలలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నియోజకవర్గ ప్రజల ఆదరణ, ప్రేమా అభిమానాలు చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని, రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. త్వరలో ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వేల కోట్ల రూపాయల ఎంపీ నిధులతో చేవెళ్ల అభివృద్ధి కోసం కృషి చేసానని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. పిలిస్తే పలికే నాయకుడిగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. దేశ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ద్యేయమన్నారు. మోదీ మాటలను ఎవరు నమ్మరని అన్నారు. అనంతరం కొత్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆయన వర్గీయులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# చేవెళ్లకు 'కొండా' సంకల్ప పత్రం

- ఐదేళ్లలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక
- గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్.. అధిక ఫీజుల్లేకుండా చూస్తా
- అజీజ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల

**మొయినాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

చేవెళ్ల లోక్‌సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చేవెళ్లకు ప్రత్యేకంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి శుక్రవారం విడుదల చేశారు. తనను గెలిపిస్తే స్థానికులకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను తన సంకల్ప పత్రంలో పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఈ సంకల్ప పత్రాన్ని మీడియాకు వివరించారు. చేవెళ్లను అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు ప్రకటించారు. ఎంపీగా ఈ ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం కల్పించడంతోపాటు ప్రైవేట్ స్కూలు, ఆసుపత్రుల విషయంలో నియంత్రణ చర్యలు చేపడతానన్నారు. గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్ తీసుకొచ్చి అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని భరోసా ఇచ్చారు. చేవెళ్ల ప్రాంత యువతను వేధిస్తున్న అతి ప్రధాన సమస్య నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. స్థానికంగా పండే పంటలకు అధిక ధరలు దక్కేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిల్లెట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో తాను ఎంపీగా ఎన్నికైన వెంటనే చేవెళ్ల ప్రాంతంలోని అర్హులందరికీ ఇండ్లు, జీవనోపాధి కోసం లోన్లు కల్పిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంకల్ప పత్రంలో పేర్కొన్నారు.




### కేంద్ర నిధులతో పాలమూరు - రంగారెడ్డి

చేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ నిధులతో కృష్ణాజిల్లాలను జూరాల నుండి నేరుగా తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు మళ్లించేందుకు కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల పథకం రద్దు చేయడం ద్వారా వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మన ప్రాంతానికి ఎలాంటి లాభం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

### రిజర్వేషన్లకు రక్షణ బీజేపీతోనే..

బిజెపి మరోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దవుతాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిప్పికొట్టారు. అంబేద్కర్ చెప్పిన మార్గంలోనే ప్రధాని మోడీ దేశాభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కేవలం మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే ఎత్తివేస్తుందని, వాటి ద్వారా ఓబిసి, ఎస్సీ, ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అంజన్ కుమార్ గౌడ్, స్పోక్ పర్సన్స్ సునీత రెడ్డి, వీరేందర్ గౌడ్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజర్ల ప్రకాష్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంటు గడ్డపై హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తాం





### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపిలుపు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల అద్భుత పరిపాలనతో దశ, దిశను మార్చిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకే దక్కుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధి హఫీజ్పేట్ డివిజన్ గంగారం విలేజ్, పరిసర ప్రాంతాలలో శుక్రవారం కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వేదికలపై అరికెపూడి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ.. ఎప్పటికీ నిర్మాణాత్మక అభివృద్ధి జరగాలంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనేసాధ్యపడుతుందని, దీనికి తెలంగాణ ప్రజల మద్దతు ఉంటుందని.. ఇందులో భాగంగానే చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత నాలుగు నెలలుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ పాలనను నిందించడం తప్ప ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన పాపాన పోవడం లేదని గాంధీ దుయ్యబట్టారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ప్రజలకు కనీస అవసరాలు, మౌలిక వసతులను కల్పించలేకపోతుందని, కాలయాపన చేస్తూ అభివృద్ధి ని పూర్తిగా విస్మరిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం పురవృద్ధిని సాధించాలంటే తప్పకుండా కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యావసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులను గుదిబండగా మార్చిన కీర్తిని మూటగట్టుకుందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధసంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలి

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 (జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలని నమోదు చేసిన ప్రతి కేసులో నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు యోగేష్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా అంటూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. బోర్డర్ చెక్ పోస్ట్ లలో ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఎన్నికల సమయంలో అక్రమంగా నగదు, లిక్కర్, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని పాత అపెండర్లను బైండోవర్ చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి. ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని, సత్వరం పరిష్కరించి వారికి సరియైన న్యాయం అందించేలా చూడాలి. అలాగే పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యు లను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్లు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 08న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో కేసులను కాంప్రమైజ్ చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, డీసిఆర్బి డిఎస్పీ మహేష్, ఎస్ బి. సిఐ రామ్ లాల్, సీఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వసంత, రామ్ లాల్, శేఖర్ గౌడ్, భాగ్య లక్ష్మి రెడ్డి, మురళి, రమేష్, శ్రీనివాసులు, కుర్మయ్య, నవీద్,అబ్దుల్ ఖాదర్, సునిత, స్టేషన్ రైటర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
గద్వాల మండలము గుర్రంగడ్డ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి పనులను డిఆర్డిఓ నర్సింగరావు పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ముఖ్యంగా తాగు నీరు సౌకర్యము, షెడ్ నెట్టు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేటట్లు సూచనలు ఇచ్చారు.

# పోలింగ్ బూత్‌లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి



## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మాగనూర్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
పోలింగ్ బూత్‌లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డికి ఓటు పడేలా కృషి చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పర్మన్ దొడ్డి గ్రామంలో హర్ ఘూవ్-ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే వరకు గట్టిగా పోరాడాలని అన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పెద్దలను గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి గవినోల గోపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ తిప్పయ్య, శివరాం రెడ్డి, ఓబ్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

**తూప్రాన్ ఏప్రిల్ 25 (జనం సాక్షి):**



మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి జిల్లా కార్యదర్శి భాష బోయిన చంద్రశేఖర్ తెలిపారు. పది సంవత్సరాలుగా మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి వెళ్లాయని 10 సంవత్సరాలు ఎలాంటి అవినీతి అక్రమాలు తావు లేకుండా సుచిత్రమైన ప్రభుత్వాన్ని నిర్వహించగలరు మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేయడానికి మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘునందన్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్తలు వెళ్లి రఘునందన్ రావు గెలిపించాలని కోరారని తెలిపారు. కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేసి సత్తా కేవలం బిజెపికే ఉన్నదని బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. రేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలలో సైతం భారత్ కీర్తి ప్రతిష్ట పెంపొందించారని అన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- **మేడే సందర్భంగా ఆటల పోటీలు**
- **నేడు సిద్దాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**
- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**



**సదాశివపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి):**
కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి పెట్టుబడుదాలకు ఉపయోగపడే విధంగా చట్టాలు మార్చడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. మేడే పురస్కరించుకొని ఆటల పోటీలు మేడే నిర్వాణ కమిటీ నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు సిద్దాపూర్ కాలనీలో ఉన్న ఈద్గా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తే కార్మికుల యొక్క నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం ఈ ఆటల పోటీలు ఉపయోగపడతాయన్నారు కార్మికుడు పరిశ్రమలో 8 గంటలు పని చేస్తూనే ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనడం అభినందనీయమ న్నారు. కానీ నేటి పాలకులు కార్మికులకు అనుకూలంగా ఉండే చట్టాలను మొత్తం మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారు ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటలు పని విధానాన్ని తెస్తున్నారు కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తున్నారు. కార్మిక హక్కులను కాపాడడం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మెదక్ ఎంఆర్ఎఫ్ ప్లాంట్ ,ఎమ్ఆర్ఎఫ్ ఏపిఎల్ పరిశ్రమ, పెబ్ పెన్నర్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడే నిర్వహణ కమిటీ సభ్యులు బొబ్బిలి రాజయ్య టి అనిల్ ఎన్ శ్రీనివాస్ మల్లేశం నాయుడు నాగరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చులపై డేగ కన్ను

## వ్యయ పరిశీలకులు సౌరభ్




**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టి ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు, వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు. మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కగా వారి ఖాతాలో జమ చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎఒ భాను ప్రకాష్, సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.

## అడుగడుగునా అక్రమ బ్లాస్టింగ్‌లు

**శివ్వంపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి):**
రైతన్నలు వేలాది రూపాయల అప్పులు చేసి, ఆరుకాలం కష్టపడి గ్రామస్తులు పంటలు సాగు చేసుకుంటే, సాగు చేసిన పంటలను మోటర్లు కూలిపోయి ఆ పంటలకు నీరందక ఆ ప్రాంత రైతన్నలు లబో దిబో మంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ మండల పరిధిలోని గోమారం గ్రామ శివారులో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గత కొన్నాళ్లుగా గ్రామ శివారులో ఉన్న పెద్ద పెద్ద గుట్టలను రహస్యంగా బ్లాస్టింగ్‌లు చేస్తూ ప్రకృతి పరంగా ఏర్పడిన గుట్టలను పిండి చేస్తున్నాడని శుక్రవారం తెలిపారు. ఈ వ్యక్తి ఇతర రాష్ట్రానికి చెందిన కొంతమందిని అటవీలో రహస్యంగా ఉంచి వారి చేత బ్లాస్టింగ్‌లతో ముక్కలుగా మారిన రాళ్లను గ్రానైట్‌గా మార్చి నగర శివారులకు తరలిస్తు న్నాడనీ చెప్పారు. అతగాడి అక్రమ బ్లాస్టింగ్‌ల వల్ల ఈ ప్రాంతంలో రైతులు సాగుచేసిన పంటలు ఎక్కడికక్కడ మోడు వారి పోతున్నాయని రైతులు వాపోయారు. ఏ అనుమతులు లేని ఈ అక్రమ బ్లాస్టింగ్ భారీ శబ్దాలకు మా పంపులు, మోటర్లు భూగర్భంలోకి వెళ్లి పోతున్నాయని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు స్పందించి, ఆ వ్యాపారి అక్రమ బ్లాస్టింగ్ లను నివారించి, అతనిపై చర్యలు తీసుకోవాలని, మా మోటర్లను, పంటలను కాపాడాలని గ్రామ రైతులు వేడుకున్నారు.

# రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి

## రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్



**వనపర్తి బ్యూరో ఏప్రిల్26 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు ఇందులో భాగంగా వనపర్తి జిల్లాకు సంబంధించి 556 పోలింగ్ కేంద్రాలకు గాను 667 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 667 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు ,ఓ పి ఓ, 1334 మందికి ఎన్నికల విధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఇద్దరేసి ఉంటారని అన్నారు. ఈ ర్యాండ మైజేషన్ ప్రక్రియ కార్యక్రమాని జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి నిశితంగా పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నోడల్ అధికారి మ్యాన్ పవర్ సురేష్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

**మఖ్తల్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)**
పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. శుక్రవారం ఊట్కూరు మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్, బిజ్వార్, పెద్ద జట్రం పోలింగ్ స్టేషను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్‌ల్లో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ ఇతర వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులు అందజేస్తుండగా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఓటర్ జాబితా ప్రకారం ప్రతి ఇంటికి తిరిగి ఓటరు స్లిప్పులు అందజేయాలని ఆదేశించారు.



## ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 (జనం సాక్షి):**
ఇంటర్ మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అభినందించి ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన బోయ.లహరిక, పోషల్ అనన్య, మహతిశ్రీ లు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ప్రథమ శ్రేణి లో పాస్ కావడంతో ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకంటూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని, దానికి చేరుకోనేవరకు చదువును కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను భారంగా భావించకుండా వారిని చక్కగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులకు తనవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి. వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల. రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మరియు పుర కౌన్సిలర్ ఎండి. సలీం, నాయకులు వెంకు గౌడ్, మసి పవన్, కుర్వ మనోజ్, మాజీద్, మైనొద్దీన్, హసనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


## గులాబీ దళపతి కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 26(జనం సాక్షి):**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 27 శనివారం నాడు సాయంత్రం నాగర్ కర్నూల్‌కు రానున్నదని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మాజీ సిఎం కేసీఆర్ రోడ్ షో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ రోడ్ షో ఉయ్యాలవాడ నుండి బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. బస్ స్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఆయన ప్రసంగిస్తారని, ఈ రోడ్ షోకు ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని తెలిపారు. ఉయ్యాలవాడ నుండి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో కేసీఆర్ కు ఘనంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ రోడ్‌షోకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి ప్రజలు, రైతులు, మేదావులు, మహిళలు, యువకులు, విద్యార్థులు ఉద్యోగులు,పార్టీ శ్రేణులు, అభిమానులు, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా

**వనపర్తి బ్యూరో ఏప్రిల్26 (జనం సాక్షి)**
వనపర్తి నియోజకవర్గంలో జరిగిన పలు వివాహాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్, వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ వెంకటేష్, వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, బీరప్ప, వివేక్, ఆవుల ఎల్లప్ప రవి మహేష్ వెంకటయ్య, కన్మనూర్ గ్రామ అగ్గి రాముడుయాదవ్, చిలుకటోన్ పల్లి డీలర్ శ్రీనివాసులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవదాసీల రాత మార్చింది



ధర్మశాస్త్రాలలో ఉందని నిమ్న వర్గాల బాలికలకు దేవుడితో పెండ్లి జరిపించి, వాళ్ళని వేశ్యలుగా మార్చి సమాజమంతా వాడుకునేది. వారినే దేవదాసీలనేవారు. ఆ దేవదాసీల వయసు నలభై దాటగానే వారిని వేలం వేసేవారు. వారిని వేలం పాటలో గెలుచుకుని, తీసుకుపోయిన వారు వారిని ఇంటి పనులకు, వ్యవసాయ పనులకు, ఇతరత్రా వాడుకునేవారు. ఇలాంటి నీచ నికృష్ట వ్యవస్థను ఓ ధర్మం పేరుతో మనువాదులు ఈ దేశంలో వేల సంవత్సరాలు కొనసాగించారు. రాజరాజచోళుని కాలంలో, ఒక్క తంజావూర్ దేవాలయంలోనే నాలుగు వందలకు పైగా దేవదాసీలు ఉండేవారని చరిత్ర చెపుతోంది.

8 అక్టోబర్ 1947న మద్రాస్ అసెంబ్లీ సభ్యులు ఓ.పి.రామస్వామి రెడ్డి పెరియార్, ముత్తులక్ష్మి రెడ్డి దేవదాసీ నిర్మూలన చట్టం కోసం ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. అంతే.. సభలో గందరగోళం ప్రారంభమైంది. సత్యమూర్తి అయ్యర్, శ్రీనివాస్ అయ్యర్, గోవింద రాఘవ అయ్యర్, శేషగిరి అయ్యర్‌ల బృందం దాన్ని వ్యతిరేకించింది. అలా చేయడం సనాతన హిందూ ధర్మానికి వ్యతిరేకమని, మత శాస్త్రాలకు వ్యతిరేకమని ఆందోళన ప్రారంభించారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే స్థాయి ఈ చట్టసభకు ఉందా? అని కూడా ప్రశ్నించారు. ఇరు పక్షాల ఆందోళనలను ఎలా అదుపు చేయాలో ఆలోచిస్తూ, సభను నిర్వహిస్తున్న రాజాజీ మౌనం వహించారు. గందరగోళాల మధ్య ఆనాటి సభ ముగిసింది. ఆ సాయంత్రం ముత్తులక్ష్మి రెడ్డి పెరియార్, ఇ.వి. రామస్వామి దగ్గరికి వెళ్ళి సలహా అడిగారు. ఆయన ఆలోచించి కొన్ని సూచనలు చేశారు. మరునాడు 9 అక్టోబర్ 1947న సభ ప్రారంభం కాగానే సత్యమూర్తి అయ్యర్ చర్చ మొదలుపెట్టారు. "దేవదాసీలంటే సనాతన ధర్మం ప్రకారం శాస్త్రయుక్తంగా దేవాలయాలలో ఏర్పాటు చేయబడ్డ పరిచారికలు. వారు నేరుగా దైవసేవకులన్న మాట! వారు చేసే పవిత్ర కార్యాలను బట్టి వారు భగవంతుని కృపకు పాత్రులవుతారు. వారికి భోగభాగ్యాలు లభిస్తాయి", అంటూ శాస్త్ర నియమాలన్నిటినీ ఉటంకిస్తూ సత్యమూర్తి సుదీర్ఘ ప్రసంగం చేశారు. మిగతా వారు కొందరు ఆయన బాణీలోనే మాట్లాడారు. అంతా అయ్యాక ముత్తులక్ష్మి రెడ్డి లేచి ఇలా అన్నారు, "అయ్యర్ గారు చెప్పిన శాస్త్ర విషయాలన్నిటితోనూ నేను ఏకీభవిస్తున్నాను. ఇన్ని వందల సంవత్సరాల నుండి మేము చేస్తూ వచ్చిన సేవలకు అందిన దైవకృప మాకు చాలు. అందుకున్న భోగభాగ్యాలు కూడా మాకు సరిపొయ్యాయి. ఇటువంటి పనులు అంటే దేవదాసీల వృత్తి చేయడం వల్ల దేవుడి ఆశీస్సులు లభిస్తాయని నమ్మేవారూ, సనాతన ధర్మాన్ని గౌరవించాలని అనుకునేవారూ నిరభ్యంతరంగా వారి ఇంటి ఆడవారిని స్వచ్ఛందంగా దేవదాసీలుగా మార్చుకోవచ్చు, మాకు అభ్యంతరం లేదు. అయితే మా నిమ్న వర్గాల మహిళలంతా ఈ వృత్తిని తిరస్కరిస్తున్నాం!" అని ముగించారు.

సనాతన ధర్మం గురించి మహోపన్యాసాలిచ్చిన వారి నోళ్ళు మూతపడ్డాయి. దొంగకు తేలు కుట్టినట్టు కిక్కురుమనకుండా కూర్చున్నారు. అప్పుడు అసెంబ్లీ 'దేవదాసీ నిర్మూలన చట్టాన్ని' ఆమోదించింది. ఆ తర్వాత వివిధ రూపాల్లో ఉన్న 'దేవదాసీ వ్యవస్థ' రద్దయింది. అప్పటి మద్రాసు రాష్ట్రంలో రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాలు కలిసి ఉండేవి. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో 'మాతమ్మ–జోగినీ' వ్యవస్థలు, మలబార్ ప్రాంతంలో ఉన్న 'నంగా' వ్యవస్థ, కన్నడ ప్రాంతంలోని 'బసివి' వ్యవస్థలు రద్దయ్యాయి. దేవదాసీ వ్యవస్థ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలవబడేది. అవన్నీ దేవదాసీ నిర్మూలన చట్టంతో రద్దయ్యాయి. ఆ ఘనత పూర్తిగా ముత్తులక్ష్మి రెడ్డికి దక్కుతుంది. దేవదాసీ వ్యవస్థ నిర్మూలన చట్టం కోసం అధికారికంగా అసెంబ్లీలో పోరాడిన డాక్టర్ ముత్తులక్ష్మి, స్వయంగా ఒక దేవదాసి కూతురు! ఒక దేవదాసి బిడ్డ దేవదాసీ వ్యవస్థను రద్దు చేయించడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ఆ జీవితంలోని సాధక బాధకాలు ఆమె పిన్న వయసులోనే తెలుసుకున్నారు కాబట్టి, ఆ పరిధిలోంచి బయటపడాలని కష్టపడి చదువుకుని డాక్టర్ అయ్యారు. పెరియార్ ఉద్యమాన్ని ఆసరాగా చేసుకుని అనేక ప్రతికూల పరిస్థితులను ఎదిరించి పోరాడి అసెంబ్లీకి వెళ్ళారు.

సుందర రెడ్డిని వివాహం చేసుకుని సాధారణ జీవితం గడుపుతూనే, అసాధారణ ప్రతిభా పాటవాలతో వైద్య, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించారు. ప్రపంచ ప్రఖ్యాత అడయార్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు ఈమే వ్యవస్థాపకురాలు. ఈ సంస్థకు, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఆహ్వానించి పునాదిరాయి వేయించారు. 18 జూన్ 1954న అది ప్రారంభమైనప్పుడు దేశంలోనే అది రెండవ క్యాన్సర్ ఆసుపత్రి అయింది. ఇప్పుడది సంవత్సరానికి ఎనభై వేల మంది క్యాన్సర్ రోగులకు చికిత్సనందిస్తోంది. డాక్టర్ ముత్తులక్ష్మి 'స్త్రీ ధర్మ' పత్రికకు సంపాదకత్వం వహిస్తూ తమిళ భాషా సాహిత్యాలకు కూడా గణనీయమైన సేవలందించారు. మరోవైపు ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్‌కు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేస్తూ, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ పత్రిక 'రోషిని'కి సంపాదకత్వం వహించారు. 30 జులై 1866 – 22 జులై 1968 మధ్యకాలంలో 82 ఏండ్లు జీవించిన ముత్తులక్ష్మి బ్రిటిష్ ఇండియా మద్రాస్ రాష్ట్రంలోని పుదుక్కొట్టై జిల్లా తిరుకోకర్నం గ్రామంలో జన్మించారు. ఆడపిల్లల చదువుకు తీవ్రమైన ఆంక్షలున్న ఆ కాలంలో మద్రాస్ మెడికల్ కాలేజీ నుండి 1912లో వైద్యశాస్త్ర పట్టా సాధించారు. ఉన్నత విద్య కోసం ఆమె ఇంగ్లాండ్ వెళ్ళారు. కానీ, ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్ వారి ఒత్తిడి మేరకు తన బంగారు భవిష్యత్తు ద్వారాలు మూసేసుకుని వచ్చి, మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చేరారు. అక్కడ డిప్యూటీ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారు. దాంతో మహిళా హక్కుల కోసం పోరాడే ఒక ఉద్యమకారిణి అసెంబ్లీ వ్యవస్థలో ప్రవేశించినట్లయింది. ఆ రకంగా ఆమె పేరు అనేక విషయాలలో ప్రథమ స్థానంలో నమోదయ్యింది. అవన్నీ ఇప్పటికీ రికార్డులుగానే ఉండిపోయాయి.

ముత్తులక్ష్మి రెడ్డి దేశంలోనే పురుషుల కళాశాలలో ప్రవేశం సాధించిన తొలి మహిళ. మామూలు ఎకడమిక్ డిగ్రీ కళాశాలలో

రేపటి సంచికలో

# 'శాంతి' వీరి ప్రాణమంత్రం



ఆమె. ప్రజల భాగస్వామ్యంతో కూడిన శాంతియుత నిరసన ప్రదర్శనలే కర్మన్ ఆయుధం. యెమెన్‌లో మానవహక్కులకు ప్రతీఘాతుకంగా మారిన నిరంకుశ సలేహ్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే కర్మన్ లక్ష్యం. ఈ మంగళవారపు ధర్నాలు 2007 నుంచి క్రమం తప్పకుండా నడుస్తున్నాయి. యెమెన్ సమాజంలో మహిళలు బహిరంగంగా ప్రజాసమస్యలపై పోరాడడం చాలా అరుదైన విషయం. 'యెమెన్‌లో ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛను పొందేదాకా మా పోరాటం ఆగదు' అని అంటారామె. వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యాల విలువ తెలిసిన కర్మన్ 2005లో 'విమెన్ జర్నలిస్ట్స్ వితవుట్ చైన్స్' అనే స్వచ్ఛంద సంస్థని స్థాపించారు. 'మహిళా సమస్యల్ని విశదీకరిస్తూ విద్యని, సంస్కృతిని, సమాజాభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో మేము అన్ని రకాలైన ప్రసార మాధ్యమాల్ని వినియోగిస్తున్నాం. ఫోన్‌కాల్స్, ఉత్తరాలు, ఇంకా అనేకానేక మార్గాల్లో నాకు నిత్యం బెదిరింపులు వస్తుంటాయి. అరెస్టు చేస్తామని, చంపుతామని బెదిరిస్తుంటారు. భావప్రకటనా స్వేచ్ఛని హరించడమన్నది ఏ ఇతర హింసకన్నా తక్కువేమీ కాదు. అందుకే నేను రాజీ పడను' అంటారు కర్మన్. జర్నలిస్టులు, మీడియా హక్కుల కోసం పోరాడే నిమిత్తం విమెన్ జర్నలిస్ట్స్ వితవుట్ చైన్స్ ప్రారంభమైనప్పటికీ, అది క్రమేణా ప్రజాహక్కులు, మానవహక్కుల పోరాటానికి కూడా విస్తరించింది. ప్రభుత్వంతో ముఖ్యంగా, సమాచార మంత్రిత్వశాఖతో కర్మన్ గట్టిపోరాటమే చేస్తున్నారు. ఇటీవలే ఆ ప్రభుత్వం మీడియా హక్కుల్ని కాలరాస్తూ ఒక కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. పాత్రికేయుల్ని నేరస్తుల్ని చేసి, విచారించడానికే ప్రత్యేకంగా యెమెన్ ప్రభుత్వం ఒక కోర్టును నెలకొల్పిందంటే అక్కడి పరిస్థితిని సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఒక పత్రికను స్థాపించాలన్నా, ఛానెల్‌ను ప్రారంభించాలన్నా కొత్త చట్టాల ప్రకారం లక్ష డాలర్లకు పైగానే రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇతరులెవ్వరూ నోరెత్తకుండా చేయడానికే ప్రభుత్వం ఇటువంటి పన్నాగాలకు పాల్పడుతోందని కర్మన్ ఆరోపిస్తున్నారు.

ఎన్నో సందర్భాల్లో కర్మన్ మరణాన్ని తృటిలో తప్పించుకున్నారు. ఇస్లా ప్రతిపక్ష పార్టీకి చెందిన సురా కౌన్సిల్‌లో కేవలం 13 మంది మహిళలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. వారిలో కర్మన్ కూడా ఒకరు. తనపై జరిగిన హత్యాయత్నాల్ని పార్టీ సహచరుల సహాయంతో తిప్పికొట్టారు కర్మన్. యెమెన్‌లో మహిళలు ఆపాదమస్తకం బురఖా కప్పుకుని కనిపిస్తారు. ప్రజాఉద్యమాల్లో పాల్గొనే ఒక మహిళకు అది చాలా ప్రతిబంధకంగా ఉంటుందని భావించిన కర్మన్ కేవలం తల మీద స్కార్ఫ్‌ని మాత్రమే కప్పుకోవడం మొదలుపెట్టారు. యెమెన్ సంప్రదాయవాదులకు ఇది కంటగింపుగా మారింది. ముగ్గురు పిల్లల తల్లి అయిన కర్మన్ ఒక జర్నలిస్టు మాత్రమే కాదు యెమెన్‌లో విప్లవ వృక్షానికి తల్లివేరు వంటి వ్యక్తి. 'నువ్వొక నిరసన ప్రదర్శనలో పాల్గొంటున్నావంటే నువ్వు ఇదివరకు చూడని మహాద్భుతాన్ని చూడబోతున్నావన్న మాట. పాటలతో, నినాదాలతో వందలాది మహిళలు గుడారాల్లో కంటిమీద రెప్ప వాల్చకుండా కొత్త జీవితం కోసం పోరాడుతున్నారు. ఇది రాజకీయ ఉద్యమం కాదు, ఇదొక సామాజిక ఉద్యమం' అంటారు కర్మన్. సలేహ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, అరబ్ జాతుల భావిచరిత్రలో ఇక నిరంకుశత్వానికి చరమగీతం పాడాలన్న కర్మన్ ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.

'శాంతి స్థాపన కోసం నువ్వెంత చెమటను చిందిస్తావో, యుద్ధంలో నువ్వంత తక్కువ రక్తపాతాన్ని చూస్తావు' అన్న చైనీస్ సామెతను కార్యాచరణలోకి అనువదిస్తున్న ఈ ముగ్గురు శాంతియోధుల అవిశ్రాంత పోరాటం గమ్యం వైపుగా విజయపథంలో పయనించాలని కోరుకుంటూ

# పాలమూరు అభివృద్ధిపై డీకే అరుణకు చిత్తశుద్ధి ఉంది

**ముచ్చటగా మూడోసారి ప్రధాని మోడీయే : డీకే అరుణ**

**కోడంగల్ ఏప్రిల్ 26(జనం సాక్షి):** పాలమూరు అభివృద్ధి పై డీకే అరుణకు చిత్తశుద్ధి ఉందని పాలమూరు అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అని చెప్పుకోవడం తప్ప జిల్లాలో ఉన్నది లేదు అభివృద్ధి చేసింది లేదని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. కోడంగల్ లోని బిజెపి నాయకులు పూనంచంద్‌లాహోటి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోస్గి, దౌల్తాబాద్, మద్దూర్, గుండు మాల్, బోంరాస్ పేట్ మండలాలలో ప్రచారం నిర్వహించామని ప్రజల నుండి పెద్ద ఎత్తున బిజెపి నీ స్వాగతిస్తున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అహంకారంతో విర్రవీగుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మహిళల పట్ల ఆయనకు చిన్నచూపు ఉందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడం చూస్తుంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి లేక ప్రతిపక్ష నాయకుడా అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలకు సేవ చేసిన అనుభవంగాని. మంత్రిగా సేవ చేసిన అనుభవం గానీ లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఏర్పాటు కోసం జీవో విడుదల చేయించిందేనినన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి. నాగురావ్ నామోజీ. కొడంగల్ పట్టణ అధ్యక్షుడు సర్వేశ్వర్ పాల్గొన్నారు.

# గోశాలలోని గోవుల గోస తీరేనా



## యేడాదికి రూ. 22 కోట్లు వచ్చినా.. పోషణ భారమే

- అరకోర సిబ్బందితో గోవుల సాకేదేలా?
- నిర్వహణ మృగ్యమై మూగ జీవాలు మృత్యువాత
- కోడెల సంరక్షణపై కమిషనర్ ప్రత్యేక దృష్టి
- కదిలిన అధికార యంత్రాంగం

*దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కులకు అత్యంత ప్రాధాన్యత ఉంది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోడె మొక్కుల చెల్లింపు ఉంది. భక్తులు తమ కోరికలు తీరాలని, స్వామివారికి కోడే మొక్కులు చెల్లిస్తుంటారు. ఆలయ వార్షిక ఆదాయంలో కోడె మొక్కులది సింహబాగం. అలాం టి కోడెల సంరక్షణలో ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం తో అనేక కోడేలు మృత్యువాత పడుతున్నాయి. గోశాలలో సరైన నిర్వహణ లేకపోవడం గోవుల సంరక్షణపై దృష్టి సారించకపోవడం, వాటికి తగినంత సిబ్బంది లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. ఇటీవల దేవాదాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావు నాలుగు రోజుల క్రితం స్వామివారి దర్శనానికి వచ్చి అనంతరం గోశాలను సందర్శించారు. గోశాలలో కోడెల పరిస్థితి చూసి అధికారులందరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గోశాల పరిస్థితిపై నివేదిక ఇచ్చారు. కమిషనర్ ఆదేశాలతో గోశాలలో రెండు రోజుల క్రితం మెగా పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి గోవుల సంరక్షణపై తీసుకో వాల్సిన బాధ్యతలపై అధికారులు చర్చించారు. కమిషనర్ ప్రత్యేక దృష్టితో గోశాలలో గోవుల సమస్యలు తీరాలని భక్తులు కోరుతున్నారు.*



**కోడెల సంరక్షణపై నిర్లక్ష్యం**

**ఆలయానికి వస్తున్నటువంటి ఆదాయంలో కోడే మొక్కుబడి సింహభాగం.గడిచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 22 కోట్ల ఆదాయం కోడె మొక్కుల ద్వారా ఆలయానికి సమకూరింది. కోడె మొక్కుల ద్వారా ఎన్ని కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ వాటి సంరక్షణ చర్యలు తీసుకోవడంలో ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కోడెలకు బలవర్ధకమైన పశు దాన, పచ్చి గడ్డి,ఎండు గడ్డి, పల్లి పిండి, తౌడు తగినంత ఇవ్వాల్సి ఉండగా నామమాత్రంగా ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వీటితోపాటు గోశాల షెడ్డులు శిథిలావస్థలో ఉన్నాయి. వేసవికాలంలో తీవ్ర ఎండకు ఆరు బయట ఉండటం వల్ల వడదెబ్బకు గురై అస్వస్థకు లోనవుతున్నాయి. వాటికి సరిపడా చలవ పందిళ్లు వేయడం లేదు. వారంలో సుమారు 5 నుంచి 10 కోడెలు మృత్యువాత పడుతుండటం ఆలయ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. గోశాలలోని షెడ్యూలు శుభ్రంగా లేకపోవడం వలన కోడెలు వ్యాధుల బారిన పడుతున్నాయి. షెడ్డులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ సున్నం చల్లాల్సి ఉండగా అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** స్వామివారిని దర్శించుకోవడానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర చతిస్గడ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు.స్వామి వారి దర్శననీకి వచ్చిన భక్తులలో అత్యధిక శాతం భక్తులు కోడె మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులతో పాటు రైతులు నిజ కోడెలను స్వామివారికి సమర్పిస్తుంటా రు. ఆలయానికి సంబంధించినటువంటి కోడెలతో పాటు భక్తులను సమర్పించిన కోడెలను సంరక్షించడా నికి ఆలయానికి రెండు గోశాలలు ఉన్నాయి. ఆలయ సమీపంలో ఒక గోశాల, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని తిప్పాపూర్‌లో ఒక గోశాల ఉంది. కట్టకింది గోశాలలోనీ కోడెలను షిఫ్ట్ పద్ధతిలో ఆలయంలో భక్తులు కోడే కట్టుటకు అందుబాటులో ఉంచుతారు. భక్తులు సమర్పించేటువంటి నిజ కోడెలను తిప్పాపూర్ గోశాలలోకి తరలిస్తారు. కట్టకింది గోశాలలో సుమారు 150 కోడెలు తిప్పాపూర్ గోశాలలో 1093 కోడేలు ఉన్నాయి.

**పరిమితికి మించి కోడెలు**

తిప్పాపూర్ గోశాలలో 350 కోడెల్ని సంరక్షించడానికి సామ ర్థ్యం ఉంది. ప్రస్తుతం ఇక్కడి గోశాలలో 1093 కోడెలు సంరక్షిస్తున్నారు. కోడేలకు సంరక్షించడానికి సిబ్బంది తగినం త లేరు. 10 కోడెలకు ఒక సిబ్బంది ఉండాల్సి ఉండగా 1093 కోడెలకు 15 మంది సిబ్బంది కూడా లేరు.

**ఆసుపత్రి నిర్మించి సిబ్బందిని కేటాయేస్తే మెరుగవనున్న పరిస్థితి**

గోశాలలోని గోవులను సంరక్షించడంలో భాగంగా ఆలయ అధికారులు ఒక పశువైద్యాధికారిని నియమించుకున్నారు. సంబంధిత పశువైద్యాధికారి పశువులు అస్వస్థకు గురైన సమయంలో మాత్రమే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తుంటారు.కాగా సుమారు 1500 కోడెలు ఆలయానికి సంబంధించినవి ఉండటం వలన కోడేమొక్కుల ద్వారా ఏటా 22 కోట్లకు పైగా ఆదాయం వస్తుండడంతో ఆలయానికి సంబంధించి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యశాల ఏర్పాటుచేసి వైద్యాధికారితోపాటు సిబ్బందిని నియమిస్తే కోడెల సంరక్షణ బాగుంటుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి నిర్మాణం చేపట్టే వరకు నిరంతరం కోడెలను పర్యవేక్షించేందుకు, పరీక్షించేందుకు ఒక వైద్యాధికారిని పూర్తిస్థాయిగా నియమించుకోవాలని కోరుతున్నారు. వీటితోపాటు కోడలను మూడు విభాగాలుగా విభజించి సంరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. మూడు నెలల వయసు గల లేగ దూడలు, మూడు నుంచి 6 నెలల వయసు గల లేగ దూడలు, ఏడాది పైబడిన వాటినీ మూడు విభాగాలుగా విభజించి వేరువేరు షెడుల్లో ఉంచకుండా అన్ని కలిపి ఒకే దాంట్లో ఉంచుతున్నారు. దాన ఇచ్చే సమయంలో కూడా అస్వస్థతకు గురైన వాటికి ఆరోగ్యంగా ఉన్న వాటికి వేరువేరుగా దాన ఇవ్వడం లేదు.

**కమిషనర్ రాకతో అధికారులు మొదలైన కదలిక**

నాలుగు రోజుల క్రితం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తిప్పాపూర్ లోని గోశాలను పరిశీలించారు. గోశాల్లోని గోవులు బక్కచిక్కి ఉండడం అస్వస్థకు గురైనట్లు కనిపించడంతో ఆలయ ఈవోతో పాటు సంబంధిత అధికారులు,ఇంజనీరింగ్ విభాగం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తున్నారనీ ఇలా చేస్తే సస్పెండ్ చేస్తానట్టు హెచ్చరించారు. వారం రోజుల్లో మార్పు రావాలని లేదంటే చర్యలు తప్పమన్నారు. గోశాల పరిస్థితిపై సీఎంఓ కు కమిషనర్ తెలియజేయడంతో రాష్ట్ర పశువర్ధ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని గోశాలలో ఏర్పాటు చేశారు. సుమారు 11 కోడెలు తీవ్ర అస్వస్థకు గురి కావడంతో వాటికి సెలైన్లు ఎక్కించారు. ప్రతి కోడెకు నట్టల మందు వ్యాక్సినేషన్ చేశారు. వైద్య శిబిరాన్ని దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి సైతం పరిశీలించారు కోడెల సంరక్షణపై పశుసంవర్ధక శాఖ అధికారులు పలు సూచనలు అధికారులకు తెలియజేశారు. ఈ సూచనలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూస్తానని అదనపు కమిషనర్ కృష్ణవేణి చెప్పారు. గోశాల వైపు కన్నెత్తి చూడని ఆలయ అధికారులు కమిషనర్ రాకతో గో సంరక్షణ పై దృష్టి సారిస్తున్నారు. కాగా గతంలో గోవులను తెలంగాణ గోశాల ఫెడరేషన్ ద్వారా పంపిణీ చేయడంతో అవి పక్కదారి పట్టిన విషయం సైతం కమిషనర్ దృష్టిలో ఉండడంతో ఉద్యోగుల భయాందోళన మొదలైంది. గత మూడు నెలల నుండి తెలంగాణ గోశాల ఫెడరేషన్ నుండి కోడెలను తరలించకపోవడంతో కోడెలు అధిక సంఖ్యలో నిలువ ఉన్నాయి..



# రాములోరికి మొక్కి.. గంగమ్మను పూజించి...

- మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగలేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**కూసుమంచి, జనం సాక్షి:**
మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరీ గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటితో కలిసి రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 26:(జనం సాక్షి) :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు.



హరిత గార్డెన్స్‌లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్‌లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
27 ఏప్రిల్ 2024
తెలంగాణ

## ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించిన దొండపాడు విద్యార్థి





**చింతలపాలెం (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామానికి చెందిన బొడ్డు పురుషోత్తం,జయశ్రీ ల పెద్ద కుమారుడు బొడ్డు నవీన్ సాయి తెలంగాణ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ లో రెండవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు.ఈ విద్యార్థికీ గ్రామ ప్రజలు,తోటి విద్యార్థులు, బంధువులు,తను పదో తరగతి చదువుకున్న పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ విద్యార్థి పదవ తరగతి దొండపాడు లోని కేరళ హైస్కూల్ లో చదివాడు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం హైదరాబాదులో ఎల్బీనగర్లోని ఆసెంటు అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని మన గ్రామానికి ఎన్నో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని కోరారు.

## కాంగ్రెసులో భారీ ఎత్తున
# చేరికలకు రంగం సిద్ధం



**మధిర ఆర్.సి ఏప్రిల్ 26. (జనంసాక్షి):** అధికారం ఎక్కడుంటే నాయకులకు అక్కడే మత్తు ఉంటుంది అన్న సామెత ను నిజం చేస్తూ మధిర మండలంలో చాలామంది ఇతర పార్టీల నుండి ముఖ్యంగా బి.ఆర్.ఎస్ పార్టీ నుండి భారీ ఎత్తున చేరటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కానీ గత పది సంవత్సరాల నుంచి గ్రామాల్లో అనేక ఆటుపోటులు ఎదుర్కొని పార్టీని రక్షించుకుంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వలసలు చూసి కాంగ్రెస్ శ్రేణులు అవాక్కైతున్నారు.జిల్లాలో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ చేరికలను ప్రోత్సహిస్తుండటంతో ఇదే అదునుగా మళ్లీ అధికార ఆరాటం కోసం అధికార పార్టీలో చేరడానికి కసరత్తు చేస్తున్నారు. సందట్లో సడే మియా లాగా ఇప్పటికే కొంతమంది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలుస్తున్నట్లు సమాచారం. దీనిని దృష్టిలో పెట్టుకొని చిలుకూరులో వలసలను ప్రోత్సహిస్తున్నారు అన్న నెపంతో చిలుకూరుకు చెందిన ముఖ్య నాయకులు రాజీనామా చేయటానికి సిద్ధపడ్డారు. ఇంతలో కొంతమంది ముఖ్య నాయకులు వారించడంతో రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్లో వర్గాల వర్గాలుగా మారి పార్టీ స్వరూపం మారిపోతుందని నిజమైన కాంగ్రెస్ వాదులు భయపడుతున్నారు. మధిర నియోజకవర్గ నుండి చేరికలు జరగాలంటే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనుమతి తప్పనిసరిగా కావలసి ఉంటుంది. దీనితో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అనుమతి కోసం చాలామంది వేచి చూస్తున్నారు. ఏది ఏమైనా ఈ చేరికలు బి.ఆర్.ఎస్ పార్టీకి శరాగతంగా మారనున్నాయి.

## పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

**1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొరకు ఏర్పాట్లు**

**పోలింగ్ కేంద్రాలున్న అన్ని పాఠశాలలను పంచాయతీ సెక్రెటరీలు పర్యవేక్షించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పోలీస్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెబ్ ఎక్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ను ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, బిఎస్.లతతో కలిసి నిర్వహించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలున్న పాఠశాలల యొక్క బాధ్యతను పంచాయతీ సెక్రటరీలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతిరోజు పోలింగ్ కేంద్రాలను శుభ్రపరచాలని పేర్కొన్నారు. 1201 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఏ చిన్న తప్పైనా సెంట్రల్ ఇష్యూ అవుతుందని, కావున జాగ్రత్తగా ఎన్నికల ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. పోలింగ్ జరిగే రోజున పోలింగ్ తీరును, కేంద్రాలను సీఈవో కూడా పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో లోపల, బయట కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏ అధికారికి మొబైల్ అనుమతి లేదని తెలిపారు. ఈ వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు, పోలీసు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు పనులను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్ లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఇవిఎం ల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడ్లు, పార్కింగ్, మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు చేపట్టిన చర్యలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం ల భద్రతకు ర్యాక్ లను పరిశీలించి, ఆయా సెగ్మెంట్ల ఇవిఎం లు పట్టేంత సంఖ్యలో ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక్కో సెగ్నెంట కు ఒక్కో కలర్ కోడ్ పెట్టి, ఆ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇవిఎం రవాణా సిబ్బంది టీ షర్టులు అదే కలర్ లో ఉండి, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, ఎస్ఇ ఆర్ అండ్ బి శ్యామ్ ప్రసాద్, ఎస్ఇ ట్రాన్స్కో సురేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా పౌర సరఫరాల అధికారిణి శ్రీలత, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 26,(జనంసాక్షి):** లోక సభ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని,సోషల్ మీడియా,సువిధ, ఇంటిగ్రేటెడ్ డిస్టిక్ కంట్రోల్ రూమ్, సి విజిల్ తదితర విభాగాలను జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోగ్ జీవన్ గాంకర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు,పెయిడ్ న్యూస్ స్కానింగ్,రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్ లను పరిశీలన చేశారు.ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి-విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు,జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుపై అవగాహన

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వచ్చే వ్యవసాయ సంవత్సరం నుంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అర్థగణాంకశాఖ సంచాలకులు దయానందం సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, భూగర్భజల శాఖలు, మండల స్థాయిలో పని చేస్తున్న మండల ప్లానింగ్, గణాంక అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం సాగు చేసిన పంటల పరిస్థితి, దిగుబడుల్లో వస్తున్న తేడాలను, కారణాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలమట్టం ఎంతమేరకు పడిపోయిందనే విషయాలతో పాటు ఏ మండలాల్లో భూగర్భజల వనరుల మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని, ఆ పంటల దిగుబడి ఎలా ఉందని భూగర్భజల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ అనుకూలిత పంటల గురించి జిల్లా ఉద్యానవన శాఖ అధికారితో చర్చించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ ఉప గణాంక అధి కారులు, మండల ప్లానింగ్, గణాంక అధికారులు వారు నిర్వహిస్తున్న పనులను, నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సంయుక్త సంచా లకులు డి.శివ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. కిషన్, గణాంక అధికారి వి.శ్రీనివాస్ రావు, ఉపగణాంక అధికారులు ఏ.కిషన్, ఎం.రాజేష్, వి.రామారావు, టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి దున్నా శ్యాం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి



**నలగొండ బ్యూరో, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** లోక సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు.శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా? ఏవైనా సమస్యలు ఉన్నాయా? ఎన్నికల ప్రవర్తనా నియమాలని పాటిస్తున్నారా? అని అడిగారు.ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీఎం ద్వారా పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ విషయం ముందే తెలియజేశారా అని అడిగి తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని,సి-విజిల్ ఆప్,సువిధ తదితర అంశాల గురించి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధు లతో అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు వారికి సంబంధించిన ఎన్నికల ఖర్చుల నిర్వహణను పక్కగా నిర్వహించాలని, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు అన్ని అనుమతులను సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి,నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నామినేషన్ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, శనివారం 4 వ శనివారం కావడం, ఆదివారం సెలవు దినాలు అయినందున నామినేషన్ల ఉప సంహరణ దరఖాస్తులు స్వీకరించడం జరగదని,పోటీలో ఉన్న అభ్యర్థులు దీనిని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.ఎన్నికల పోలీసు పరిశీలకులు ఆమోఘ్ జీవన్ గాంకర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, క్రైస్తవులు ఓట్లకే తప్ప ఎన్నికల బరిలో నిలబడటానికి పనికిరారా..

### కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు




**ఖమ్మంటౌన్,ఏప్రిల్ 26 (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) మాట్లాడారు . 70 మంది స్వతంత్ర అభ్యర్థులు ఈ లోకసభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం చాలా సంతోషకరంగా ఉందని గెలుపు ఓటమి అనేది ప్రజలే నిర్ణయిస్తారు. ఇన్ని సంవత్సరాలు కూడా అగ్రకులాలే పరిపాలించాయి. ఒకసారి బహుజనులకు అవకాశం ఇచ్చి చూడండి . బలం , ధనం , కులం కలిగిన వ్యక్తులే ఆ మూడు పార్టీలకు అవసరం . లోకసభ ఎన్నికలలో బిజెపి , బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాలకే అభ్యర్థులు అవకాశం ఇచ్చారు కానీ అన్నగారిన కులాలకు ఎందుకు అవకాశం ఇవ్వట్లేదు . దళిత బహుజనులు అంతే మీకు అంత చులకన ? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓట్ల వెయ్యడానికే తప్ప రాజకీయంలో పోటీ చేయడానికి పనికిరారా... ఇదెక్కడి న్యాయం ? ఓట్లు కూడా ఆ మూడు పార్టీలు ఆ సామాజిక వర్గాన్ని అడిగి వేసుకుంటే బాగుంటుంది కదా !దళిత ఓట్లు ఎందుకు . ఓట్లు మాయి సీట్లు మియా ? ఇప్పటికైనా దళిత బహుజన సోదరులారా మేల్కోండి . పార్టీలలో చాలాకాలం కష్టపడి పనిచేసిన వ్యక్తులు ఉన్నారు . వారిని వదిలేసి చుట్టం చూపుగా వచ్చే పోయే వారిని లోకసభ పోటీలలో ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించడం ఎంతవరకు కరెక్టు అనేది కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ ఆలోచించాలి . బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ చేసిన అభివృద్ధి ఏంటి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అన్నటం ఎంతవరకు కరెక్ట్ , క్రిస్టియన్లకు , ముస్లింసులకు ఓటు రద్దు చేస్తామంటరు అలాగే రిజర్వేషన్ తీసేస్తామంటారు ప్రధాని నరేంద్ర మోడీ దీనికి ఖమ్మం లోకసభ బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ వివరణ ఇవ్వాలి . కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు నందిని , రాయల్ నాగేశ్వరరావు , పొదిలా వీరయ్య లాంటి వారిని , సీనియర్ నాయకులను కాదని మరియు పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తులను కూడా కాదని కొత్తవరైన రామ సహాయం రఘురాంరెడ్డిని లోకసభ ఎంపీ అభ్యర్థిగా ఎన్నుకోవడం వెనక ఉద్దేశమేంటి. కులం పేరుతో , ప్రాంతీయ పేరుతో , మతం పేరుతో చేసే పార్టీలు పార్టీలే కాదు . ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించి పార్టీని చూసి కాదు వ్యక్తిని చూసి ఓట్టు వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) అన్నారు . ఈ కార్యక్రమంలో సి.ఎం.డి.ఎఫ్ నేత వేములపల్లి తిమోతి , బి.యం.పి జిల్లా అధ్యక్షుడు మట్టి తిమోతి , టి.వై జేఏసీ నేత స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించాలి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఏప్రిల్ 26( జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ నర్సాయిగూడెం గ్రామంలో బలరాం నాయక్ గెలుపు కోసం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని, చేతి గుర్తుకు ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ విజయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, బానోతు బద్రు, ఎదలపల్లి బాబు, చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవ నాయక్, టేకులపల్లి మాజీ సర్పంచ్ లు బోడ సరిత, ఇస్లావత్ రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి




**నలగొండ బ్యూరో, ఏప్రిల్ 26,(జనంసాక్షి) :** వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినం దున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు.శుక్రవారం ఆమె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మే2న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఆ రోజు నుండి మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని, జూన్ 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందని, 12 జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు,ఓటర్లు ఉంటారని, 37 మంది ఏఆర్వోలు పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 600 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,1400 పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించడం జరిగిందని, ఆ వివరాలు రావలసి ఉందని ఆమె వివరించారు. మొత్తం 4,91,396 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించి ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘజీవన్ గాంకర్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నన్నారు.

# విపణి

## భారతీయులకే పెద్దపీట

### అమెరికాలో సీఈవో ఛాన్స్‌పై రాయబారి ఆసక్తికర వ్యాఖ్య



**ఢిల్లీ:** అమెరికాలో భారతీయులు పెద్ద మార్పును తీసుకొస్తున్నారని ఆ దేశ రాయబారి ఎరిక్ గార్సెట్టి అన్నారు. దిగ్గజ కంపెనీల్లో ప్రతీ 10 మంది సీఈ వోల్లో ఒకరు భారత సంతతి వ్యక్తులే ఉంటున్నారని అన్నారు.అగ్రరాజ్యంలో సంస్థ సీఈవో అయ్యే అవకాశాలు భారతీయులకే ఎక్కువగా ఉంటు న్నాయంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.''మీరు భారతీయులైతే అమె రికాలో సీఈవో కాలేరని గతంలో ఓ జోక్ ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. భారతీయులు కాకపోతే అమెరికాలో సీఈవో కాలేరనే విశ్లేషణలో ఎలాంటి సందేహం లేదు. గూగుల్, మైక్రోసాఫ్ట్, స్టార్‌బక్స్ లాంటి కంపెనీలే ఉదాహరణ. ఫార్చ్యూన్ 500 కంపెనీల జాబితాలో ప్రతీ 10 మంది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లలో ఒకరికంటే ఎక్కువ అమెరికాలో చదువుకున్న భారత వలసదారులే ఉన్నారు'' అని గార్సెట్టి వ్యాఖ్యానించారు. ప్రపంచ అభివృద్ధి కోసం సాంకేతిక విప్లవానికి కేంద్రంగా భారత్‌-యూఎస్ నిలుస్తున్నాయని అన్నారు. ఈసందర్భంగా ఇటీవల అగ్రరాజ్యంలో వరుసగా చోటుచేసుకుంటున్న భారతీయులు, భారత సంతతి విద్యార్థుల మరణాలపై ఆయన స్పందించారు. ''అమెరికాలో దాదాపు 2.40లక్షల మంది విదేశీ విద్యార్థులున్నారు. ఇలాంటి ఘటనలు జరగడం విచారకరం. వీటిని నివారించేందుకు మేం చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ విద్యార్థి శ్రేయస్సుపై మేం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. ముఖ్యంగా విదేశాల నుంచి వచ్చినవారు తమ సొంత ప్రాంతంలోనే ఉన్నామన్న భావన కలిగించేలా భద్రత కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం'' అని పేర్కొన్నారు.

## వరుస లాభాలకు బ్రేక్..

### 5 రోజు 600 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో వరుస లాభాల్లో దూసుకెళ్లిన మన మార్కెట్లు వారాంతంలో నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలకు తోడు బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, కోటక్ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 600 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 22,400 స్థాయికి దిగొచ్చింది.సెన్సెక్స్ ఉదయం 74,509.31 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో 73,616.65 వద్ద కనిష్ఠాన్ని తా కింది. చివరికి 609.28 పాయింట్ల నష్టంతో 73,730.16 వద్ద ముగి సింది. నిఫ్టీ సైతం 150 పాయింట్లు నష్టపోయి 22,419.95 పాయింట్ల వద్ద స్థిరపడింది.

## యుక్త వయస్సు బీమా..

# ఆరోగ్యానికి ధీమా



**జనంసాక్షి:** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. భారత్‌లో సగటు ఆయుర్దాయం పెరిగినప్పటికీ.. జీవనశైలిలో మార్పులు, పెరుగుతున్న వాయు, ఆహార కాలుష్యం కారణంగా దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలామందికి ప్రధాన సమస్యగా మారింది.వృద్ధులనే కాకుండా మధ్యస్థ/యుక్త వయసువారిని కూడా ప్రభావితం చేసే వ్యాధుల సంఖ్య పెరుగుతోంది. దీంతో వివిధ వయసుల వారు అత్యవసర పరిస్థితుల్లో భారీ వైద్య బిల్లులను నివారించడానికి ఆరోగ్య బీమా పాలసీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంతకీ బీమా పాలసీని కొనుగోలు చేయడానికి సరైన వయసు ఏది? దీనివల్ల కలిగే ప్రయోజనాలు ఏంటి?ఆరోగ్య బీమా పాలసీలో కొన్ని వ్యాధులకు 30-90 రోజుల వరకు వేచి ఉండే వ్యవధి ఉంటుంది. దీన్నే వెయిటింగ్ పీరియడ్ అంటారు. ఈ సమయంలో ఎలాంటి క్లెయిమ్స్ చేయలేరు. ఉదాహరణకు.. కంటి శుక్లం, మూత్రనాళంలో రాళ్లు, మోకాళ్ల మార్పిడి, కీళ్లనొప్పులు మొదలైన అనేక రుగ్మతలకు వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. చాలా బీమా ప్రొవైడర్లు కనీసం 10-15 జబ్బులకు వెయిటింగ్ పీరియడ్‌ను వర్తింపజేస్తున్నాయి. 60 ఏళ్లు పైబడిన వ్యక్తులకు కొన్ని సందర్భాల్లో ఈ వెయిటింగ్ పీరియడ్ అధికంగా ఉంటుంది. యవ్వనంలోనే ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు నిర్ణయం తీసుకుంటే.. మెడికల్ ఎమర్జెన్సీ గురించి చింతించకుండా వెయిటింగ్ పీరియడ్‌ను సులభంగా దాటేయొచ్చు.సాధారణంగా బీమా ప్రొవైడర్ వసూలు చేసే ప్రీమియం మొత్తం, పాలసీదారుడి ప్రస్తుత వయసుపై ఆధారపడి ఉంటుంది. పాలసీ తీసుకునేవారు యుక్త వయసులోనే పాలసీని ఎంచుకుంటే, తక్కువ ప్రీమియంతోనే పొందొచ్చు. ఉదాహరణకు 25 ఏళ్ల యుక్త వయసుగల వ్యక్తి రూ.5 లక్షల విలువ గల ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే.. ప్రీమియం సుమారుగా రూ.5,500-6,000 వరకు ఉంటుంది. అదే 35 ఏళ్ల వ్యక్తి పాలసీ తీసుకున్నప్పుడు బీమా ప్రీమియం సుమారుగా రూ.7,000-7,500 వరకు ఉంటుంది. 45 ఏళ్ల వ్యక్తి పాలసీ తీసుకుంటే ప్రీమియం సుమారుగా రూ.8,500-9,000 వరకు ఉంటుంది.

అదే 60 ఏళ్ల సీనియర్ సిటిజన్ పాలసీ తీసుకుంటే రూ.15,000-21,000 వరకు అవుతుంది. అందుచేత ఒక యువకుడు యుక్త వయసులోనే ఆరోగ్య బీమాను తీసుకోవడం ఎంతో మేలు.చాలా ఆరోగ్య బీమా పాలసీలు గరిష్ఠ వయసుపై పరిమితితో వస్తాయని గమనించడం ముఖ్యం. వినియోగదారుడు యుక్తవయసులోనే ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేస్తే, పాలసీదారుడు వయో పరిమితుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తద్వారా ఎక్కువ కాలం పాటు ఆరోగ్య బీమా ప్రయోజనాలను పొందొచ్చు. ఆరోగ్య బీమా పాలసీని పునరుద్ధరించడానికి గరిష్ఠ వయసు సాధారణంగా 65-70 సంవత్సరాలు. కానీ, మీరు యుక్త వయసులో పాలసీని కొనుగోలు చేస్తే జీవితకాల పునరుద్ధరణ ఎంపికను పొందొచ్చు.యుక్త వయసులో ఆరోగ్య బీమా పాలసీ దరఖాస్తు చేసుకున్నప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉండదు. 45 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్న వ్యక్తులకు వైద్య పరీక్షల నివేదిక ఆధారంగా వారి ప్రీమియాన్ని నిర్ణయిస్తారు. అంతేకాకుండా రిస్క్ పరిమితిని బట్టి బీమా సంస్థలు పాలసీని తిరస్కరించే అవకాశముంది. యుక్త వయసులో బీమా తీసుకునే వారికి ఈ పరిస్థితి ఉండదు. యవ్వనంలో ఆరోగ్య సమస్యలు తక్కువ కాబట్టి.. మీ బీమా పాలసీ తిరస్కరించే అవకాశం సాధారణంగా ఉండదు.యుక్త వయసులో ఉన్నప్పుడు తక్కువ ఖర్చుతో ఎక్కువ కవరేజీని పొందొచ్చు. అవసరం ఏర్పడినప్పుడు ఆసుపత్రిలో చేరడమే కాకుండా డే-కేర్ విధానాలు, ప్రీ/పోస్ట్-హాస్పిట లైజేషన్, ఓపీడీ ఖర్చులు మొదలైనవి కూడా బీమా సంస్థ కవర్ చేస్తుంది. యుక్త వయసులో ఉన్నప్పుడు సాధారణంగా బాధ్యతలు పరిమితంగా ఉంటాయి. అలాంటప్పుడు వ్యక్తిగత ఆరోగ్య బీమాను ఎంచుకుని ఆపై అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. రైడర్స్‌ను కూడా కొనుగోలు చేయొచ్చు. దీంతో మీ పాలసీ పరిధిని మరింత మెరుగుపర్చుకోవచ్చు. అంతేకాకుండా యుక్త వయసులో ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం వల్ల తక్కువ ప్రీమియం నుంచి ప్రయోజనం పొందడమే కాకుండా సహ చెల్లింపు, క్యాపింగ్ మొదలైన పరిమితులు లేకుండా ఆరోగ్య రక్షణను పొందొచ్చు.యుక్త వయసులో ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేయడం వల్ల పాలసీదారుడు ఎక్కువ కాలం పాటు పన్ను ప్రయోజనాలను పొందగలుగుతారు. తద్వారా చెల్లించే ప్రీమియంను ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం సెక్షన్ 80ఆ కింద పాలసీదారుడు మినహాయింపు పొందొచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల వరకు పన్ను మినహాయింపులను క్లెయిం చేయొచ్చు. దీర్ఘకాలం పాటు పన్నులను ఆదా చేసుకోవడానికి అవకాశముంటుంది.పాలసీ రెన్యువల్ చేసుకునేటప్పుడు.. గత సంవత్సరంలో ఎలాంటి క్లెయిమ్స్ లేనప్పుడు బీమా సంస్థలు 'నో క్లెయిం బోనస్'ను అందిస్తుంటాయి. అంటే, క్లెయిమ్ లేని ప్రతి ఏడాదీ మీ బీమా హామీ మొత్తం పెరుగుతూ ఉంటుంది. యుక్తవయసులో పాలసీ తీసుకున్నవారికి క్లెయిమ్స్ ఉండే అవకాశం తక్కువ కాబట్టి, ఈ బోనస్‌ను వినియోగించుకోవచ్చు. ఈ బోనస్ వల్ల మీ కవరేజ్ మొత్తం పెరుగుతుంది. ఇది క్లెయిం చేసే సందర్భంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.50 | ₹ 3.77 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹66,650 | ₹72,710 |
| చెన్నై | ₹66,150 | ₹72,710 |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹88,000

## లాభాల్లో మారుతీ

### దుసుకెళ్తున్న ఒక్కో షేర్లు



ఢిల్లీ: దేశీయ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ త్రైమాసిక ఫలితాల్లో అదరగొట్టింది. మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో రూ.3,877.8 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.అంతకుముందు ఏడాది మార్చిలో నమోదైన రూ.2,623.6 కోట్లతో పోలిస్తే లాభం 47.8 శాతం వృద్ధి చెందడం గమనార్హం. విక్రయాల్లో గణనీయమైన వృద్ధి నమోదవడంతో లాభాలు పెరగడానికి దోహదపడింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ.13,209 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 64 శాతం పెరిగింది. 2023- 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 20 శాతం పెరిగి 1.40 లక్షల కోట్లకు చేరినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.125 చొప్పున తుది డివిడెండ్ ఇచ్చేందుకు బోర్డు సిఫార్సు చేసినట్లు కంపెనీ తెలిపింది.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 20 లక్షల వాహనాలను విక్రయించినట్లు మారుతీ సుజుకీ తెలిపింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో విక్రయాలు నమోదవడం ఇదే తొలిసారి. ఒక్క మార్చితో ముగిసిన త్రైమాసికంలోనే బాలెనో, స్విఫ్ట్, ఇన్‌విక్టో వంటి మోడళ్ల సాయంతో 5.84 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదు చేసినట్లు కంపెనీ పేర్కొంది.

## పాలస్తీనాకు మద్దతుగా

# వెల్లువెత్తిన ఉప్పెన

ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం, మిచిగాన్ విశ్వవిద్యాలయం, టెక్సాస్ విశ్వవిద్యాలయంతో పాటు ఇతర దేశాల విద్యార్థులు ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా పాలస్తీయన్లు తీవ్ర నిరసనలను వ్యక్తం చేస్తున్నారు. అమెరికా యూనివర్సిటీల్లో పాలస్తీనా అనుకూల విద్యార్థులు చేస్తున్న నిరసనలను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండిరచారు.

**భారత సంతతి విద్యార్థిని అరెస్ట్**

ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నిరసనల్లో పాలుపంచుకున్న భారత సంతతి విద్యార్థిని అచింత్యా శివలింగాన్ని పోలీసులు అరెస్టు చేశారు. క్యాంపస్ పరిసరాల్లో నిరసనల్లో పాల్గొన్నందుకు యూనివర్సిటీ వర్గాలు అచింత్యాతో పాటు మరో విద్యార్థిపై కూడా నిషేధం విధించాయి. అచింత్య తమి ళనాడులోని కోయంబత్తూరుకు చెందిన అమ్మాయి. అయితే, విద్యార్థులు అరెస్టైన విషయాన్ని యూనివర్సిటీ ప్రతినిధి జెన్నిఫర్ మోరిల్ ధ్రువీక రించారు. నిరసనలు కట్టిపెట్టి అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరికలు చేసినా వినిపించుకోకపోవడంతో అరెస్టు చేసినట్టు తెలిపారు. విద్యా ర్థులపై ఎటువంటి బలప్రయోగం చేయలేదని స్పష్టం చేశారు. ఇక అమెరికాలోని హార్వర్డ్, యేల్ వంటి ప్రఖ్యాత యూనివర్సిటీల్లో కూడా పాలస్తీనా అనుకూల నిరసనలు మిన్నంటాయి.

భారత విదేశాంత శాఖ ప్రకటన

అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో కొనసాగుతున్న నిరసనలపై భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది. ఈ సందర్భంగా భారత విదే శాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ప్రతి ప్రజాస్వామ్యంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, బాధ్యత, ప్రజల భద్రత మధ్య సరైన సమతుల్యత ఉండాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశాలు ముఖ్యంగా తమలాంటి ఇతర దేశాలపై ఈ అవగాహనను ప్రదర్శించాలని కోరారు.

## వినియోగదారుల గోప్యత,భద్రతే ముఖ్యం

వాట్సప్ కీలక వ్యాఖ్యలు చేసింది. తమ మాధ్యమంలో మెసేజ్‌లకు ఉన్న ఎన్‌క్రిప్షన్ విధానాన్ని తొలగించాలని చెబితే తాము భారత్‌లో సేవలను నిలిపివేస్తామని వెల్లడించింది.ఐటీ నిబంధనల్లోని 4(2) సెక్షన్.. వ్యక్తుల భావ ప్రకటన స్వేచ్ఛకు, వినియోగదారుల గోప్యత హక్కుకు భంగం కలిగిస్తుందని ఆ సం స్థలు ఆరోపించాయి. ముఖ్యంగా సందేశ సృష్టికర్త జాడను బహిర్గతం చేసే విధానానికి సం బంధించిన నిబంధనను సవరించాలని డిమాండ్ చేశా యి. ఈ క్రమంలోనే ఈ సెక్షన్‌ను సవాల్ చేస్తూ వాట్స ప్, ఫేస్‌బుక్ సంస్థలు న్యాయస్థానాన్ని ఆశ్రయించా యి.దీనిపై ఢిల్లీ హైకోర్టు తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాట్సప్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. ''మా ప్లాట్‌ఫామ్‌లో సందేశాల భద్రత కోసం ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌విధానాన్ని అవలం బిస్తున్నారు. ఆ గోప్యత హామీ ఉన్నందువల్లే కోట్లాది మంది యూజర్లు దీన్ని వినియోగిస్తున్నారు. ఇప్పుడు ఈ రూల్‌తో మేం బలవంతంగా ఆ ఎన్‌క్రిప్షన్‌ను బ్రేక్ చేయాల్సి ఉంటుంది. అలా చేయాలని మీరు చెబితే మేం భారత్ నుంచి వెళ్లిపోతాం'' అని కోర్టుకు తెలిపారు.



## ఫ్లైట్ అటెండెంట్ నుంచి

# సీఈవో దాకా

### ఇంట్రస్టింగ్ సక్సెస్ స్టోరీ

జపాన్ లాంటి అభివృద్ధి చెందిన సంస్థల్లో కూడా కార్పొరేట్ కంపెనీల్లో నాయకత్వ స్థానాల్లో మహిళల సంఖ్య ఒక శాతం కంటే తక్కువే. కానీ సంస్థలో చిరుద్యోగిగా పనిచేసిన ఒక సామాన్య మహిళ అదే జపాన్ ఎయిర్‌న్స్‌కు సీఈవో కావడం మహిళా సాధికారతకు మైలురాయిగా నిలిచింది.అంతేకాక ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా చరిత్ర సృష్టించింది. జపాన్‌కు చెందిన మిత్సుకో టోటోరి సక్సెస్ స్టోరీ గురించి తెలుసుకుందాం రండి.ఈ పదవికి పోటీలో ఉన్న10 మంది పురుషుల్లో ఏడుగురు దేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. అయినా సాధారణ మహిళా జూనియర్ కళాశాలలో గ్రాడ్యుయేట్ టోటోరిని కంపెనీ ఎంచుకుంది. 1985లో జపాన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ అటెండెంట్‌గా కరియర్‌ను ప్రారంభించింది టోటోరి. ఈ ఏడాది జనవరిలో అదే కంపెనీకి సీఈవోగా మిత్సుకో టోటోరి నియమింపబడటం విశేషం.క్యాబిన్ క్రూ సిబ్బందిలో ఒకరిగా మొదలై కంపెనీ టాప్ ఎగ్జిక్యూటివ్‌గా నిలవడం దేశంలోని కార్పొరేట్ పరిశ్రమను విస్మయపర్చింది. అరుదైన ఫీట్ అనే ప్రశంసల్ని దక్కించుకుంది. ఫ్లైట్ అటెండెంట్‌గా పని మొదలు పెట్టిన మూడు దశాబ్దాల తర్వాత, 2015లో క్యాబిన్ అటెండెంట్ల సీనియర్ డైరెక్టర్‌గా నియమితులైంది. ఇదే 2024లో జపాన్ ఎయిర్‌లైన్స్‌కి ప్రెసిడెంట్, సీఈవో స్థాయికి చేరడానికి దోహద పడింది.సురక్షిత విమాన కార్యకలాపాలు, విషయ పరిజ్ఞానం ఫీల్డ్ అనుభవంతోపాటు, కోవిడ్ మహమ్మారి సమయంలో సురక్షితమైన కార్యకలాపాల నిర్వహణలోఆమె అందించిన గణనీయ మైన సహకారం టోటోరిని సీనియర్ స్థానానికి పదోన్నతి కల్పించడానికికారణమని ఎయిర్‌లైన్ వెల్లడించింది. మరోవైపు ఉన్నత స్థానాల్లో మహిళల సంఖ్య పెంచేలా బాగా పెరగాలని,, అలాగే మహిళలు కూడా స్వయంగా చురుకుగా ఉండాలని, తద్వారా భవిష్యత్తులో వారి ప్రాతినిధ్యం మరింత పెరుగుతుందని టోటోరి తెలిపారు.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## కాంగ్రెస్, బీజేపీలవి ఓట్ల రాజకీయాలు

జరుగుతున్నది. ఈ రెండు పార్టీలు ఏకమై ప్రాంతీయ పార్టీని దెబ్బతీసి ఇక్కడ ప్రాబల్యం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నరు. ఈ ముఖ్యమంత్రిని హామీలు అమలు చేస్తలేవంటే.. కేసీఆర్ గుండ్లపీకి గోళీలు ఆడుకుంట.. కేసీఆర్ నీ పేగులు తీసి మెడలో వేసుకుంట.. నీ ముడ్డిమీదున్న చెడ్డిగుంజుకుంట.. నిన్నుకొంచవోయి చర్లపల్లి జైలులో వేస్తా అంటున్నడు. ఇది మర్యాదనా?' అంటూ ప్రశ్నించారు.'15 సంవత్సరాలు అన్నం తిన్నమో.. అటుకులు బుక్కినమో అందరం కలిసి కొట్లాడి తెలంగాణ తెచ్చి.. దానికి నాయకత్వం వహించింది నేను. తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తొగవడి పోరాడింది నేను. నన్నుపట్టుకొని ఇన్ని మాటలు మాట్లాడడమా? పది సంవత్సరాల పాలన ఎట్లా ఉండే ? కరెంటు ఎట్ల ఉండే? ఇవాళ వస్తుందా? మరి ఏం దుర్మార్గం ఇది. చేతనైత లేదా? ఒకడు ఏమో, ఒక పార్టీయేమో దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతది. ఇంకో పార్టీ ఇవాళ ఏం చేస్తుంది ? దేవుడిపై ఒట్లుపెట్టి ఓట్లు అడుగుతుంది. యాడికిపోతే అడ దేవుడు మొక్కాలి. ముఖ్యమంత్రి పోయి యాదగిరి నర్సన్న మీద ఒట్టు.. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టు.. బాసరపోయి సరస్వతి అమ్మవారి మీద ఒట్టు. ఈ ఓట్ల రాజకీయాలను నమ్ముతరా ఎవడైనా? నీకు చేసే దమ్ముంటే అప్పుడే చేయాలి కదా?' అని ప్రశ్నించారు.'మహబూబ్‌నగర్ జిల్లాలో 25-30 ఎకరాలున్న రైతులు హైదరాబాద్‌కు వచ్చి ఆటోలు నడిపారు. గొడగొడ ఏడ్చిన్రు. ఉద్యమం జరిగే సమయంలో నాకే కలిశారు. అలాంటి వారిని ఆదుకోవాలని రైతుబంధు పెట్టాం. ఇవాళ దాన్ని మూడెకరాలకే వేస్తాం. ఐదెకరాలకే వేస్తాం. ఐదెకరాలు దాటితే ఇవ్వం.. నీ అయ్య జాగీరా? రైతులు తెలంగాణ బిడ్డలు కాదా? ఐదెకరాలు ఉన్నోడికి బంద్‌పెడితే.. ఆరో ఎకరమోడు ఎక్కడికి పోవాలి. వాడు ఏమైనా కోటీశ్వరుడు. 25 ఎకరాలు దాటాక బంద్ పెడితాంటే ఒక లెక్క. నేను గ్యారంటీగా చెబుతున్నా.. వీళ్లు రైతుబంధు ఉంచుతరో.. ఊడగొడుతరో నమ్మకం లేదు. రైతుబీమా ఉంటదో.. ఉండదో తెలియదు. అందుకోసం రాబోయే రోజుల్లో రైతాంగం, మన యువత అందరం ఏకమై కులమతాలకు అతీతంగా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. మెడలు వంచాలంటే బీఆర్‌ఎస్‌కు బలం కావాలి. బీఆర్‌ఎస్‌కు మీరిచ్చేదే బలం. ఇక్కడ శ్రీనివాస్‌రెడ్డి గెలిస్తే మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్‌కు బలం వస్తుంది. బీఆర్‌ఎస్‌కు మీరిచ్చే శక్తి.. మీ శక్తే.. మీకే ఉపయోగపడుతుంది. నేను వచ్చిన ఈ సందర్భంలో అపురూపంగా.. గతంలో నేను వచ్చిన రానటువంటి పద్ధతిలో బ్రహ్మాండంగా ఊరేగింపు తీసి.. అద్భుతమైన సమావేశం పెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న'నన్నారు.

## రవి కిషన్‌కు ఊరట

### డీఎన్ఏ టెస్టుకు కోర్టు నిరాకరణ




**జనంసాక్షి:**ప్రముఖ నటుడు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్ లో క్‌సభ నియోజకవర్గ భాజపా అభ్యర్థి రవికిషన్ తన తండ్రి అంటూ జూనియర్ నటి షినోవా సోనీ వ్యాఖ్యలు చేసిన సం గతి తెలిసిందే.ఈ విషయాన్ని తేల్చేందుకు డీఎన్ఏ పరీక్ష చేయించాలంటూ ఇటీవల ముంబయి కోర్టును ఆశ్రయించారు. అయితే, తాజాగా ఆమె అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది.రవి కిషన్ తన భర్త అంటూ కొద్ది రోజుల క్రితం షినోవా తల్లి అపర్ణా సోని లఖ్‌నవూలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అనంతరం ఆ యువతి డీఎన్ఏ పరీక్ష కోసం కోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ..' 'ఆయన్ను (రవికిషన్) నేను అంకుల్ అని పిలుస్తున్నప్పటికీ.. వాస్తవంగా ఆయన నా తండ్రి'' అని షినోవా చెప్పారు. దీనిపై నటుడి తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. నటుడికి, అపర్ణకు ఎలాంటి సంబంధం లేదని వాదించారు. వారిద్దరికీ ముందునుంచే పరిచయం ఉన్నప్పటికీ, వారి మధ్య ఉన్నది స్నేహబంధమేనని వెల్లడించారు. ఎన్నడూ రిలేషన్‌షిప్‌లో లేరని చెప్పారు. కానీ షినోవా లాయర్ ఇందుకు భిన్నమైన వాదన వినిపించారు.రవికిషన్, అపర్ణల మధ్య రిలేషన్ ఉన్నట్టు ప్రాథమికంగా ఎలాంటి ఆధారాలు లేవన్న కోర్టు.. డీఎన్ఏ పరీక్షను తిరస్కరించింది. ఇదిలాఉంటే.. దీనిపై ఇదివరకే నటుడి భార్య ప్రీతి స్పందించారు. తమకు రూ.20 కోట్లు ఇవ్వాలని లేదంటే అత్యాచారం కేసులో ఇరికిస్తామంటూ గతేడాది షినోవా, ఆమె తల్లి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. వీరిద్దరి తోపాటు ఎస్పీ నేత వివేక్‌కుమార్ పాండే, యూ ట్యూబర్ ఖుర్షీద్ ఖాన్ రాజులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## మాల్యా మీ దేశానికి వస్తే

# మాకు అప్పగించండి

### ఫ్రాన్స్‌కు భారత్ విజ్ఞప్తి



బ్యాంకులకు రూ.వేల కోట్లు ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యాపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతోంది.ఐరోపాలో అతడి కదలికలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈ నెల మొదట్లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన భారత్‌-ఫ్రాన్స్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. ''ఈ సమావేశంలో ఫ్రాన్స్ కొన్ని ముందస్తు షరతులతో అతడిని అప్పగించే అంశాన్ని ప్రతిపాదించగా.. భారత్ మాత్రం బేషరతుగా మాల్యా అప్పగింత జరగాలని కోరింది'' అని ఓ ఆంగ్ల పత్రిక కథనంలో పేర్కొంది. 15వ తేదీన జరిగిన ఈ భేటీలో భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి కె.డి.దేవాల్, ఫ్రాన్స్ తంపున ఓలివర్ కార్నో పాల్గొన్నారు. భారత ఇంటెలిజెన్స్, హోం డిపార్ట్‌మెంట్ అధికారులు దీనికి హాజరయ్యారు. వీరు మనీలాండరింగ్, ఉగ్ర ఫండింగ్ కేసులకు సంబంధించి పరస్పర సహకారంపై చర్చించారు.ప్రస్తుతం మాల్యా యూకేలో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో అతడు ఆస్తులు కొనుగోలు చేసిన దేశాలకు వెళ్లనీయకుండా చేయాలని భారత్ నిర్ణయించింది. దీనిలో భాగంగా నేరస్థుల అప్పగింత ఒప్పందాలున్న దేశాలతో ఈ అంశంపై చర్చలు జరుపుతోంది. ఫ్రాన్స్‌తో భారత్‌కు ఇటువంటి ఒప్పందం ఉంది.విజయ్ మాల్యా భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేశారు. ఈ కేసులో సీబీఐ ముంబయిలోని కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్ ప్రకారం లిక్కర్ కింగ్ విదేశాల్లో భారీగా ఆస్తులను కొనుగోలు చేసినట్లు పేర్కొంది. ఆ తర్వాత భారత్‌ను వీడి అతడు పారిపోయినట్లు తెలిపింది. అతడు ఫ్రాన్స్‌లో 35 మిలియన్ యూరోలు వెచ్చించి స్థిరాస్తి కొనుగోలు చేశాడు. దీనికి తన ఆధీనంలోని కంపెనీ గిజ్‌మో హోల్డింగ్ నుంచి చెల్లింపులు జరిపినట్లు సీబీఐ పేర్కొంది. మరో వైపు ఫ్రాన్స్ ప్రభుత్వం రూ.14 కోట్ల విలువైన మాల్యా ఆస్తులను ఇప్పటికే సీజ్ చేసింది. ఈడీ అభ్యర్థన మేరకు ఈ చర్యలు తీసుకుంది.

## బీజేపీ ఎంపీ కేసు

**బెంగళూరు:** దేశంలో రెండోదశ ఎన్నికలు దాదాపు పూర్తయ్యాయి. ఈ సమయంలో బీజేపీ సిట్టింగ్ ఎంపీ, బెంగళూరు సౌత్ అభ్యర్థి, ఎంపీ తేజస్వి సూర్యపై కేసు నమోదైంది.సూర్య మత ప్రాతిపదికన ఓట్లు అడిగి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించారని ఎన్నికల సంఘంగా కేసు నమోదు చేసింది. ఈ విషయాన్ని కర్నాటక చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేశారు. తేజస్వి సూర్యపై బెంగళూరులోని జయనగర్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 123 (3) కింద కేసు నమోదైంది. మతం పేరుతో ఓట్లు అడగటం సూర్య చేసిన నేరమని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కోడ్ సమయంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

## సౌర శక్తి కేంద్రంగా సిరిసిల్ల విద్యుత్తు సహకార సంఘం

- జర్మని సహకారంతో సెస్ ను సోలార్ హబ్బుగా మార్చడానికి కృషి..
- మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
భారత జర్మని సహకార పరిధిలో సిరిసిల్ల సెస్ (సహకార విద్యుత్ సరఫరా సంఘం) ను 100 శాతం సోలార్ కేంద్రంగా చేసి తద్వారా దాని స్థిరీకరణకు పాటుపడటానికి మాజి శాసనసభ్యులు డా. చెన్నమనేని రమేష్ పలు సంస్థలతో చర్చలు జరిపినట్లు తెలిపి శుక్రవారం బెర్లిన్ నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం డా. చెన్నమనేని రమేష్ చైర్మన్ గా, డా. డీటర్ క్యున్నింగ్, డా. మార్టిన్ ష్నైడర్, (జర్మని అంతర్జాతీయ సహకార సంస్థ) డా. రఘు చలిగంటి సమన్వయ బృంద సభ్యులు బెర్లిన్ లో సమావేశమయ్యారని తెలిపారు. ఈ దీర్ఘకాలిక ప్రణాళిక ఉద్దేశం అంచెలంచెలుగా 2.98 లక్షల విద్యుత్ వినియోగదారులను, విద్యుత్ ఉత్పత్తి దారుల పునర్వ్యవస్థీకరించడం దీని ద్వారా సెస్ ఆర్థిక స్వావలంబన స్థిరీకరణతో పాటు, వినియోగదారుల ఆర్థిక ఆదాయం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. జూన్ మాసం లో సమగ్ర నివేదిక రూపొందించి ఆగస్టులో హైదరాబాద్ రానున్న జర్మని బృందంతో సెస్, రాష్ట్ర ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ ప్రైవేటు రంగ నిర్వాహకులతో చర్చలు జరపాలని నిర్ణయించ మాన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మార్చి 27 న చర్చలు జరిగాయన్నారు. 54 సంవత్సరాల క్రితం ఫోర్డ్ సంస్థ సహకారంతో ఏర్పడిన సెస్ మొదటి విప్లవాత్మకమైన కార్య క్రమంగా 1969 నుంచే ఈ ప్రాంతంలో ఒకేసారి వంద శాతం అన్ని గ్రామాలకు విద్యుత్ అందజేసి చరిత్ర పుటల్లోకి ఎక్కిందని, ప్రస్తుతం సెస్ సభ్యుల సహకారంతో ఈ వినూతన విద్యుత్తు వినియోగదా రులు ఉత్పత్తిదారులుగా మారే కార్యక్రమం రెండో విప్లవాత్మక మార్పుగా నిలిచే అవకాశాలున్నాయని, అందరూ సహకరించాలని కోరారు.

## చట్టవ్యతిరేకమైన నేరాలపై ఉక్కుపాదం..

- పీడీ యాక్ట్ అమలకు జాబితా సిద్ధం..
- చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడేవారు నేరప్రవృత్తి మార్చుకోవాలి..
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..

**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతూ నేరాల నియంత్రణకై పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది అని ముఖ్యంగా రామగుండం కమిషనర్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, పేకాట, కోడి పందాలు ఆడేవారి పై, గుడుంబా తయారీ, అక్రమ రవాణా, ఇల్లీగల్ ఫైనాన్స్, అనుమతిలేని చిట్ ఫండ్స్, భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, అనుమతి లేని లే అవుట్ వెంచర్స్ నిర్మాణం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి పూర్తిస్థాయిలో రూపుమాపేందుకు కఠినంగా వ్యవహరిస్తూ ఎంతటి వారైనా ఉపేక్షించకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, చట్ట వ్యతిరేకమైన కార్య కలాపాలు పాల్పడుతూ ప్రజలకు నష్టం జరిగే పనులు చేసే వారికి చట్ట పరిధిలో శిక్ష తప్పదని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పిడి యాక్ట్ అమలకు రామగుండతం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడే కొంతమంది వ్యక్తుల జాబితా సిద్ధం చేశాం అని సిపి తెలిపారు. ఫిబ్రవరి 14 నుండి ఇప్పటి వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నమోదైన కేసుల వివరాలు. గంజాయి కేసులు..16 కేసులు 42 మందిపై నమోదు చేయడం జరిగింది. 13.228 కిలోల గంజాయి, 14 గంజాయి మొక్కలు స్వాధీనం. వాటి విలువ రూ. 4,65,700, పిడిఎస్ రైస్ కేసులు 48 కేసులు 70 మందిపై నమోదు చేయడం జరిగింది. 96,905 కిలోల పిడిఎస్ రైస్(969.05 క్వింటాల్) స్వాధీనం. వాటి విలువ రూ. 17,94,090. ఫైనాన్స్ కేసులు 23 కేసులు 24 మందిపై నమోదు చేయడం జరిగింది. ప్రధాన మంత్రి కౌశల్య కేంద్ర్ స్కీం (పీఎంకేకే) కేంద్ర ప్రభుత్వ పథకం నకు సంబందించి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా అవకతవకలకు పాల్పడిన అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటడ్ సంస్థ నిర్వాహకులు అరెస్ట్ (ఐడీ) లిక్కర్ కేసులు 105 కేసులు 105 మందిపై నమోదు చేయడం జరిగింది. 513 లీటర్లు స్వాధీనం. వాటి విలువ రూ. 2,01,720. (ఐఎంఎఫ్ఎల్) లిక్కర్ కేసులు 178 కేసులు 181 మందిపై నమోదు చేయడం జరిగింది. 1449 లీటర్లు స్వాధీనం. వాటి విలువ రూ. 8,34,649. పేకాట కేసులు 27 కేసులు 184 మందిపై నమోదు చేయడం జరిగింది. రూ. 22,15, 260 సీజ్ చేయడం జరిగింది. ఇసుక అక్రమ రవాణా కేసులు 40 కేసులు 87 మందిపై నమోదు చేయడం జరిగింది. రూ. 438400 విలువ గల ఇసుక, ట్రాక్టర్స్-50, డిసిఎం వ్యాన్-01, (జేసీబీలు-03 సీజ్ చేయడం జరిగింది. మంథని ముత్తారం ఖమ్మం పల్లి గ్రామ శివారులో 60 ట్రాక్టర్ల అక్రమంగా నిలవ ఉంచిన ఇసుక డంపు సీజ్ చేయడం జరిగింది. నకిలీ విత్తనాల కేసులు 01 కేసు (01) ఒక్కరిపై నమోదు చేయడం జరిగింది. రూ. 5000 విత్తనాలు సీజ్ చేయడం జరిగింది. డిజిల్ దొంగతనం కేసు 02 కేసులు 07 మందిపై నమోదు చేయడం జరిగింది. రూ. 526945 విలువగల 5325 లీటర్ల డిజిల్ సీజ్ చేయడం జరిగింది. కోడి పందెం కేసులు 01 కేసు 11 మందిపై నమోదు చేయడం జరిగింది. 02 పందెం కోళ్ళు, 04 బైక్స్, 05 సెల్ ఫోన్స్, రూ. 2980 నగదు సీజ్ చేయడం జరిగింది.



## ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నిలబెట్టాడంటే

### - గడ్డం వంశీకృష్ణ గెలువడం ఖాయం..



**రామగుండం, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :**
అంతర్గాం మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన సన్నాహక సభలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో జరిగిన పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానం అంటే గడ్డం వారి అడ్డ అని దివంగత నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఏ విధంగానైతే మీ కుటుంబ సభ్యులుగా భావించి రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించారో అదే విధంగా పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బలపరిచిన పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలి అని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ మాట్లాడుతూ నాయకుడు ఎంపీ వంశీకృష్ణను బలపరిచిందంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే రేపు జరుగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడనున్నది, అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్ గా, అలాగే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు సర్పంచులు మండల అధ్యక్షులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫైవింక్లయిన్‌లో సమస్యలపై కమిషనర్‌కు వినతీపత్రం

**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషలో పరిధి 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత-రవీందర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌ను కలిసి డివిజన్లోని.. ఫైవ్ ఇంక్లైన్ సెంటర్‌లోని పలు సమస్యలపై వినతీ పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొడ్డు రజిత-రవీందర్ మాట్లాడుతూ 12వ డివిజన్లో వేస్తున్న రోడ్డు మధ్యలో 15 మీటర్లు రోడ్డు కాంట్రాక్టర్ వేయడం లేదని దానిని పూర్తిగా చేయించకపోతే అక్కడ నీళ్ళు నిలిచి ప్రజలకు చాలా ఇబ్బందులకు ఎదురవుతాయని, మిగిలిన రోడ్డు కూడా కాంట్రాక్టు చెప్పి సీసీ రోడ్ వేయించాలని కోరారు. అదేవిధంగా 12వ డివిజన్ వివేకానంద నుండి 5వ ఇంక్లయిన్ సెంటర్ వరకు ఉన్న రెండు ప్రధాన నాలాలు అవి మొత్తం పూర్తిగా సిల్ట్‌తో నిండిపోయి చాలా దుర్గంధం వస్తుందని అన్నారు. ఈ కాలువల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వచ్చే వర్షాకాలంలో ఈ నాళాలు నిండి ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చే అవకాశం ఉన్నందున త్వరగా కాంట్రాక్టర్‌కు చెప్పి ఫోనిలేంత వరకు మొత్తం శుభ్రం చేయించగలరని అన్నారు. 5వ ఇంక్లయిన్ సర్కిల్‌లో ఉన్న జంక్షన్‌లో సుమారు 40 లక్షల నిధులతో సింగరేణి మైన్ లోపల కార్మికుడు పని తీరును ప్రతిబింబించేలా రామగుండం కార్పొరేషన్ చాలా అద్భుతంగా జంక్షన్లను సుందరీకరించారు. కానీ వాటిని మెయిన్టెనెన్స్ చేయలేక పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా 5వ ఇంక్లయిన్‌తో పాటు రామగుండం నగరపాలక సంస్థలోని అన్ని జంక్షన్ లను మెయింటెనెన్స్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కమిషనర్‌ను కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు. మీరు చెప్పిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు.





## ఎన్టీపీసీ రామగుండం సందర్శించిన టీఎస్ సీఎండీ..

**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :**
ఎన్టీపీసీ రామగుండాన్ని టీఎస్ఎన్పీడీసీఎల్ సీఎండీ కె.వరుణ్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు ఘన స్వాగతం పలికారు. అతను 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను సందర్శించారు. ఇందులో నిర్మాణ, నిర్వహణ పనితీరు వివరాలను అందించిన ముఖ్యమైన లక్షణాలు, సవాళ్లను ప్రదర్శించారు. అతను పడవ ద్వారా తేలియాడే సోలార్ సైట్‌ను కూడా సందర్శించారు. ఎన్టీపీసీ ప్రాజెక్ట్ చాలా ప్రశంసించబడింది. తరువాత అతను తెలంగాణ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, ఎన్టీపీసీ బృందంతో సంభాషించారు. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, ప్లాంట్ ముఖ్య లక్షణాలపై సంక్షిప్త ప్రదర్శనను అందించారు. తరువాత యూనిట్-1 బాయిలర్ వివిధ ఎత్తులు, స్థానాలను సందర్శించారు. అధికారులు స్థల సందర్శనలో టీఎస్ ఎన్పీడీసీఎల్ ఉన్నారు. అతిథి గృహంలో చెట్ల పెంపకంతో పర్యటన ముగిసింది.

## అపరభగీరథుడు, తొలి సీఎం కేసీఆర్‌కు అండగా నిలవండి

- బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి



**హుజూరాబాద్, ఏప్రిల్ 26 ( జనం సాక్షి) :**
నాడు సమైక్య రాష్ట్రంలో నీటి బిందెలు, నీళ్ల ట్యాంకర్లు, ఫ్లోరైడ్ సమస్య, ఆడబిడ్డలు నీళ్లు మోయడం జరిగేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ లాంటి గొప్ప పథకం తీసుకువచ్చి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి అందరికీ సురక్షిత మంచినీరు ఇచ్చి, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్న అపరభగీరథుడు తొలి సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ వీ రాష్ట్ర కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించిందన్నారు. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలన్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇస్తాడు గానీ, కాంగ్రెస్ లూటీలు మొదలైనయ్ అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువత ఓట్లు దండుకొని నేడు మేము భృతి గురించి హామీ ఇవ్వలేదని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్లాల వద్ద ధాన్యం కుప్పలను పెట్టి రైతులు రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులకు నేటికి రైతుబంధు రాలేక అప్పులు చేసి తిరిగి కట్టలేక అరిగోస పడుతున్నారని అన్నారు. కాల్వల్లో నీళ్ల లేక ఆలస్యంగా వేసిన పంటలకు చివరి తడి సాగునీరు అందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీరు లేక ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. నామ మాత్రంగా పలుచోట్ల కొన్న పంటకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోతుండగా, కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు ఇన్ని కష్టాలు పడుతుండగా ఇంకా కాంగ్రెస్ కు ఓటెందుకు వెయ్యాలో చెప్పాలన్నారు. ఉద్యమనేతగా కేసీఆర్ నాడు 2003 ఆగస్టు 25 నుంచి ఆగస్టు 30 వరకు కోదాడ నుంచి హాలియా వరకు చేపట్టిన పాదయాత్రను తాజా బస్సుయాత్ర గుర్తుకు తెచ్చిందన్నారు. నాడు పిడికెత్తి తమ వెంట నడిచిన కేసీఆర్ కు రైతులు జేజేలు పలుకుతున్నరని, కేసీఆర్ పాలనను గుర్తు తెచ్చుకుని సంబరపడుతున్నారన్నారు. పదేండ్లలో రెండేసి పంటలు ఎలా పడించుకోగలిగామో, ఇప్పుడు తొలిపంటకే ఎలాంటి కష్టాలు పడుతున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. రెండు దశాబ్దాల క్రితం కేసీఆర్ పాదయాత్ర చేసిన తర్వాత తమ బతుకులు బాగుపడ్డట్టుగానే.. కకతక్కిన తమ బతుకులు ఇప్పుడు మళ్లీ కేసీఆర్ బస్సు యాత్రతో గాడినపడతాయని ప్రజలు ఆశగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. వచ్చే నేడు(శని)2న సాయంత్రం హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సాయంత్రం రోడ్ షోకు పార్టీ అధినేత కేసీఆర్ వస్తారని గుర్తు చేశారు. రోడ్ షో అనంతరం వీణవంకలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకుంటారని, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, తరలి వచ్చి కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు.



## ఇంటర్ ఫలితాలలో 'తేజస్' హవా

### కరీంనగర్ తేజస్ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్.సతీష్ రావు..

**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) :**
ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కరీంనగర్ తేజస్ జూనియర్ కళాశాల సంచలన సృష్టించింది. గత నాలుగు సంవత్సరాల లాగే ఈసారి కూడా అత్యధిక మార్కులు సాధించి తన సత్తా మరోసారి చాటుకుంది. ఎంపీసీ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 470 మార్కులకు గాను మహేష్ 466, రాజేశ్ 466, దేవేందర్ 465, మల్లికార్జున్ 464, సంజయ్ 461, ప్రణయ్ 460, తరుణ్ 438 మార్కులు సాధించగా... బైపీసీ మొదటి సంవత్సరంలో 440కిగాను సన్ని 435, రాజశేఖర్ 431, అలాగే సీఈసీ మొదటి సంవత్సరంలో మనోజ్‌కుమార్ 469, ఎంపీసీ రెండో సంవత్సరంలో గణేష్ 983, హరీశ్ 981, సీఈసీ రెండో సంవత్సరంలో అభిషేక్ 902 మార్కులు సాధించారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు తేజస్ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. సతీష్‌రావు అభినందనలు తెలిపారు. తేజస్ డిఫెన్స్ ఉద్యోగాల సాధనతో పాటు ఎంసెట్, నీట్ కోచింగ్ ఇస్తూ ఇంటర్ మార్కులలో కూడా రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలనా పారదర్శకంగా చేపట్టాలి: మోతిలాల్ షెటె

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు మోతిలాల్ షెటె సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు, అభ్యర్థుల వ్యయ నిర్వహణ, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వేలెన్స్ బృందాల పనితీరు, అక్రమ డబ్బు, మద్యం స్వాధీనం, కేసుల తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ ఎన్నికలలో అభ్యర్థులు చేసే ఖర్చును అకౌంటింగ్ టీమ్ పక్కాగా నిర్వహించాలన్నారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి ఎలా లెక్కించాలని, రిజిస్టర్లలో ఎలా నమోదు చేయాలో అకౌంటింగ్ టీమ్ కు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీడియో సర్వేలెన్స్ టీమ్ ఇచ్చే వీడియో ఫుటేజీ, ఎవిడెన్స్ ఆధారంగా ఖర్చును లెక్కించి జాగ్రత్తగా అభ్యర్థి షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్, ఎం.సి.ఎం.సి తదితర అన్ని కమిటీలు నుండి సమాచారాన్ని సేకరించి వాటి ఆధారంగా ఖర్చును లెక్కిస్తూ రోజు వారి నివేదికలు సమర్పించాలని సూచించారు. అభ్యర్థి ఖర్చు రిజిస్టర్ తో సరిపోల్చుకోవాలన్నారు. అకౌంటింగ్ నిర్వహణలో ఏ అనుమానాలున్నా వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. 10 లక్షల పైగా జరిగే అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలు, బహుమతుల తరలింపుపై నిఘా ఉంచాలన్నారు. కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ %c% మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా పెయిడ్ న్యూస్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు వివిధ బృందాలు, పోలీస్ శాఖ ద్వారా 72 మంది నుండి కోటి 38 లక్షల 68 వేల నగదును పట్టుకొని సరైన పత్రాలు చూయించిన 57 మందికి 72 లక్షలు తిరిగి అందజేశామని, 53 లక్షల నగదుపై ఆదాయపు పన్ను శాఖ వారికి అప్పగించామన్నారు. అదేవిధంగా పోలీసు, ఆబ్కారీ శాఖలు సంయుక్తంగా 55 లక్షల 57 వేల విలువ గల 40,123 లీటర్ల మద్యాన్ని, 40 వేల విలువ గల 143 కిలోల గంజాయి వంటి మత్తు పదార్థాలను పట్టుకున్నామని వ్యయ పరిశీలకులకు తెలిపారు. జిల్లాలో 913 పోలింగ్ కేంద్రాలకు గాను 64 సమస్యాత్మక లొకేషన్లు, 183 సమస్యాత్మక పోలింగ్ స్టేషనలు గుర్తించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. 516 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నామని తెలిపారు. వ్యయ నిర్వహణకు వ్యయ పరిశీలకులతో పాటు 34 అకౌంటింగ్ బృందాలు, వీడియో వీవింగ్,, వీడియో సర్వేలెన్స్, ఎఫ్.ఎస్.టీ. ఎస్.ఎస్.టి బృందాలను, 94 మంది సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తుండటంతో పాటు 1950 టోల్ ఫ్రీ నెంబరు, సి-విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నామని మోతిలాల్ కు వివరించారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ రెండు అంతరాష్ట్ర చెక్ పోస్టు లతో పాటు, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులపై గట్టి నిఘా పెట్టామని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో తగు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఆయుధ లైసెన్సులు కలిగిన 25 మంది పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేశారని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఒకరిపై కేసు నమోదు చేశామని, అక్రమ డబ్బు,మద్యం పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఎస్పీ కాజల్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ రవీంద్ర రాజు, నోడల్ అధికారి అంబాజీ, ఆదాయపు పన్ను అధికారి మనోజ్ కుమార్, సీనాజ్ఞు పన్నుల అధికారి శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.



## కుల బహిష్కరణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 26, (జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో గ్రామాల్లో గల కులసంఘాల పెద్దమనుషులు కుల బహిష్కరణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శుక్రవారం ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు. మీ గ్రామాలని సంఘంలో గల కుల సభ్యులను ఏదో ఒక కారణం చేత కుల బహిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ విషయం పై చాలామంది పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి రావడం జరుగుతుందన్నారు. కులసంఘం సమావేశాలకు పిలవకపోవడం, జరిమానా కట్టాలని డిమాండ్ చేయడం, ఉద్దేశ పూర్వకంగా ఆ భక్రాల్లాలకు చెప్పకపోవడం, వారితో మాట్లాడ కుండా ఇతరులను కట్టడి చేయడం లాంటి సంఘటనలకు పాల్పడినట్లు మా దృష్టికి వస్తే అట్టి కులసంఘాల పెద్దమనుషుల పై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## ఈ నెల 28న ఏకలవ్య గురుకుల ప్రవేశ పరీక్ష

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 26, (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 28న ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి శ్రీ డిఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుండి 12:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన విద్యార్థులు https://telanganaemrs.cgg.gov.in వెబ్‌సైట్ నుండి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎల్లారెడ్డిపేటలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## కీలక బాధ్యతలు చేపట్టనున్న యువీ



అతి త్వరలో మొదలుకానున్న టి20 వరల్డ్ కప్ 2024 గాను టీమిండియా మాజీ ఆటగాడు, సిక్సర్ల కింగ్ యువరాజ్ సింగ్ కీలక బాధ్యతలను పోషించబోతున్నాడు. తాజాగా ఐసీసీ యువరాజ్ సింగ్‌ను టీ20 వరల్డ్ కప్‌కు అంబాసిడర్‌గా నియమించి ంది. ఇందులో భాగంగా యూనివర్స ల్ బాస్ క్రిస్ గేల్, ఒలంపిక్స్‌లో 8 సార్లు బంగారు పథకాలను గెలిచిన ఉసేన్ బోల్ట్ తో కలిసి యువరాజ్ సింగ్ అంబాసిడర్‌గా వ్యవహరించ నున్నట్లు ఐసీసీ తాజాగా పేర్కొంది. ఈ మెగా టోర్నీలో అమెరికాలో జరిగే మొత్తం మ్యాచుల ప్రమోషన్ బాధ్యతలను సిక్సర్ల కింగుకు అప్ప చెప్పింది ఐసీసీ. ఇక టి20 ప్రపంచ కప్ ఐసీసీ రాయబారిగా ఎంపికైన సందర్భంగా యువరాజు స్పందించా డు. ఇందులో భాగంగా తాను ఒకే ఓవర్ లో 6 సిక్సులు కొట్టడం లాంటి ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు పొట్టి ప్రపంచ కప్పుతో తనకి ముడిపడి ఉన్నాయని.. ఇలాంటి మెగా ఈవెంట్లో మరోసారి భాగం కావడం నా అదృష్టం అంటూ పేర్కొన్నాడు. అలాగే వరల్డ్ కప్ రాయబారిగా నా బాధ్యతలు నిర్వహించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## కావ్య పాప ఫేస్‌లో కోపం, నిరాశ



ఐపీఎల్ 2024 సీజన్‌లో భారీ స్కోర్లతో బెంబేలె త్తిస్తోన్నసన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుపై రాయ ల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించింది . విధ్వంసకర బ్యాటర్లు ఉన్న ఎస్ఆర్‌హెచ్ను ఫాప్ డుప్లెసిస్ బృందం బోల్తా కొట్టించింది. లక్ష్య ఛేదనలో హైదరాబాద్ జట్టు ఒక్కొక్క వికెట్ పతనం అవుతుండటంతో ఉప్పల్ మైదానం మొత్తం నిశ్శబ్దం ఆవహిం చింది . ముఖ్యంగా ఎస్ ఆర్ హెచ్ ఓనర్ కావ్య మారన్ ముఖంలో బాధ, కోపం, నిరాశ.. ఇలా అన్ని హావభావాలు కనిపించాయి. అదే సమయంలో చాలా రోజుల తర్వాత విరాట్ కోహ్లీ ముఖంలో నవ్వులు వెల్లివిరిశాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆర్సీబీ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. విరాట్ కోహ్లీ 51 పరుగులు చేశాడు. ఫాప్ 208 స్ట్రైక్ రేట్ తో 25 పరుగులు చేశాడు. రజత్ పాటిదార్ కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు చేసి జట్టుకు ఆసరాగా నిలిచాడు. అభిషేక్ శర్మ, ఐడెన్ మర్కరమ్, నితీశ్ కుమార్ రెడ్డి.. ఇలా డ్యాషింగ్ ప్లేయరంతా తక్కువ స్కోరుకే హైదరాబాద్ సిఈఓ కావ్య మారన్ ముఖం పాలిపోయింది. ముఖ్యంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న నితీష్ రెడ్డి రివర్ స్వీప్ కు వెళ్లి బౌల్డ్ అవ్వడం తో కావ్య మారన్ కోపంతో ఊగిపోయింది. ఇదే మ్యాచ్ లో చాలా రోజుల తర్వాత ఎంతో సంతోషంతో కనిపించాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం వీరిద్దరి ఎక్స్ ప్రెషన్లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుత న్నాయి. కాగా ఈ సీజన్ లో హైదరాబాద్ జట్టు మూడో ఓటమిని చవిచూసింది. ఆర్సీబీ రెండో విజయం సాధించింది.



## రెట్టింపు కాబోతున్న రంజీ క్రికెటర్ల జీతాలు




దేశవాళీ క్రికెటర్ల జీవితాలు బాగుపడనున్నాయి. రాబోయే సీజన్ నుండి ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులు రెట్టింపు కాబోతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ క్రికెట్ బోర్డుగా బీసీసీఐ కొనసాగుతుంది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెటర్లు, ఐపీఎల్ కాంట్రా క్టర్ పొందిన ఆటగాళ్లు కోట్లలో సంపాదిస్తుంటే మరోవైపు ఒళ్ళు హూనం చేసిన దేశవాళీ క్రికెట్ మ్యాచ్ లాడే క్రికెటర్లకు మాత్రం లక్షల రూపాయలలో మాత్రమే సరిపెట్టింది బీసీసీఐ. కాకపోతే ఇప్పుడు ఈ విషయాన్నీ పూర్తిగా సరిదిద్దాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే జరగబోయే 2024 – 25 దేశవాళీ సీజన్ నుంచి అందులో పాల్గొనే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజుల రూపంలో 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. వీటికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది బీసీసీఐ. ఇప్పటివరకు రంజి ట్రోఫీలో ఆటగాళ్ల సీనియారిటీని బట్టి మ్యాచ్ ఫీజులను చెల్లిస్తూ వస్తుంది బిసిసిఐ.

## కోహ్లీపై గవాస్కర్ విమర్శలు!

ఐపీఎల్ 2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతీకారం తీర్చుకుంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు నమోదు చేసిన సన్‌రైజర్స్‌ను.. దాని సొంతగడ్డ హైదరాబాద్‌లో ఆర్సీబీ గెలిచింది. 207 పరుగుల లక్ష ఛేదనలో సన్‌రైజర్స్‌ను 20 ఓవర్లలో 8 వికెట్లకు 171 పరుగులకే పరిమితం చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ టాప్ స్కోరర్ (51). అయినా కూడా విరాట్ స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విరాట్ కోహ్లీ 43 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌లో కోహ్లీ స్ట్రైక్ రేట్ 118 మాత్రమే. దాంతో విరాట్ ఆటతీరుపై టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శలు చేశారు. విరాట్ కొట్టిన హాఫ్ సెంచరీ ఎంతో విలువైనదే అయినా.. అతడి ఇన్నింగ్స్ చాలా నెమ్మదిగా సాగిందన్నారు. జట్టు అతడి నుంచి కోరుకుంటోంది ఇది కాదు అని మండిపడ్డారు. హైదరాబాద్, బెంగళూరు మ్యాచ్‌లో వ్యాఖ్యాతగా ఉన్న సన్నీ.. ఈ వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ కేవలం సింగిల్స్ మాత్రమే తీశాడు. దినేష్ కార్తీక్, మహిపాల్ లోమ్రోర్ ఇంకా బ్యాటింగ్ చేయాల్సి ఉంది. కాబట్టి విరాట్ కొన్ని రిస్క్ షాట్లను ప్రయత్నించాలి. రజత్ పాటిదార్‌ను చూడండి. ఓ ఓవర్‌లో అప్పటికే మూడు సిక్సర్లు బాదాడు. కావాలనుకుంటే అతను సింగిల్ తీయగలడు. కానీ అతడు అలా చేయలేదు. మరో భారీ షాట్ ఆడాడు. ఆ సమయంలో బెంగళూరుకు కావాల్సింది అదే. కోహ్లీ హాఫ్ సెంచరీ చేశాడు కానీ.. మధ్యలో లయ కోల్పోయినట్లు కనిపించింది. 31 పరుగుల నుంచి ఔట్ అయ్యే వరకూ ఒక్క బౌండరీ కొట్టలేదు. అతడి స్ట్రైక్ రేట్ 118. జట్టు విరాట్ నుంచి కోరుకుంటోంది ఇది కాదు. కోహ్లీ పెద్ద షాట్లను ప్రయత్నించాలి' అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## అటాకింగ్ స్టైల్ ప్రతి మ్యాచ్‌లో కుదరదు

### సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్



అటాకింగ్ స్టైల్ తమ బలం అని, అయితే అది ప్రతి మ్యాచ్ లో కుదరదని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఈ రోజు తమకు అనుకూలంగా లేదని, వికెట్లు కోల్పోవడం దెబ్బతీసిందన్నాడు. టీ20 క్రికెట్‌లో ప్రతి మ్యాచ్ గెలవలేం అని, ఓటమి గురించి ఎక్కువగా ఆలోచించొద్దని కమిన్స్ పేర్కొన్నాడు. హైదరాబాద్ వేదికగా గురువారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 35 పరుగుల తేడాతో ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ.. 'ఈ రోజు మాకు కలిసిరాలేదు. బంతితో రాణించకపోవడం, ఛేదనలో త్వరగా వికెట్లు కోల్పోవడం దెబ్బతీసింది. మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకున్నాం. ముందుగా బ్యాటింగ్ చేస్తే వర్కౌట్ అయ్యేది. గత కొన్ని విజయాలకు ముందు.. మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకునేవాళ్లం. ఇప్పుడు బ్యాటింగ్ చేయాలని చూస్తున్నాం. ఇప్పుడే డేనియల్ వెటోరి మాట్లాడాడు. అందరూ బాగా ఆడారని చెప్పాడు' అని అన్నాడు. 'అటాకింగ్ స్టైల్ మా బలం. అయితే అది ప్రతిసారీ పని చేయదు. తొలి మ్యాచ్‌లో ఫలితం మాకు అనుకూలంగా రాలేదు. తిరిగి పుంజుకొని భారీ స్కోర్లు నమోదు చేశాం. ఇప్పటికీ అటాకింగ్ స్టైల్ మా బ్యాటర్ల ముందున్న మార్గం అని నేను అనుకుంటున్నాను. మా ప్లేయర్స్ బాగా ఆడుతున్నారు. టీ20 క్రికెట్‌లో ప్రతి మ్యాచ్ గెలవలేం. ఓటమిపై గురించి ఎక్కువగా ఆలోచించొద్దు. తప్పులు సరిదిద్దుకొని వచ్చే మ్యాచ్‌లో బరిలోకి దిగుతాం' అని ప్యాట్ కమిన్స్ తెలిపాడు.



## క్యూలైన్‌లో నిల్చొని ఓటేసిన టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల రెండో దశ పోలింగ్ విజయవంతంగా కొనసాగుతోంది. 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. బెంగుళూరులో టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఓటు వేశారు. క్యూలైన్‌లో నిల్చొని మరి ది వాల్ ఓటేశారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రజలను ద్రవిడ్ అభ్యర్థించారు.

## మితిమీరిన సంబరాలతో బుక్కైన ఢిల్లీ పేసర్!

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసిన తర్వాత అతిగా సంబరాలు చేసుకున్నందుకు ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ సలాం దార్‌ను మందలించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం యువ పేసర్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడు.

నిన్న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ 4 పరుగుల తేడాతో చివరిసారి రన్నరప్‌గా నిలిచిన గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. అయితే, మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆ జట్టు ఫాస్ట్ బౌలర్‌ను బీసీసీఐ శిక్షించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసి మరీ సంబరాలు చేసుకున్నందుకు ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ సలాం దార్‌ను మందలించాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం యువ పేసర్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం రసిఖ్ సలాం దార్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని ఐపీఎల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దార్ ఇప్పటికే మ్యాచ్ రిఫరీకి తన నేరాన్ని అంగీకరించాడు. మందలించడమే కాకుండా, నిన్నటి మ్యాచ్‌లో రసిఖ్ సలాం దార్ తన బోగస్ నాలుగు ఓవర్లలో 44 పరుగులు చేసి 3 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. ఇందులో బి. సాయి సుదర్శన్, షారుఖ్ ఖాన్, ఆర్ సాయి కిషోర్ వికెట్లు ఉన్నాయి.

2018లో తన కెరీర్‌ను ప్రారంభించిన రసిఖ్ సలాం దార్ ఇప్పటి వరకు కేవలం రెండు ఫస్ట్ క్లాస్, ఏడు లిస్ట్ ఎ మ్యాచ్‌లు ఆడాడు. నిన్నటి మ్యాచ్‌లో గుజరాత్ విజయానికి 12 బంతుల్లో 32 పరుగులు చేయాల్సి ఉండగా 19వ ఓవర్ బౌలింగ్ చేసే బాధ్యతను అప్పగించిన దార్ 18 పరుగులు ఇచ్చాడు. ఒకే ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాదిన సాయి కిషోర్ కీలక వికెట్ పడగొట్టి టైటాన్స్ ఓటమిలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో లాభపడగా, ఆ జట్టు ఇప్పుడు 8వ స్థానం నుంచి 6వ స్థానానికి ఎగబాకింది.

### ఎన్‌సిఎస్‌సి చైర్మన్
## కిషోర్ మక్వానాను కలిసిన బిఎన్.రామ్మోహన్



**శామీర్ పేట, (జనం సాక్షి ) :** జాతీయ కమిషన్ ఆఫ్ షెడ్యూల్డ్ కులాల (ఎన్.సి.ఎస్.సి) చైర్మన్ కిషోర్ మక్వానాను తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్. రామ్ మోహన్ మర్యాద పూర్వకం గా కలిసి మెమోరాండం సమర్పించా రు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సి పాలిటీ దేవరయాంజాల్ గ్రామానికి చెందిన బిఎన్.రామ్ మోహన్ దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఎన్‌సిఎస్‌సి కార్యాలయంలో చైర్మన్ ను కలిసి దళితుల సమస్యల పట్ల చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ దళితులపై వివక్ష కొనసాగుతోందని వివ రించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారికంగా జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, 16(4) ప్రకారం సమాన అవకాశాలను అందుబాటులో ఉంచ డానికి, సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించాలని ఉద్దేశించబడ్డాయని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం దళితులు, బలహీన వర్గాల సంక్షేమం సమర్థవంతమైన అమలు కోసం ఆశిద్దాం అని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎన్.సి.ఎస్.సి చైర్మన్ కిషోర్ మక్వానా వీలైనంత త్వరలో ఈ విషయం పై రాష్ట్ర డిజిపికి లేఖ పంపిస్తానన్నారు.

## జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ హ్యాట్రిక్ విజయం ఖాయం

### బిజెపి నాయకులు చీలపల్లి శ్రీనివాస్



**సంగారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ బాటిల్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బిజెపి నాయకులు చీలపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నుంచి రెండుసార్లు విజయం సాధించిన బీబీ పాటిల్ మూడో సారి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. గతంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాలకు ఎంపీ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసిన ఘనత బీబీ పార్టీలకే దక్కింద న్నారు. ప్రస్తుతం దేశంలోమోడీ గాలి వీస్తుందని తెలంగాణలో బిజెపి కనీసం 12 ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని జోష్యం చెప్పారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ఎర్లీబర్డ్‌కు మిగిలింది ఐదు రోజులే

- ఆస్తిపన్ను చెల్లించండి - 5 శాతం రాయితి పొందండి
- జిహెచ్ఎంసి కమిషనర్ డి. రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి కల్పించిన ఎర్లీబర్డ్ పథకానికి మిగిలింది ఐదు రోజులేనని కమిషనర్ డి. రోనాల్డ్ రోస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 30 లోపు ఆస్తిపన్నును చెల్లించి, ఎర్లీబర్డ్ పథకం కింద అన్ని ఆస్తులకు 5 శాతం పన్ను రాయితి పొందాలని సూచించారు. , కమిషనర్ చెప్పారు. ఆస్తిపన్నును ఆన్‌లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ-సేవా కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని సర్కిల్ ,హెడ్ ఆఫీస్ లో ఉన్న సిటిజెన్ సర్వీస్ సెంటర్లు ఉదయం ,8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు చెల్లించవచ్చునని ఆయన తెలిపారు. అలాగే ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి, రాయితితో కూడిన రశీదులను పొందాలన్నారుఅంటే కాకుండా ఆన్ లైన్ మై జి హెచ్ ఏం సి యాప్ ద్వారా అస్తి పన్ను చెల్లించే వెసులు బాటు ఉందన్నారు.. ఐటీ కంపెనీలు, మల్టీలేవల్ మాల్స్, స్టార్ హెూటల్స్, వ్యాపా వినియోగించుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు.

## మతం పేరుతో గుడి పేరుతో ఓట్లు అడిగే వారికి బుద్ధి చెప్పాలి





- బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగం, పెద్దరికం పెరిగింది
- చేవేళ్లపార్లమేంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
- తాండూరులో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**తాండూరు ఏప్రిల్ 26(జనంసాక్షి) :** మతం అడ్డుపెట్టుకొని ఓటుఅడిగే వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్పాలని చేవేళ్లపార్లమేంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తాండూరు పట్టణంలోని విల్లేమున్స్ చౌరస్తా నుండి సాయిపూర్ వరకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సాయి పూర్‌లో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు అనేవి మన పిల్లల భవిష్యత్తు పై ఆధారపడి ఉన్నాయని అందరూ గ్రహించాలన్నారు.మతతత్వ పార్టీ లు ఓట్లు అడగటానికి వస్తున్నారని మతం పేరుతో గుడి పేరుతో ఓట్లు అడిగే వారికి బుద్ధి చెప్పే బాధ్యత ఓటర్ల పై ఉందని అన్నారు.బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిందని, పెద్దరికం పెరిగిందని అన్నారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో సాయిపూర్ అంటేనే నాకు కొండంత బలం అన్నారు,నా గెలుపులో సాయిపూర్ కీలక పాత్ర పోషించదని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం గ్యారెంటీ లను అమలు చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ లక్ష రూపాయల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత రేవంత్ రెడ్డిదని అన్నారు.ఐదు సంవత్సరాలు నేను మీకు అందుబాటులో ఉంటా ,సేవ చేస్తానని నాకు ఎంపీ గా రంజిత్ రెడ్డి తోడైతే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, వార్డు ఇంచార్జిలు ,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు జన నీరాజనం





- పట్నం సునీత మహేందర్ రెడ్డికి అనూహ్య స్పందన
- ప్రచారంలో టీ కాస్తు, దోష వేస్తూ, ప్రజలతో మమేకమై ముందుకు
- మహిళ లోకం నుండి విశేష స్పందన
- ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న జనం
- సానుకూలంగా స్వీకరించిన మల్కాజ్ గిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి

**కూకట్ పల్లి ఏప్రిల్ 26(జనంసాక్షి):** పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెలివేరుస్తోంది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమెతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు %దీ% అధ్యక్షులు తోము వేణు, జస్వంత్ రావు,( దేశాలు) ప్రవీణ్ కుమార్ 114 డివిజన్ అధ్యక్షులు. బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, శ్వలినీకాంత్, భీమ్రావు, మారుతి, వాణి ,సుజాత, నిర్మల ,వెంకటేశ్వరరావు, నాయకురా లు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎల్ఆర్ గెలవాలని కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారం


**కాప్రా, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం డా.ఎ.ఎస్ రావు నగర్ డివిజన్‌లో అల్పాహారం చేసి టీఎస్ఐఐసీ కాలనీ రౌండ్ బిల్డింగ్ లయన్స్ క్లబ్ నుండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగి రెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కసాం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

- భారీ మెజారిటీ లక్ష్యంగా పావులు కదుపుతున్న నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్



**శంకర్‌పల్లీ ఏప్రిల్ 26 జనంసాక్షి :** మండలం దొబీపేట్ గ్రామ పలు పార్టీలకు చెందిన ముస్లిం మైనార్టీ సహెూదరు లు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల నియోజక వర్గంలో భారీ మెజారిటీ సాధించే దిశగా చేవెళ్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి భీమ్ భరత్ పావులు కదుపుతున్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని పార్టీలకు అతీతంగా కలుస్తూ, వారిని కాంగ్రెస్ లోకి రప్పించడం లో భీమ్ భరత్ అహర్నిశలు కష్టపడుతున్నారు. ఈ క్రమంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తున్న భీమ్ భరత్ వెంట నడవడానికి వారంతా పార్టీలకు అతీతంగా తమ సంపూర్ణ మద్దతును తెలిపి భీమ్ భరత్ నాయకత్వంలో పనిచేయడానికి భారీగా కాంగ్రెస్‌లోకి వస్తుండటం భీం భరత్ కృషికి నిదర్శనం. శుక్రవారం మండల స్థాయి నాయకులు, మాజీ సర్పంచ్ లు తమ అనుచరులతో భీమ్ భరత్ సమక్షం లో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పుచ్చుకున్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ తో విజయం సాధించి తమ సత్తా చస్తుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మహిళా నాయకురాల్లూ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి తెలంగాణ ఉద్యమకారుడు మున్నూరు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ నేత మున్నూరు రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుదీర్ఘకాలంగా బీఆర్ఎస్‌తో అనుబంధంగా ఉన్న ఆయన.. మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం హస్తం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ముందుకెళ్తానని, కచ్చితంగా వంశీచంద్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## కామారెడ్డిలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్న ప్రముఖ నేతలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నుండి గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మాజీ మార్కెట్ కమిటీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ తన అనుచరులు సూర్యం ,నితేష్ నాని, తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.త్వరలో నియోజకవర్గంలోని రెండు వేల మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్చి భారీ సభ ఏర్పాటు చేనునట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి షబ్బీర్ అలీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో పార్లమెంటు స్థానం జహీరాబాద్ కైవసం



చేసుకోవడం కోసం అందరూ ఒక్కతాటిపై ఉండి కష్టపడాలన్నారు.పది సంవత్సరాల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టి ప్రజల్లోకి వస్తున్నారని, ఇప్పుడు ఆయనకు కన్నీళ్లు తప్ప ఏమి దొరకవని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి 80 వేల పుస్తకాలు చదివి లక్ష కోట్ల అవినీతి చేసిన న పెద్ద మనిషికి కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు రోడ్డుపై పడ్డారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల్లో ఐదు అమలు చేసిందని, గత ప్రభుత్వం రైతుబంధు రైతుల ఖాతాలో వేయడానికి 10 నెలల సమయం తీసుకున్నారన్నారు.64 లక్షల 75 వేల రైతులకు రైతుబంధు వారి అకౌంట్లో వేశారని, రైతుబంధు పొందే మొత్తం రైతుల సంఖ్య 69 లక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయలేదని ఆరోపణలు చేసి ఎన్నికల్లో లాభ పడదామని చూస్తున్నారని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ అభ్యర్థులు దొరకలేదని, దేశంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని జోష్యం చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అందరికీ సమానత్వ పరిపాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి కడియంకు డబ్బులు

- మందకృష్ణ మాదిగ ఆరోపణలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ మారిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నుంచి కడియంకు భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. అవినీతితో వందల కోట్లు సంపాదించారని విమర్శించారు. ఆ సొమ్ముతో తన కూతురు కడియం కావ్యను లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకోవడానికి ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు ఇవ్వబోతున్నాడని చెప్పారు. కూతురికోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టనున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతిపరుడైన కడియంను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుమార్తె కడియం కావ్య కోసం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ ఇచ్చినప్పటికీ.. దానిని కాదని హస్తం పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. దీంతో వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ అధినే కేసీఆర్.. సుధీర్ మాదిగను ప్రకటించారు.

## పద్మారావు గౌడ్ ప్రజల మనిషి : కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ప్రజాసేవే పరమావధిగా భావించే పద్మారావు గౌడ్.. మాస్ లీడర్ అనే పదానికి నిర్వచనమని, సికింద్రాబాద్ ప్రజల ఇంటి మనిషని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పజ్జన్న నాలుగు దశాబ్దాలుగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. 2001 నుంచి ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట నడుస్తూ హైదరాబాద్ మహానగరంలో గులాబీ జెండాని రెపరెపలాడి స్తున్నారని చెప్పారు. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా.. పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని చెప్పారు. పద్మారావు గౌడ్ గళం.. సికింద్రాబాద్‌కు బలమంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## ఇంతకు బీఆర్ఎస్ రద్దు చేస్తారా?

- హరీష్ సవాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ. 2లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు బల్మూరి వెంకట్. ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేరుస్తామని చెప్పారు. తాను బాధ్యత తీసుకొని హరీష్ రావు రాజీనామాను ఆమోదించేలా చూస్తానని బల్మూరి వెంకట్ అన్నారు

## సర్కార్‌ను ముట్టుకోవడం మీతో కాదు

- ప్రతిపక్షాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హెచ్చరిక

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి సర్కార్ ను ముట్టుకోవడం మీతో కాదని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్ల పనిచేయాలన్నారు. త్రేతాయుగం నుండి కోలుస్తున్న శ్రీరాముడికి మొన్న స్థాపించిన బిజెపి వారికి ఏం సంబంధమని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పగా అది సాధ్యం కాదని హరీష్ రావు అనే మాటలు చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండ చేయాలని చూస్తున్నారన్నారు.హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ అన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్, బిజెపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత పాలకులు మన ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని వేములవాడ వెనక బాటుతనానికి కారణమయ్యారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే నాన్ లోకల్ నాయకులు మార్నింగ్ వాక్ ల పేరిట వస్తున్నారని



మన ప్రాంత ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి మంత్రులంత సమన్వయంతో అప్పులకుప్పగా ఉన్న రాష్ట్రాన్ని ఒక గాడిలో పెడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ 39 స్థానాల్లో గెలిచిన కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదని మనోధైర్యం కోల్పోయి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లో చేరుతుంటే ఇంకా మేము అధికారంలోకి వస్తామని మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. అర్బన్ మండల పరిధిలో గతంలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మొత్తంలో వచ్చేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు,వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజు, ఎంపీటీసీలు బాస రాజశేఖర్ గాలిపల్లి సువర్ణస్వామి,నాయకులు వనపట్ల ప్రభాకర్ రెడ్డి ,ఎర్రం సత్తయ్య, ఎర్రం ఆగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం

- బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

**వనపర్తి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా.. మంచినీళ్లు దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం



చేపట్టి, విమర్శలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. అంతేగాని చేసిన పనులను తక్కువగా చేసి విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

## రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

- అవగాహన లేకపోవడంతో నష్టం
- ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.


## సెల్యూట్ సీపీ సార్

- పేద ప్రజలకు అండగా కరీంనగర్ పోలీస్ బాస్
- సిపి అభిషేక్ మహంతి చిత్రపటానికి పాలాభిషేకం
- పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు....

పేద ప్రజలకు అండగా నిలిచిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి మేలు మరువలేమని,గురువారం కొత్తపెల్లి మండలం రేకుర్తి షేకాఅభి కాలనీలో,షేకాభికాలని వాసులు,అలాగే కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా,కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు భూతం నాగరాజు తో కలిసి సిపి అభిషేక్ మహంతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హ్యాట్సాఫ్ కరీంనగర్ పోలీస్ అంటూప్రశంసలు కురిపిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ...రేకుర్తి గ్రామ షేకాభి కాలనీ మైనార్టీల ఇండ్లను గత సంవత్సరం క్రితం టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ముఖ్య అనుచరులు బుల్డోజర్లు పెట్టి అమాయకులైన పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని అన్నారు. ఈ సమస్యపై గత సంవత్సరం నర కాలం పాటు తమ టీం సభ్యులతో కలిసి పేద ప్రజల పక్షాన నిలబడి ఎంతో పోరాటం చేశామా చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలపై ప్రజలు తీర్పు ఇచ్చి ప్రజల ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు అన్నారు దాంతో కరీంనగర్ జిల్లా పోలీస్ అధికారిగా అభిషేక్ మహంతిని నియమించగా, షేకాబీ కాలనీవాసులు ఇండ్లను కూల్చివేశారు అంటూ ఫిర్యాదు చేశారు దాంతో సిపి వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేయించి బాధ్యులైనపై నలుగురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఇలాంటి నీతి నిజాయితీ గల పోలీసు ఆఫీసర్ దొరకడం తాము చేసుకున్న అదృష్టమని సిపి అభిషేక్ మహంతి పై ప్రశంసలు కురిపించారు. అలాగే తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా టీం సభ్యులతో కలిసి సంవత్సరం క్రితం నుండి తమ పక్షాన నిలబడి ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన వాటికి లొంగకుండా రాత్రంతా పగలనకుండా తమ కోసం ఎంతో కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.










Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105